RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

మంగళవారం 04.06.2024 | సంపుటి : 10 సంచిక : 325 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

నేడే తేలనున్న భవితవ్యం

ప్రపంచ దృష్టిని ఆకర్షించిన భారత్ ఎన్నికలు

ఢిల్లీలో మోహరించిన అంతర్జాతీయ మీడియా

తేలనున్న ఎన్‌డీఏ, ఇండియా బలాబలాలు

దక్షిణాదిపై బీజేపీ, కాంగ్రెస్ ఆశలు

తెలంగాణలో లెక్కింపునకు సర్వం సిద్ధం

ఉదయం 8 గం॥లకు కౌంటింగ్ మొదలు

పాల్గొనున్న 10 వేల మంది సిబ్బంది

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధమైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. మంగళవారం ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం కానుంది. 17 నియోజకవర్గాల్లో కాంగ్రెస్, భాజపా, భారాస అభ్యర్థులు సహా 525 మంది పోటీలో ఉన్నారు. 2,20, 24,806 మంది

మిగతా 2లో..

ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తారుమారే..

ఫలితాలపై ఆశాభావంతో ఉన్నాం

వేచిచూడండి:సోనియాగాంధీ

ఇవి మోదీ బోగస్‌పోల్స్

ఇవి ఆయన ఊహల ఫలితాలు

మాకు 295 సీట్లు గ్యారెంటీ : రాహుల్

దిల్లీ(జనంసాక్షి): ఎగ్జిట్ పోల్స్ ఇచ్చిన అంచనాలకు ఎన్నికల ఫలితాలు విరుద్ధంగా ఉంటాయని కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ ఆశాభావం వ్యక్తంచేశారు. అందుకోసం జూన్ 4 వరకు వేచిచూద్దామంటూ మీడియాతో

మిగతా 2లో..

కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపుకు సిద్ధంగా ఉంచిన టేబుళ్లు

న్యూఢిల్లీ(జనంసాక్షి): నేటి ఫలితాలతో ఉత్కంఠకు తెర పడనుంది. అలాగే ఎన్‌డిఏ పక్షాల బలాబలాలు తేలనున్నాయి. ఏ రాష్ట్రంలో ఎవరు బలంగా అవతరించారో కూడా తేలనుంది. ఇండియా కూటమి బలం ఎంతో కూడా వెల్లడి కానుంది. అలాగే కాంగ్రెస్ అసలు బలం కూడా వెల్లడి కానుంది. కాంగ్రెస్ నేతలు ప్రియాంక, రాహుల్ ప్రచారాలు ఏ మేరకు సీట్లు సంపాదించి పెట్టాయన్నది చూడాలి. దక్షిణాదిలో పెరగనున్న బిజెపి పట్టుసార్వత్రిక ఎన్నికల ఫలితాల ఉత్కంఠకు నేడు తెరపడనుంది. ఎగ్జిట్ పోల్ ఫలితాలు ఎలావున్నా...మంగళవారం అసలు ఫలితాలు వెల్లడికానున్నాయి. ఎగ్జిట్ పోల్ అంచనాలు ప్రజానాడిని పూర్తిస్థాయిలో పసిగట్టాయా లేదా అన్నది కూడా తేలనుంది. ఎగ్జిట్ పోల్స్ ప్రకారం అన్ని సంస్థలు కేంద్రంలో భారతీయ జనతా పార్టీ సారథ్యంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ ఎన్‌డిఏ విజయం సాధిస్తుందని తేల్చి చెప్పాయి. అబ్ కీ బార్ చార్ సౌ పార్ అన్న నినాదంతో 400 సీట్లు దాటి గెలుపొందాలని లక్ష్యంగా పెట్టుకున్న కమలదళం.. ఆ లక్ష్యాన్ని చేరుకుంటుందని ఓ రెండు సర్వే సంస్థలు అంచనా వేశాయి. 2019లో సొంతంగానే 303 సీట్లు సాధించి, కూటమిగా 352 సీట్ల సంఖ్యను చేరుకోగా.. ఈసారి సగటున కూటమి 350 సీట్లు సాధిస్తుందని

మిగతా 2లో..

అలసత్వం వద్దు.. అప్రమత్తంగా ఉండాలి

- పోటాపోటీ ఉన్న నియోజకవర్గాల్లో నిర్లక్ష్యం వద్దు
- ఏమైనా తేడా వస్తే ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయాలి
- లోక్‌సభ అభ్యర్థులతో సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి
- పాల్గొన్న ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ, డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్(జనంసాక్షి): లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు సమయంలో కాంగ్రెస్ అభ్యర్థులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని టీపీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. లోక్‌సభ అభ్యర్థులు, ఇన్‌ఛార్జ్ మంత్రులు, ఏఐసీసీ సెక్రటరీలతో ఆయన జూమ్ సమావేశం నిర్వహించారు. "కౌంటింగ్ సమయంలో అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలి. పోటాపోటీ ఉన్న నియోజకవర్గాల్లో నిర్లక్ష్యం వద్దు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు పూర్తయ్యాకే ఈవీఎంల కౌంటింగ్ జరుగుతుంది. ఈ విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలి. ప్రతి

మిగతా 2లో..

తెలంగాణలోకి నైరుతి

ప్రవేశించిన రుతుపవనాలు • మూడ్రోజుల పాటు భారీ వర్షాలు

దేశవ్యాప్తంగా పలుప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. నాగర్‌కర్నూల్, గద్వాల్, నల్గొండలో ప్రవేశించడంతో పాటు రాష్ట్రంలో చురుగ్గా కదులుతున్నాయి. సాధారణంగా జూన్ రెండో వారంలో తెలంగాణకు రుతుపవనాలు వస్తుంటాయి. ఈ ఏడాది వారం రోజుల ముందే వీటి ఆగమనం జరిగింది. ఈసారి సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదయ్యే సూచనలు ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఉపరితల

మిగతా 2లో..

మోసకారి బీఆర్ఎస్

త్వరలోనే పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు • కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేస్తాం

పేదల సంక్షేమాన్ని విస్మరించిన కేసీఆర్ • ఇంకా కల్లబొల్లి మాటలతో కాలక్షేపం

మంత్రి పొంగులేటి

ఖమ్మం(జనంసాక్షి): పేదవారిని విస్మరించిన బీఆర్ఎస్ పార్టీకి మాట్లాడే నైతిక హక్కు లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బిఆర్ఎస్ అభివృద్ధి చేస్తే తాము దానిని నాశనం చేసాం అన్న విధంగా కెసిఆర్ తదితరులు మాట్లాడుతున్నారని మంత్రి మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు సీట్లు వచ్చే పరిస్థితి లేదని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తామని మంత్రి అన్నారు. ఆయన సోమవారం ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలో పర్యటించిన సందర్భంగా ఈ విషయం తెలిపారు. రూ. 22.5 వేల కోట్ల వ్యయంతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని అన్నారు. అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు పూర్తిచేస్తామన్నారు. గడచిన పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం పేదవారికి ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని, కట్టినవి కూడా చేతికి ఇవ్వలేదని అన్నారు. అహంకారం, కల్లబొల్లి మాటలతో కాలాన్ని నెట్టుకొచ్చిందన్నారు. పేదలను బిఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించి.. ప్రయోజనాలు కలిగించలేదని అన్నారు. పేదవారి ప్రభుత్వం వచ్చిన తరువాత రోహిణి కార్తెలోనే వర్షాలు కురుస్తున్నాయని, అనేక కష్టాలు, నష్టాలు పడి తనను మంచి మెజారిటీతో గెలిపించారని, మీరిచ్చిన అవకాశంతోనే తాను ఈస్థాయిలో ఉన్నానని శ్రీనివాసరెడ్డి అన్నారు. నేలకొండపల్లి మండలం, కొత్త కొత్తూరులో ప్రజల వద్దకే

మిగతా 2లో..

హైదరాబాద్‌తో ఏపీకి తెగిన బంధం

జూన్ 2తో ముగిసిన ఉమ్మడి రాజధాని ఒప్పందం

బైదరాబాద్(జనంసాక్షి): ఆంధ్రప్రదేశ్-తెలంగాణ మధ్య పదేళ్లపాటు కొనసాగిన ఉమ్మడి రాజధాని హైదరాబాద్ బంధానికి తెరపడింది. జూన్ 2తో ఉమ్మడి రాజధాని గడువు ముగిసింది. ఏపీ పునర్విభజన చట్టం- 2014లోని సెక్షన్ 5 ప్రకారం జూన్ 2, 2014 నుంచి హైదరాబాద్ ను ఏపీ, తెలంగాణకు 10 ఏళ్లపాటు హైదరాబాద్ ను ఉమ్మడి రాజధానిగా కేంద్రం ప్రకటించింది కేంద్రం. ఆ గడువు పూర్తి కావటంతో తెలంగాణకు ఇక నుంచి హైదరాబాద్ శాశ్వత

మిగతా 2లో..

ఓటెత్తారు

ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య పక్రియ

ఓటేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు: సీఈసీ రాజీవ్ కుమార్

ఓటేసిన 64.2 కోట్ల భారతీయులు

ఓటు హక్కు వినియోగించుకున్న 31.2 కోట్లమంది మహిళలు

న్యూఢిల్లీ(జనంసాక్షి): ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య పక్రియను విజయవంతంగా నిర్వహించినట్లు కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి రాజీవ్‌కుమార్ తెలిపారు. ఈ ఎన్నికల్లో 64.2 కోట్ల మంది ఓటు వేయడంతో మనం ప్రపంచ రికార్డు సృష్టించినట్లు వెల్లడించారు. మంగళవారం వెలువడనున్న సార్వత్రిక ఎన్నికల ఫలితాల కోసం యావత్ దేశం ఉత్కంఠగా ఎదురు చూస్తోంది. ఈ సమయంలో కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం ప్రత్యేకంగా మీడియా సమావేశం ఏర్పాటు చేసింది. ఎన్నికల ముగింపుపై ఈసీ ఇటువంటి సమావేశాన్ని ఏర్పాటుచేయడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈసందర్భంగా కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి రాజీవ్‌కుమార్ మాట్లాడుతూ.. దేశంలో చరిత్రాత్మక ఎన్నికలు జరిగాయని రాజీవ్‌కుమార్ అన్నారు. ఓటింగ్‌లో భారత్ వరల్డ్ రికార్డు సృష్టించిందని తెలిపారు. ఓటేసిన ప్రతి ఒక్కరికీ మేం ధన్యవాదాలు చెబుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్, మహిళా ఓటర్లకు సెల్యూట్ చేశారు. దేశవ్యాప్తంగా 64.20

మిగతా 2లో..

కవితకు 7వరకు జ్యుడీషియల్ కస్టడీ

- పొడిగించిన రౌస్ అవెన్యూ కోర్టు
- లిక్కర్ కేసులో రూ.1100 కోట్ల వ్యాపారం
- ఛార్జిషీటులో పేర్కొన్న ఈడీ

న్యూఢిల్లీ(జనంసాక్షి): ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో నిందితురాలిగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు రౌస్ అవెన్యూ కోర్టు జ్యుడీషియల్ కస్టడీ పొడిగించింది. జూన్ 7వ తేదీ వరకు జ్యుడీషియల్ కస్టడీ పొడిగించింది. మళ్లీ తిరిగి జూన్ 7న కవితపై సీబీఐ చార్జ్‌షీట్ దాఖలు చేయనున్నది. మరోవైపు ఈడీ కేసులో కవిత జ్యుడీషియల్ రిమాండ్‌ను జులై 3 వరకు న్యాయస్థానం పొడిగించింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ సప్లిమెంటరీ చార్జ్‌షీట్‌లో కీలక అంశాలను కోర్టు ముందు ఉంచింది. లిక్కర్ కేసులో కవితపై ఈడీ పలు అభియోగాలు మోపింది. ఈ కేసులో రూ.1100 కోట్ల వ్యాపారం జరిగిందని చార్జ్‌షీట్‌లో ఈడీ పేర్కొంది. రూ.192 కోట్ల లాభాలను

మిగతా 2లో..

ఇక 'టోల్' తీసుడే..

భారీగా పెరిగిన చార్జీలు • టోల్ రహిత హామీలు బుట్టదాఖలు

అమలుకు నోచుకోని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ హామీ

న్యూఢిల్లీ(జనంసాక్షి): వాహనదారులకు అలర్ట్.. టోల్ ఛార్జీలు భారీగా పెరిగాయి. దేశవ్యాప్తంగా టోల్ ఛార్జీలు సగటున 5 శాతం పెరిగాయి. పెరిగిన ధరలు ఆదివారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వచ్చాయి. అయితే.. పెరిగిన టోల్ రేట్లు మార్చి 31, 2025 వరకు అమల్లో ఉంటాయి. టోల్ ఛార్జీలు లేకుండా చేస్తామన్న కేంద్రమంత్రినితిన్ గడ్కరీ హామీలు అమలు కావడం లేదు. రహదారులను విస్తరిస్తున్నం దున భారం తప్పడం లేదన్నారు. కార్లు, జీపులు, వ్యాన్‌లకు ఒకవైపు ప్రయాణానికి టోల్ ఛార్జీ రూ.5 పెరగగా.. బస్సులు, ట్రక్కులు ఒక వైపు ప్రయాణానికి 25 రూపాయలు, రెండు వైపులా ప్రయాణానికి 35 రూపాయలు పెరిగాయి. భారీ సరకు రవాణా వాహనాలకు ఒక వైపు ప్రయాణానికి రూ. 35, రెండు వైపులా కలిసి రూ.50 వరకు టోల్ ఛార్జీలు పెంచారు. 24 గంటల్లోపు తిరుగు ప్రయాణం చేస్తే అన్ని వాహనాలకు 25 శాతం రాయితీ లభిస్తుంది. స్థానికుల నెలవారీ

మిగతా 2లో..

మైలార్‌దేవ్‌పల్లిలో విషాదం

గోడకూలి ఇద్దరు చిన్నారుల మృతి

నల్లగొండలో వాటర్ ట్యాంక్‌లో మృతదేహం కలకలం

పదిరోజులుగా అదేనీటిని తాగిన ప్రజలు

అధికారుల నిర్లక్ష్యంతో భయాందోళనలకు గురువుతున్న పట్టణవాసులు

మధ్యప్రదేశ్‌లో విషాదం

పెళ్లి బృందంతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా

13మంది మృతి..పలువురికి తీవ్ర గాయాలు

పై వార్తల వివరాలు 2పేజీలో..

మాల్దీవుల నిషేధం వేళ..

• ఇజ్రాయెల్ ఎంబసీ పోస్టు

లక్షద్వీప్ వెళ్లండి

న్యూఢిల్లీ(జనంసాక్షి): గాజాలో పాలస్తీనియన్లకు మద్దతుగా ఇజ్రాయెల్ పౌరులు తమ దేశంలోకి రాకుండా నిషేధం విధించేందుకు మాల్దీవులు సిద్ధమైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో భారత్ గురించి ప్రస్తావిస్తూ మన దేశంలోని ఇజ్రాయెల్ ఎంబసీ ఎక్స్(ట్విటర్)

మిగతా 2లో..

ఫోన్ ట్యాపింగ్ కేసులో..

రాధాకిషన్‌రావుకు మధ్యంతర బెయిల్

హైదరాబాద్(జనంసాక్షి): ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టయి జైలులో ఉన్న మాజీ డీసీపీ రాధాకిషన్ రావుకు మధ్యంతర బెయిల్ మంజూరైంది. ఆయన తల్లి సరోజినీ దేవి(98) ఆదివారం రాత్రి కరీంనగర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. దీంతో అంత్యక్రియల్లో పాల్గొనేందుకు

మిగతా 2లో..

టెట్ ప్రిలిమినరీ

కీ విడుదల

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష ప్రిలిమినరీ కీ వచ్చేసింది. మే 20న ప్రారంభమైన పరీక్షలు జూన్ 2తో ముగియగా.. మరుసటి రోజే ప్రిలిమినరీ కీ, రెస్పాన్స్ షీట్స్‌ను విద్యాశాఖ అధికారులు విడుదల చేశారు. పేపర్ల వారీగా కీని అందుబాటులో ఉంచిన అధికారులు వీటిపై అభ్యంతరాలు తెలిపేందుకు అవకాశం

మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
04.06.2024

అలసత్వం వద్దు.. అప్రమత్తంగా ఉండాలి

అసెంబ్లీ నియోజకవర్గం నుంచి చిత్తశుద్ధి, నిబద్ధత ఉన్నవారిని మాత్రమే ఏజెంట్‌గా పంపాలి. సీనియర్ నాయకులను కూడా కౌంటింగ్ సెంటర్లకు తీసుకెళ్లేలా చూడాలి. ప్రతి రౌండ్ కౌంటింగ్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ప్రతి ఒక్కరి దగ్గరా 17సీ లిస్ట్ ఉండేలా చూసుకోవాలి. ఈవీఎం ఓట్లకు, 17సీ లిస్ట్ ఓట్లకు తేడా వస్తే అక్కడే ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయాలి. అభ్యర్థులందరూ వీటిపై అవగాహనతో ఉండాలి" అని రేవంత్ సూచించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ సచివాలయ ఎంట్రీ మార్పు

తెలంగాణ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశ ద్వారాం మారనుంది. సీఎం కాన్వాయ్ ఎంట్రీ ప్రధాన ద్వారాన్ని మార్చబోతున్నారని తెలుస్తోంది. ఇకపై సచివాలయం వెస్ట్ గేట్ (పశ్చిమ) నుంచి కాన్వాయ్‌కు ఎంట్రీ ఉండనుందని తెలుస్తోంది.. ఈస్ట్ గేట్ నుంచి సీఎం కాన్వాయ్ బయటికి వెళ్లనున్నట్లు తెలుస్తోంది. అయితే.. ఐఏఎస్, ఐపీఎస్.. ఇతర అధికారులు మాత్రం ఈస్ట్ గేటు నుంచి ఎంట్రీ ఉంటుందని తెలియవచ్చింది. తొలుత పీసీసీ అధ్యక్ష పదవి వచ్చాక వాస్తుకు తగినట్లుగా గాంధీ భవన్‌లో మార్పులు చేసిన సంగతి అందరికీ గుర్తుండే ఉంటుంది. ఇప్పటికే తెలంగాణ గీతం, చిహ్నం.. తెలంగాణ తల్లి, టీఎస్ నుంచి టీజీగా మార్చిన సంగతి తెలిసిందే. సీఎం చేస్తున్న ఈ మార్పులతో బీఆర్ఎస్ హయాంలో సీఎంగా కేసీఆర్ ఉన్నప్పుడు చేసిన మార్పులను మళ్లీ తెలంగాణ ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. సీఎం ఎవరైనా సరే ఇలా వాస్తు మార్పులు, చేర్పులు మామూలే. బీఆర్ఎస్ ఓటమి చవిచూసిన తర్వాత కూడా తెలంగాణ భవన్‌కు కేసీఆర్ మార్పులు చేసిన విషయం తెలిసిందే.

ఇక 'టోల్' తీసుడే..

పాస్‌పైనా రూ.10 పెంచడంతో.. నెలవారీ పాస్ రేట్ రూ.330 నుంచి 340కి పెరిగింది. వాహనదారులకు ధరలపై ఆందోళన లేకుండా టోల్?ఎ÷-లాజాల వద్ద బోర్డులను ఏర్పాటు చేసినట్టు నిర్వహణ సంస్థ తెలిపింది.ఔటర్ రింగ్ రోడ్డు టోల్ ఛార్జీలు సైతం పెరిగాయి. ఆర్థిక సంవత్సరం 2024 -25 కి సంబంధించి టోల్ చార్జీలను సగటున ఐదు శాతం పెంచుతున్నట్లు ఐఆర్‌బీ ఇన్ఫ్రా సంస్థ ప్రకటించింది. హెచ్ఎండీఏ పరిధిలో ఉన్నటువంటి హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ నిర్వహణలో ఉండే ఓఆర్ఆర్ ను ఐఆర్బి సమస్త గత ఏడాది 30 ఏళ్ల వరకు లీజుకు తీసుకున్న విషయం తెలిసిందే. అయితే నిబంధన ప్రకారం ఐదు శాతం వరకు టోల్ చార్జీలను పెంచుకునేటటువంటి వెలుసు బాటు ఉంది. ఇందులో భాగంగానే కొత్త ఛార్జీలు సోమవారం నుంచి అమల్లోకి వచ్చాయి. వివిధ రకాల వాహనాలను 6 క్యాటగిరీలోగా విభజించి చార్జీలను నిర్ణయించారు. కొత్తచార్జిలపై అవగాహన కోసం టోల్ ఎ÷-లాజా వద్ద బోర్డులను సైతం ఏర్పాటు చేశారు. కాగా.. ఏటా టోల్ చార్జీలను ఏప్రిల్ ఒకటిన పెంచుతారు. కానీ ఈసారి లోక్‌సభ ఎన్నికల కారణంగా ఛార్జీల పెంపును వాయిదా వేయాలని ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో జూన్ 1తో చివరి దశ పోలింగ్ ముగియడంతో టోల్ ధరల పెంపునకు ఈసి అనుమతి ఇచ్చింది. కేటగిరీలుగా టోల్ చార్జీలను విభజించారు. ప్రతి కిలోమీటర్ కి వాహనాన్ని బట్టి ఛార్జీలను పెంచారు. కారు, జీపు లాంటి వెహికల్స్ కు 2.34 రూపాయలు.. కాగా మినీ బస్సుకు 3.77 ఇక బస్సు రెండు ఆక్సిల్ ఉన్న ట్రక్కుకు 6.69, మూడు ఆక్సిల్ ఉన్నటువంటి వాహనాలకు 8.63 రూపాయలు.. ఇక భారీ నిర్మాణ యంత్రాలు ఎర్త్ మూవింగ్ ఎక్విప్మెంట్ నాలుగు ఐదు ఆక్సిల్ ఉన్నటువంటి ట్రక్కులకు 12.40, భారీ వాహనాలు 7 అంతకంటే ఎక్కువ యాక్సిస్ ఉన్న వాహనాలకు 15.09 టోల్ ఛార్జీలను విధించారు. ఇక రాష్ట్రంలో ఎక్కువగా రాకపోకలు సాగే హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై పంతంగి, కొర్లపహాడ్, చిల్లకల్లు దగ్గర టోల్ ప్లాజాలు ఉన్నాయి. కార్లు, జీపులు, వ్యాన్‌లకు ఒకవైపు ప్రయాణానికి టోల్ ఛార్జీ రూ.5 పెరగగా.. ఇరువైపులా కలిపి రూ.10, బస్సులు, ట్రక్కులు ఒక వైపు ప్రయాణానికి 25 రూపాయలు, రెండు వైపులా ప్రయాణానికి 35 రూపాయలు, భారీ సరకు రవాణా వాహనాలకు ఒక వైపు ప్రయాణానికి రూ. 35, రెండు వైపులా కలిసి రూ.50 వరకు టోల్ ఛార్జీలు పెంచారు. 24 గంటల్లోపు తిరుగు ప్రయాణం చేస్తే అన్ని రకాల వాహనాలకు 25 శాతం రాయితీ లభిస్తుంది. ఇక స్థానికుల నెలవారీ పాస్ రూ.330 నుంచి 340కి పెరిగింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా జాతీయ రహదారులపై దాదాపు 855 వరకు టోల్ ప్లాజాలు ఉన్నాయి. రహదారుల మరమ్మతులు, నిర్వహణ కోసం ఏటా టోల్ ఛార్జీలను పెంచుతూ వస్తుంది.

కవితకు 7 వరకు
జ్యుడీషియల్ కస్టడీ

ఇండో స్పిరిట్స్ పొందిందని తెలిపింది. రూ. 100 కోట్ల ముడుపులు ఆమ్ ఆద్మీ పార్టీకి ఇచ్చినట్లు చెప్పింది. కవిత డిజిటల్ ఆధారాలు ధ్వంసం చేసిందని ఈడీ పేర్కొంది. అయితే శరత్ చంద్రారెడ్డి , అమిత్ అరోరా, అరుణ్ పిళ్లై, మనీష్ సిసోడియా, మాగుంట రాఘువరెడ్డి , మాగుంట కంపెనీ అగ్రో ఫోమ్స్‌లను చార్జ్‌షీట్‌లో చేర్చింది. మొదటగా సీబీఐ కేసులో కవిత జ్యుడీషియల్ రిమాండ్ పొడిగించాలంటూ దాఖలైన పిటిషన్‌పై సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు రౌస్ అవెన్యూ కోర్టులో విచారణ జరిగింది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మధ్యాహ్నం అధికారులు కవితను కోర్టులో ప్రవేశపెట్టారు. కాగా కోర్టులోకి వస్తున్న సందర్భంలో ఎమ్మెల్సీ కవిత 'జై తెలంగాణా, జై భారత్' అంటూ నినాదాలు చేశారు. కవిత కస్టడీని ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు జూలై 3 వరకు పొడిగించిన సంగతి తెలిసిందే.. అయితే కవితతో పాటు మరో నలుగురిపై ఈడీ దాఖలు చేసిన ఏడో చార్జ్ షీట్ ను పరిగణలోకి తీసుకున్న కోర్టు ఆమె కస్టడీని జులై 3 వరకు పొడిగించింది. అయితే చార్జ్ షీట్ లో ఈడీ సంచలన విషయాలు బయటపెట్టింది. లిక్కర్ స్కాంలో రూ. 1100 కోట్ల నేరం జరిగిందని చార్జ్ షీట్ లో పేర్కొంది ఈడీ. ఇందులో 192 కోట్ల లాభాలను ఇండో స్పిరిట్స్ పొందిందని తెలిపింది. 100 కోట్ల ముడుపులు ఆమ్ ఆద్మీ పార్టీకి ఇచ్చారని పేర్కొంది. కవిత డిజిటల్ ఆధారాలు ధ్వంసం చేసిందని.. 292 కోట్ల నేరంలో ఆమె పాత్ర ఉందని చార్జ్ షీట్ లో ఈడీ పేర్కొంది. ఢిల్లీ లిక్కర్ పాలసీ రూపకల్పనకు ముందు వెనక పలుసార్లు విజయ్ నాయర్ తో ఎమ్మెల్సీ కవిత సమావేశం అయ్యారని ఈడీ తెలిపింది. సౌత్ గ్రూపు నుంచి వచ్చిన 100 కోట్ల రూపాయల ముడుపులను గోవా ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఖర్చు చేసింది. ఇండో స్పిరిట్స్ కంపెనీలో సౌత్ గ్రూప్ 65శాతం వాటా. కవిత పాత్రపై ఇప్పటికే అరెస్టు అయిన నిందితుల వాంగ్మూలాలను తీసుకున్నాం. ఢిల్లీ లిక్కర్ వ్యాపారానికి సంబంధించి ముఖ్యమంత్రి కేజీవ్రాల్ మనీశ్ సిసోడియాలతో కవిత పలు సార్లు మాట్లాడింది. లిక్కర్ వ్యాపారంలో విజయ్ నాయర్ సౌత్ గ్రూప్‌కు కోఆర్డినేటర్ గా వ్యవహరించాడు. ఢిల్లీ లిక్కర్ కేసులో కవిత ఆధారాలను ధ్వంసం చేసింది. విచారణ సందర్భంగా కవిత తప్పుడు సమాచారం ఇచ్చారు. 9 ఫోన్ లను ఈడీకి కవిత ఇచ్చారు. ఈ క్రమంలో పొలిటికల్ షో చేశారని చార్జ్ షీట్ లో తెలిపింది ఈడీ. పీఎంఎల్ఏ సెక్షన్ 44, 45 కింద సప్లమెంటరీ ఛార్జ్ షీట్ ను దాఖలు చేసింది ఈడీ. పీఎంఎల్ఏ సెక్షన్ 17 ప్రకారం తెలంగాణ, ఢిల్లీ, ఏపీ, మహారాష్ట్ర, పంజాబ్,హర్యానా, తమిళనాడు , ఇతర ప్రాంతాల్లో 24 స్థానాల్లో సోదాలు నిర్వహించాం. ఇప్పటి వరకు లిక్కర్ స్కాంలో 18 మందిని అరెస్ట్ చేశాం. మొత్తం 49 మందిని విచారించామని ఈడీ పేర్కొంది. మరోవైపు ఇదే కేసులో నిందితులుగా ఉన్న దామోదర్ శర్మ, ప్రిన్స్ కుమార్, అరవింద్ సింగ్‌లను కూడా అధికారులు కోర్టు ముందు హాజరుపరిచారు. దీంతో పాస్ పోర్టు సరెండర్ చేయాలంటూ నిందితులను కోర్టు ఆదేశించింది. లిక్కర్ కేసులో అరెస్ట్ అయిన చరణ్ ప్రీత్ కేసు విచారణను జులై 3వ తేదీకి రౌస్ అవెన్యూ కోర్టు వాయిదా వేసింది.

నేడే తేలనున్న భవితవ్యం

ఎగ్జిట్ పోల్ ఫలితాల సారాంశం. 2019తో పోల్చితే మిత్రపక్షాల సంఖ్యను పెంచుకున్నప్పటికీ వాటిలో కొన్ని ప్రధాన పార్టీలు బలహీనంగా ఉండడం వల్ల అనుకున్న లక్ష్యం చేరుకోవడం కష్టసాధ్యంగా మారిందని అర్థమవుతోంది. ఫలితంగా 400 దాటాలన్న ఎన్డీయే కల నెరవేరేలా కనిపించడం లేదు. అయితే దక్షిణాదిలో ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు, తమిళనాడు, కర్నాటక, కేరళ నుంచి బిజెపికి ఎక్కువ సీట్లు రావచ్చని అంచనా వేస్తున్నారు. నితీష్ కుమార్, ఓంప్రకాష్ రాజ్‌భర్, ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ వంటి మిత్రపక్షాల నేతల ఈసారి ఎన్డీయేకు బలహీన మైన భాగస్వాములుగా మారారు. అన్నింటికి మించి ఎపిలో టిడిపి బలమైన నేస్తంగా అవతరిస్తోంది. తాజా అంచనలా ప్రకారం అక్కడ ఎన్‌డిఎ కూటమి అధికారంలోకి రావడమే గాకుండా బిజెపికి ఒకటి,రెండు పార్లమెంట్ సీట్లు వచ్చేలా ఉన్నాయి. అలాగే తెలంగాణలో కూడా గతంలో ఉన్న నాలుగు సీట్లు కనీసం 8కి చేరుకుంటాయని అంచనలు వేస్తున్నారు. ఎగ్జిట్ పోల్ ప్రకారం దేశంలోని 543 లోక్‌సభ స్థానాల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండి కూటమికి 140 నుంచి 162 సీట్లు వస్తాయని దాదాపు అన్ని సర్వేలు అంచనా వేసాయి. ఎన్డీయేకు వచ్చే 346 సీట్లలో బీజేపీకి 311 సీట్లు, మిగిలిన మిత్రపక్షాలకు 35 సీట్లు వచ్చే అవకాశం ఉంది. ఈ లెక్కన 2019 కంటే బీజేపీ సీట్ల సంఖ్య పెరగనుంది. ఇదికూడా దక్షిణాది నుంచే అని తెలుస్తోంది. ముఖ్యంగా బీహార్, మహారాష్ట్రల్లో ఎన్డీయేకు ఎదురుదెబ్బ తగిలిందని స్పష్టమవుతోంది. ఎగ్జిట్ పోల్ అంచనాల ప్రకారం ఎన్డీయేలోకి తిరిగొచ్చిన చంద్రబాబు నాయుడు సారథ్యంలోని తెలుగుదేశం పార్టీ, జయంత్ చౌదరి సారథ్యంలోని రాష్ట్రీయ లోక్‌దళ్, అనుప్రియా పటేల్ సారథ్యంలోని అప్నాదళ్ (ఎస్) మినహా మిగిలిన బీజేపీ మిత్రపక్షాల పనితీరు ఈసారి బలహీనంగా ఉంది. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమిలో మిత్రపక్షం ఏదైనా ప్రయోజనం కల్గిస్తుంది అంటే.. అది ఒక్క చంద్రబాబు నాయుడు

నేతృత్వంలోని తెలుగుదేశం పార్టీయే అని సర్వే అంచనాలు చెబుతున్నాయి. ఎగ్జిట్ పోల్స్ ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ ఖాతా తెరుచుకునేలా కనిపిస్తోంది. రాష్ట్రంలోని 25 లోక్‌సభ స్థానాల్లో తెలుగుదేశం 9, బీజేపీ 2, జనసేన 1 సీటు గెలుపొందుతాయని ఎగ్జిట్ పోల్ అంచనాలు చెబుతున్నాయి. ఈ విధంగా చూస్తే ఎన్డీయేకు మొత్తంగా 12 సీట్లు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి 13 సీట్లు వస్తాయని తెలుస్తోంది. ఎగ్జిట్ పోల్స్‌లో దేశవ్యాప్తంగా ఎన్‌డీఏలోని ఏ భాగస్వామ్య పార్టీ అయినా బీజేపీ తర్వాత అత్యుత్తమ పనితీరు కనబరిచింది అంటే అది తెలుగుదేశం పార్టీయే. ఆ తర్వాతి స్థానంలో 7 సీట్లతో జేడీ(యూ), 4 సీట్లతో ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన నిలిచాయి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ సొంతంగా 311 సీట్లు గెలుచుకుంటూ తన పాత రికార్డును అధిగమిస్తుంటే.. మిత్రపక్షాలు ఆశించిన రీతిలో ఫలితాన్ని ఇవ్వలేకపోయాయి. ఒకవేళ బీహార్‌లో జేడీ(యూ), ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ వంటి పార్టీలు బీజేపీ మాదిరిగా పనిచేసి ఉంటే ఫలితాలు మరోలా ఉండేవి. ఎన్డీయే ఇచ్చిన నినాదం నిజమై ఉండేది. ఏదేమైనా జూన్ 4న వెల్లడికానున్న అసలైన ఫలితాల తో ఈ మిత్రపక్షాల అసలు బలమెంత అన్నది తేలనుం ది.బీహార్‌లో నితీష్ కుమార్‌కు చెందిన జనతాదళ్ (యునైటెడ్), మహారాష్ట్రలో షిండే నేతృత్వంలోని శివసేన, అజిత్‌పవార్‌కు చెందిన నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ పనితీరు పేలవంగా ఉందని అంచనాలు చెబుతున్నాయి. తిరిగి ఎన్డీయేలోకి వచ్చిన చిరాగ్ పాశ్వాన్ పార్టీ కూడా ఈసారి బలహీనంగా ఉందని తేలింది. అలాగే ఓం ప్రకాష్ రాజ్‌భర్ తన కొడుకును గెలిపించడంలో సఫలీకృతం కావడం లేదని అంచనాలు చెబుతున్నాయి. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బిహార్‌లోని మొత్తం 40 సీట్లకు గాను ఎన్డీయేకు 39 సీట్లు గెలుపొందింది. కానీ ఈసారి సీట్లు తగ్గుతున్నా యని వివిధ సర్వేలు చెబుతున్నాయి. సర్వే ప్రకారం కూటమి పొత్తుల్లో భాగంగా బీజేపీ పోటీ చేస్తున్న మొత్తం 17 స్థానాలు గెలుచుకుంటుందని, కానీ జేడీయూ పోటీ చేస్తున్న 17 సీట్లలో కేవలం 7 మాత్రమే గెలుపొందుతుందని తేలింది. అదే సమయంలో చిరాగ్ పాశ్వాన్ తన కోటాలోని 5 సీట్లలో 4 గెలుచుకుంటారని వెల్లడైంది. బీహార్‌లో ఎన్డీయే నష్టపోతుంటే మిత్రపక్షాల పనితీరు సరిగా లేకపోవడమే అందుకు కారణం. ఎగ్జిట్ పోల్స్ ప్రకారం బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ బలహీనమైన నేత అని రుజువు చేస్తున్నారు. గత ఎన్నికల్లో జేడీయూ 16 సీట్లు గెలుచుకోగా, ఈసారి కేవలం 7 సీట్లు మాత్రమే గెలుచుకుంటుందని అంటున్నారు. ఈ విధంగా జేడీయూ 9 సీట్లు, చిరాగ్ పాశ్వాన్ ఒక సీటును కోల్పోతుండగా.. కూటమిలో మరో భాగస్వామిగా ఉన్న ఉపేంద్ర కుష్వాహా కూడా తన సీటును గెలుచుకోలేరని తేలింది. అలా మొత్తంగా బిహార్‌లో కూటమి స్కోరులో 11 సీట్లు తగ్గుతుండగా.. బీజేపీ స్కోరులో మాత్రం తేడా రావడం లేదు. బీహార్‌లో జేడీయూ సీట్లు తగ్గడం వల్ల నితీష్ కుమార్ ప్రస్తుత ఎన్డీయేలో బలహీనమైన భాగస్వామి అని, ఆయనపై ప్రజల్లో ఆగ్రహం ఉందని ఎగ్జిట్ పోల్ ఫలి తాలు సూచిస్తున్నాయి. తరచుగా అటూ ఇటూ కూట ములు మారుతున్న నితీష్ కుమార్‌పై ప్రజలు విశ్వాసాన్ని కోల్పోతున్నారని అర్థమవుతోంది.

ఎగ్జిట్ పోల్స్ అంచనాలు
తారుమారే..

మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల్లో విజయం ఎన్డీయే కూటమిదేనని ఎగ్జిట్‌పోల్స్ వెల్లడించిన వెల్లడించిన సంగతి తెలిసిందే."ఎన్నికల ఫలితాలపై మేం ఆశాభావంతో ఉన్నాం. జూన్ 4న ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తారుమారవుతాయని భావిస్తున్నాం. ఆరోజు వరకు వేచి చూద్దాం" అని సోనియా అన్నారు. అంతకుముందు కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ కూడా ఇదే అభిప్రాయం వ్యక్తంచేశారు. "ఇండియా కూటమి కార్యకర్తల స్థైర్యాన్ని దెబ్బతీసేందుకు బోగస్ పోల్స్‌ను మోదీ ప్రచారంలోకి తెచ్చారు. ఇవి ఆయన ఊహల ఫలితాలు. మాకు 295 సీట్లు వస్తాయి" అని అన్నారు. "ఎగ్జిట్ పోల్స్ రాజకీయ అభిప్రాయాలే గానీ నిపుణుల ఫలితాలు కావు. నిజాలేమిటనేది 4న తెలుస్తుంది" అని హస్తం నేతలు వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.రాహుల్ చేసిన వ్యాఖ్యలపై భాజపా నేత ఒకరు మాట్లాడుతూ.. "ఊహల ప్రపంచంలో జీవించే వ్యక్తి అలాగే మాట్లాడతారు. అసలు ఎగ్జిట్ పోల్స్ ఎలా రూపొందిస్తారో తెలియని రాహుల్ గాంధీ.. ఫాంటసీ హాలిడేకు వెళ్లే సమయం వచ్చింది" అని ఎద్దేవా చేశారు. ఆశాభావంతో ఉండటం మంచిదే అయితే, ప్రధాని మోదీకి ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదాన్ని పక్కన పెట్టలేరన్నారు. కేంద్రంలో పదేళ్లుగా అధికారంలో ఉన్న భాజపా మరోసారి పాలనా పగ్గాలు చేపట్టడం ఖాయమని, ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ వరుసగా మూడోసారి బాధ్యతలు స్వీకరించడం లాంఛనమేనని దాదాపుగా అన్ని సంస్థల ఎగ్జిట్ పోల్స్ ఒకే అభిప్రాయాన్ని వ్యక్తంచేసిన నేపథ్యంలో సోనియా నుంచి స్పందన వచ్చింది.

తెలంగాణలో లెక్కింపునకు
సర్వం సిద్ధం

ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. 17 నియోజకవర్గాల్లో కాంగ్రెస్, భాజపా, భారాస అభ్యర్థులు సహా 525 మంది పోటీ 120 హాళ్లలో 1855 టేబుళ్లపై ఓట్ల లెక్కింపు 2.18లక్షల పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపునకు 19 హాళ్లలో 276 టేబుళు సాయంత్రం 4 వరకు ఓట్ల లెక్కింపు పూర్తయ్యే అవకాశం చొప్పదండి, దేవరకొండ, యాఖుత్‌పురాఅసెంబ్లీ సెగ్మెంట్లలో 21 రౌండ్లలో ఓట్ల లెక్కింపు ఆర్మూరు, భద్రాచలం, అశ్వారావుపేట అసెంబ్లీ సెగ్మెంట్లలో 13 రౌండ్లలో లెక్కింపు ఓట్ల లెక్కింపునకు సుమారు 10 వేల మంది సిబ్బంది నియామకంకౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత, సీసీ కెమెరాల నిఘా మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా 144 సెక్షన్, మద్యం దుకాణాల బంద్.

హైదరాబాద్‌తో ఏపీకి తెగిన బంధం

రాజధానిగా ఉండనుంది. అయితే విభజన చట్టంలోని సెక్షన్-8 ప్రకారం హైదరాబాద్ ఉమ్మడి రాజధాని ప్రాంతంలో పౌరుల ప్రాణ, ఆస్తి, రక్షణ, భద్రతను కాపాడే బాధ్యతను గవర్నర్‌కు అప్పగించారు. ఇప్పుడీ గడువు ముగియడంతో ఈ బాధ్యతను ప్రభుత్వం చూసుకుంటుంది. ఏపీకి హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉన్నప్పటికీ విభజిత ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 2015లోనే అమరావతిని రాజధానిగా ప్రకటించి పాలన అందించారు. 2019లో అధికారాన్ని చేజిక్కించుకున్న వైఎస్ జగన్ మూడు రాజధానులు ప్రకటించినప్పటికీ.. అమరావతి కేంద్రంగానే పాలనను కంటిన్యూ చేశారు. ఈ పదేళ్ల కాలంలో పాలన కోసం హైదరాబాద్ లోనూ పలు భవనాలను ఏపీకి కేటాయించారు. రాజ్‌భవన్‌కు సమీపంలో ఉన్న లేక్‌వ్యూ అతి థి గృహాన్ని కూడా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయానికి కేటాయించారు.

మైలార్‌దేవ్‌పల్లిలో విషాదం

హైదరాబాద్,జూన్3(జనంసాక్షి):మైలార్ దేవ్‌పల్లి బాబుల్ రెడ్డి నగర్‌లో విషాదం చోటు చేసుకుంది. గోడకూలి ఇద్దరు చిన్నారులు మృతి చెందారు. మరో ముగ్గురికి గాయాలయ్యాయి. ఉదయం 10 గంటల సమయంలో ఘటన చోటు చేసుకుంది. బీహార్, ఒడిశాకు చెందిన పలు కుటుంబాలు బాబుల్ రెడ్డి నగర్‌లో నివాసముంటున్నాయి. స్థానికంగా కంపెనీలో సదరు కార్మికులంతా పనిచేస్తున్నారు. ఆయా కుటుంబాలకు చెందిన చిన్నారులు ఇంటి ముందు ఆడుకుంటుండగా గోడ ఒక్కసారిగా కూలిపోయింది. కూలిన గోడ శిథిలాల కింద చిక్కుకుని ఇద్దరు చిన్నారులు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. మరో ముగ్గురు చిన్నారులకు తీవ్ర గాయాలు కావడంతో.. ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన చిన్నారులు నూర్జాన్, ఆసిఫ్ పర్వీన్ గా గుర్తించారు.

రాధాకిషన్‌రావుకు మధ్యంతర బెయిల్

వీలుగా మంగళవారం సాయంత్రం 6 గంటల వరకు రాధాకిషన్‌రావుకు కోర్టు ఎస్కార్ట్ బెయిల్ మంజూరు చేసింది.

లక్షద్వీప్ వెళ్లండి

వేదికగా స్పందించింది. భారత్‌లోని బీచుల్లో పర్యటించండని తన ప్రజలకు సూచించింది. అలాగే ఆయా బీచ్‌ల ఫొటోలు షేర్ చేసింది."ఇజ్రాయెల్ పర్యటకులపై మాల్దీవులు నిషేధం విధించాలని యోచిస్తోన్న తరుణంలో.. భారత్‌లోని కొన్ని బీచ్‌ల వివరాలు మీకోసం. వాటి వద్దకు మీకు ఆత్మీయ స్వా గతం లభిస్తుంది. అద్భుతమైన ఆతిథ్యం ఉంటుంది. మన దౌత్యవేత్తలు చేసిన పర్యటనల ఆధారంగా ఈ వివరాలు అందిస్తున్నాం" అంటూ ఇజ్రాయెల్ దౌత్య కార్యాలయం స్పందించింది. లక్షద్వీప్, గోవా, అండమాన్ అండ్ నికోబార్ దీవులు, కేరళలోని బీచ్‌ల ఫొటోలను షేర్ చేసింది. మరోవైపు ఇజ్రాయెల్ కాన్సుల్ జనరల్ కొబ్బి షొషాని మరో పోస్టు పెట్టారు. దానికి జనవరిలో మోదీ లక్షద్వీప్ పర్యటన ఫొటోలను రీపోస్టు చేశారు. "మాల్దీవుల ప్రభుత్వ నిర్ణయానికి ధన్యవాదాలు. ఇప్పుడు మా ప్రజలు భారత్‌లోని అందమైన బీచ్‌ల్లో పర్యటిస్తారు" అని మాల్దీవుల నిర్ణయంపై ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. తమ దేశంలోకి ఇజ్రాయెల్ పౌరులు రాకుండా నిషేధం విధించేందుకు సిద్ధమైన మాల్దీవులు ఆ దిశగా ఆ దేశ మంత్రిమండలి ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఇజ్రాయెల్ పాస్‌పోర్టు ఉన్న పౌరులను దేశంలోకి రాకుండా చేసేందుకు చట్టప్రకారం సవరణ చేస్తామని మంత్రి మండలి సమావేశం అనంతరం ఆ దేశ హోం మంత్రి అలీ తెలిపారు. ఏటా 10 లక్షల మంది పర్యటకులు మాల్దీవులను సందర్శిస్తారు. ఇందులో 15 వేల మంది ఇజ్రాయెల్ పర్యటకులు ఉంటారు. ఇదిలాఉంటే.. ఈ ఏడాది ప్రారంభంలో లక్షద్వీప్ (ఒజీఎబష్ట్రజీటలివవజూ)ను సందర్శించిన ప్రధాని నరేంద్ర మోదీ.. సాహసాలు చేయాలనుకున్నవారు ఇక్కడికి రావాలని పిలుపునిచ్చారు. దీనిపై మాల్దీవుల మంత్రులు అక్కసు వెళ్లగక్కారు. ఈ తర్వాత రెండు దేశాల మధ్య దౌత్యపరమైన ఒడుదొడుకులు చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలోనే మనకు అనుకూలంగా ఇజ్రాయెల్ స్పందన వచ్చింది.

టెట్ ప్రిలిమినరీ కీ విడుదల..

కల్పించారు. టెట్ పేపర్-1కు 99,958 మంది, పేపర్-2కు 1,86,423 మంది దరఖాస్తులు చేసుకోగా.. పేపర్-1కి 86.03 శాతం మంది, పేపర్-2కి 82.58 శాతం మంది హాజరయ్యారు. ఫలితాలు జూన్ 12న విడుదల కానున్నాయి.

మోసకారి బీఆర్ఎస్

శ్రీనన్న కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో పాలేరు నుంచి అత్యధిక మెజారిటీ రాబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆనాడు ఎన్నికల సభలో ప్రజలు అడిగిన కోరికలు నెరవేరుస్తానని మాటిచ్చానని, మీరు అడిగిన న్యాయమైన కోరికలు తీరుస్తానని మంత్రి పొంగులేటి అన్నారు. రాబోయే ఏడాది లోపే పాలేరులోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. గడిచిన పదేళ్లలో పేదవా రికి ఒక్క ఇళ్లు కూడా ఇవ్వలేదని, అర్హులైన వారికి ఆసరా పెన్షన్ కూడా ఇవ్వలేదని విమర్శించారు.

ఓటెత్తారు

కోట్ల మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని సీఈసీ రాజీవ్‌కుమార్ తెలిపారు. జీ7 దేశాల్లోని మొత్తం ఓటర్ల కంటే ఈ సంఖ్య 1.5 రెట్లు ఎక్కువ అని పేర్కొన్నారు. ఐరోపా సమాఖ్యలోని 27 దేశాల ఓటర్ల కంటే 2.5 రెట్లు ఎక్కువ అని చెప్పారు. ఈ ఎన్నికల్లో మహిళా ఓటర్లు పోటెత్తారని తెలిపారు. 31.2 కోట్ల మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని చెప్పారు. ఈ ఎన్నికలను 68,763 బృందాలు పర్యవేక్షించాయని.. ఎన్నికల ఏర్పాట్ల కోసం 4 లక్షల వాహనాలను ఉపయోగించామని తెలిపారు. 27 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో రీపోలింగ్ అవసరం రాలేదని చెప్పారు. గత ఎన్నికల్లో 540 చోట్ల రీపోలింగ్ నిర్వహించగా.. ఈసారి ఆ సంఖ్య 39కి తగ్గిందన్నారు. అందులో కేవలం రెండు రాష్ట్రాల్లోనే 25 చోట్ల పోలింగ్ జరిగిందని తెలిపారు.గత నాలుగు దశాబ్దాలతో పోలిస్తే జమ్మూకశ్మీర్‌లో అత్యధిక ఓటింగ్ శాతం నమోదైందని సీఈసీ తెలిపారు. అక్కడ 58.58 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. ఇక ఎన్నికల్లో నగదు ప్రవాహాన్ని విజయవంతంగా అడ్డుకున్నామని వెల్లడించారు. రూ.10వేల కోట్ల నగదు, కానుకలు, డ్రగ్స్, మద్యాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు స్వాధీనం చేసుకున్నాయని పేర్కొన్నారు. తాజా ఎన్నికల్లో మొత్తం 64.2 కోట్ల మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. జీ7 దేశాల్లోని మొత్తం ఓటర్ల కంటే ఈ సంఖ్య 1.5 రెట్లు ఎక్కువ. ఐరోపా సమాఖ్యలోని 27 దేశాల ఓటర్ల కంటే 2.5 రెట్లు ఎక్కువ కావడం విశేషం. ఈ ఎన్నికల్లో మ

రూ.10 నోటుతో పరేషాన్!

- మార్కెట్‌లో తగ్గిన చలామణి

మంథని, జూన్ 3 (జనంసాక్షి) : విపణిలో రూ.10 నోటు చలామణి తగ్గింది. వ్యాపారులు, కొనుగోలుదారులు ఇబ్బంది పడుతున్నారు. దశాబ్దాల క్రితం సాధారణ కొనుగోలుకు 5, 10, 20, 25, 50 పైసల నాణేలు చలామణిలో ఉండేవి. కాలక్రమేణా అవి కనుమరుగై రూపాయి ప్రామాణికంగా చలామణిలోకి వచ్చింది. క్రమంగా ధరల పెరుగుదల కారణంగా రూ.1, 2, 5ల నాణేలు ఉన్నా కొంతకాలంగా రూ.5లు, రూ.10లు ప్రామాణికంగా నడుస్తోంది. వ్యాపారులు ఏదైనా వస్తువు విలువ చెప్పేటప్పుడు రూ.5 కు రెండు, రూ.10 లకు మూడు అని చెబుతున్నారు. దీంతో కిరాణ, ఫ్యాన్సీ, కూరగాయలు, ఇతర అన్ని సాధారణ వ్యాపారాల్లో రూ.10 ప్రాధాన్యం పెరిగింది. ప్రస్తుతం రూ.10ల నోటు విపణిలో అందుబాటులో లేక వ్యాపారులు గగ్గోలు పెడుతున్నారు.

పెరిగిన ఆన్‌లైన్ చెల్లింపులు

కరోనా తరువాత డిజిటల్ చెల్లింపులు పెరిగాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహిస్తున్నాయి. దీంతో అన్ని వర్గాల ప్రజలు ఆన్‌లైన్ చెల్లింపులకు అలవాటు పడిపోయారు. ఏ దుకాణానికి వెళ్లినా, ఏ వస్తువు కొనాలన్నా డిజిటల్ చెల్లింపులు పని చేస్తున్నాయా? అనే పరిస్థితి నెలకొంది. చిన్నపాటి చెల్లింపులకు ఫోన్‌పే, గూగుల్‌పే వంటివి ప్రత్యేకంగా వ్యాలెట్ రూపంలో సులభతర చెల్లింపులు అనుమతిస్తున్నాయి. వీధి వ్యాపారులు, చిన్న దుకాణాల్లో సైతం డిజిటల్ చెల్లింపులు పెరిగిపోయాయి. దీంతో రూ.5, రూ.10 ల లావాదేవీలకు కూడా వినియోగదారులు నోట్లు ఇవ్వడంలేదు. క్రమంగా రూ.10ల నోటు బదలాయింపు జరగకపోవడం వల్ల వ్యాపారులు, వినియోగదారుల వద్ద అందుబాటులో లేకుండా పోయింది. విపణిలో ప్రస్తుతం చిరిగిన రూ.10 నోట్లు దర్శనమిస్తుండటం గమనార్హం.

ఎక్కడ ఆగిందో..?

రూ.10 లు విపణిలో చలామణి తగ్గడంలో అసలు సమస్య ఎక్కడ ఉత్పన్నమైందో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. వ్యాపారులు సైతం ఈ పరిస్థితిపై ఓ అంచనాకు రాలేకపోతున్నారు. ఎవరైనా వినియోగదారుడు చిరు వ్యాపారుల వద్ద ఏదైనా వస్తువు కొనుగోలు చేసినప్పుడు రూ.100ల నోటు ఇస్తే వ్యాపారులు తిరిగి ఇవ్వాల్సిన చిల్లరకు నానా అవస్థలు పడుతున్నారు. గతంలో రూ.1, రూ.2ల చెల్లింపులకు బదులు చాక్లెటు, బిస్కెటు వంటివి ఇచ్చేవారు కానీ రూ.10 లకు ఏమి ఇవ్వాలని వ్యాపారులు ఆలోచనలో పడ్డారు. ఇస్తే వినియోగదారుడు ఎలా స్పందిస్తారనే ఆందోళన వారిలో ఉంది. భారీ మొత్తాల చెల్లింపుల విషయంలో పరిస్థితి భిన్నంగా ఉంది. పెద్ద మొత్తంలో లావాదేవీలకు డిజిటల్ చెల్లింపులు జరిగితే వినియోగదారులు, వ్యాపారులు పన్నుల పరిధిలోకి వస్తామని ఆందోళన చెందుతుండటమే ఈ పరిస్థితికి కారణం. చిన్న మొత్తాల చెల్లింపుల కారణంగా కొన్నిసార్లు యూపీఐ సర్వర్‌లపై భారం పడి పని చేయని పరిస్థితి నెలకొంటోందని వ్యాపారులు చెబుతున్నారు.

మార్పు కోసం తనయుల త్యాగం

- ప్రముఖ కవి, రచయిత, విరసం సభ్యులు అల్లం రాజయ్య
- 'సముద్రమంతా మనుషులు' పుస్తకావిష్కరణ

(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి)

దోపిడి సమాజంలో పీడిత ప్రజల కోసం హక్కుల కోసం రాజ్య హింసకు వ్యతిరేకంగా సమాజ మార్పు కోసం కూల్ బెల్టులు ఎంతోమంది తల్లులు తమ తనేలను విప్లవోద్యమానికి త్యాగం చేసి కడుపుకోతను అనుభవిస్తున్నారని వారి త్యాగం చాలా గొప్పదని ప్రముఖ కవి,రచయిత,విరసం సభ్యుడు అల్లం రాజయ్య అన్నారు. సోమవారం సిఈఆర్ క్లబ్ లో హెచ్. రవీందర్ రాసిన 'సముద్రమంతా మనుషులు' పుస్తకావిష్కరణకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోల్డ్ బెల్ట్‌లో చాలామంది తల్లులు వారి తనయులను విప్ల ఉద్యమానికి అంకితం చేశారని వారిలో గజ్జల గంగారం తల్లి అయితేనేమీ, హనుమాన్ల సత్యం తల్లి ఈశ్వరమ్మ, ఇలా అనేకమంది తల్లులు ఉన్నారని, పోరాటంలో అమరులైన వీరపుత్రులను తలుచుకుంటూ కడుపుకోతను దిగమింగుకుంటూ వారి జ్ఞాపకాలతో కాలం వెల్లదీశారని తెలిపారు. ఆ తల్లుల త్యాగాలు వృధా కాలేదని తెలిపారు. సభ్యసమాజ మార్పు కోసం జరిగే పోరాటాలు కొంత ఆలస్యమైనా సత్ఫలితాలు సాధిస్తాయని తెలిపారు. తన సోదరుడు సత్యంవిప్లవోద్యమంలో అమరుడైతే అతనితో ఉన్న అనుబంధం తల్లిదండ్రులతో ఉన్న జ్ఞాపకాలను సముద్రమంత మనసులు పుస్తక రూపంలో హెచ్.రవీందర్ తీసుకురావడం మంచి పరిణామమని ఇలాంటి పుస్తకాలు మరిన్ని రాయాలని తెలిపారు. కోల్ బెల్ట్‌లో ఎంతోమంది యువత ఉన్నత చదువులు చదివి మంచి భవిష్యత్తు ఉన్న వారు ఎంచుకున్న మార్గం వైపు పయనించి అమరులయ్యారని పేర్కొన్నారు. సికాస వ్యవస్థాపకుడు హుస్సేన్ మాట్లాడుతూ కోల్‌బెల్ట్ ప్రాంతంలో విప్లవోద్యమం కోసం వందలాదిమంది కార్మికులు, వారి పిల్లలు అమరులయ్యారని తెలిపారు. వారంతా మంచి విలాసవంతమైన జీవితాలు ఉండి కూడా కష్టతరమైనటువంటి త్యాగపూరితమైన జీవితం కోసం ఆరాటపడి చావును ఆలింగనం చేసుకున్నారని తెలిపారు. సమాజ మార్పు కోసం నిరంతరం పనిచేశారని,వారి త్యాగాలను స్మరించుకోవడం మంచిదే అయినప్పటికీ కొంత సభ్య సమాజ సేవ కోసం పనిచేయాల్సిన బాధ్యత మనలాంటి వాళ్ళ పైన ఉందన్నారు. సింగరేణి ప్రాంతంలో అనేకమంది తల్లులు వారి బిడ్డలను రాజ్యహింసకు వ్యతిరేకంగా విప్లవోద్యమానికి, అంకితమిచ్చి,వీర తిలకం దిద్దారని చెప్పారు. ఆ తల్లుల త్యాగం ప్రజలలో గుండెల్లో పదిలంగానే ఉంది అని చెప్పారు. పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారాయణరావ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో అమరుల కుటుంబాల సంఘం నుంచి పద్మకుమారి, బంధువులు మెరుగు ఈశ్వరమ్మ, చిలుకబోదమ్మ,అలువల విజయ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.

నేటితో ఉత్కంఠకు తెర

- నేడు వెలువడనున్న సార్వత్రిక ఎన్నికల ఫలితాలు
- ఎనిమిది గంటలకు కౌంటింగ్ ప్రక్రియ మొదలు
- ముందు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు
- కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన మూడంచెల భద్రతా ఏర్పాట్లు
- మధ్యాహ్నం కల్లా ఫలితాలు
- గెలుపుపై ఎవరి ధీమా వారిది

నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, జూన్ 3(జనంసాక్షి): మరికొద్ది గంటల్లో సార్వత్రిక ఎన్నికల ఉత్కంఠకు తెరపడనుంది. పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ మొదలుకానుంది. ముందుగా పోస్టల్ బ్యాలెట్ తర్వాత కౌంటింగ్ చేయడానికి ఎన్నికల అధికారులు చర్యలు తీసుకున్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంటుకు గత నెల 13 న ఎన్నికలు జరగగా ఎంపీ సీటు ఎవరికి దక్కుతుందో అన్న ప్రశ్నకు నేడు సమాధానం రానుంది.ఎస్సీ నియోజకవర్గమైన నాగర్ కర్నూల్ ఎంపీగా గెలుపు ఎవరు గెలుస్తారని సర్వత్రా ఉత్కంఠత నెలకొంది. గెలుపు పై ఎవరు ధీమా వారిదే. ఆయా పార్టీల శ్రేణులు తమ పార్టీయే గెలుస్తుందని అనుకుంటున్నారు. ఫలితాలు వెలువడిన వెంటనే సంబరాలు నిర్వహించుకు నేందుకు ఆయా పార్టీల సమాయత్తం అవుతున్నాయి. నేడు మధ్యాహ్నం కల్లా వెలువడే ఫలితాల కోసం ఉదయం 8 గంటలకు కౌంటింగ్ మొదలుకానుంది.

నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానానికి 34 మంది నామినేషన్లు వేయగా బరిలో 19 మంది నిలిచారు. 69.46శాతం ఓటింగ్ జరిగింది.మొత్తం 17,38, 254 మంది ఓటర్లకు గాను 12,0 7, 471 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు పోలైన ఓట్లు - 12,07,471 (69.46శాతం)(వనపర్తి -1,82,553,గద్వాల - 1,92,300, అలంపూర్ - 1,77,780, నాగర్ కర్నూల్ - 1,60,394, అచ్చంపేట - 1,61,301,కల్వకుర్తి - 1,77,226, కొల్లాపూర్ - 1,55,917, పోస్టల్ బ్యాలెట్ ఓట్లు - 14,491. (85.95శాతం), నమోదయ్యాయి.

కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన మూడంచెల భద్రతా ఏర్పాట్లు

కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన మూడంచెల భద్రతా ఏర్పాట్లు చేశారు. ప్రతీ కౌంటింగ్ టేబుల్ వద్ద ఒక కౌంటింగ్ సూపర్‌వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, మైక్రో అబ్జర్వర్, ఓట్ల లెక్కింపు కోసం నాగర్ కర్నూల్, అచ్చంపేట, గద్వాల, వనపర్తి అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించి 16 టేబుళ్లు అలంపూర్, కల్వకుర్తి, కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి 14 టేబుళ్ల చొప్పున ఏర్పాటు చేశారు. పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించి ప్రత్యేకంగా 14 టేబుల్ లను ప్రతి టేబుల్ కు ఒక సీసీ కెమెరా, ప్రతి అసెంబ్లీ కౌంటింగ్ కేంద్రాలలో 17 సీసీ కెమెరాల చొప్పున మొత్తం 150 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఓట్ల లెక్కింపు కోసం అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా స్ట్రాంగ్ రూమ్ లో పక్కనే ఏర్పాటు చేశామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పి ఉదయ్కుమార్ తెలిపారు.

ఏడు కౌంటింగ్ హాళ్లలో వాటి వివరాలు:

నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని 307 పోలింగ్ కేంద్రాలు ఉండగా 16 టేబుళ్లు,20 రౌండ్ల లెక్కిస్తారు. అచ్చంపేట అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని 339 పోలింగ్ కేంద్రాలు, 16 లేబుళ్లు ఏర్పాటు చేయగా 22 రౌండ్లు లెక్కిస్తారు. గద్వాల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 303 పోలింగ్ కేంద్రాలు,16 టేబుళ్లు ఏర్పాటు చేయగా 19 రౌండ్లు ఓట్లు లెక్కిస్తారు. వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 303 పోలింగ్ కేంద్రాలు, 16 టేబుళ్లు ఏర్పాటు చేయగా 19 రౌండ్లు ఓట్లు లెక్కిస్తారు. అలంపూర్ నియోజకవర్గ పరిధిలోని 291 పోలింగ్ కేంద్రాలు, 14 టేబుళ్లు ఏర్పాటు చేయగా 21 రౌండ్లు ఓట్లు లెక్కిస్తారు. కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 271 పోలింగ్ కేంద్రాలు, 14 టేబుళ్లు ఏర్పాటు చేయగా 20 రౌండ్లు ఓట్లు లెక్కిస్తారు. కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 282 పోలింగ్ కేంద్రాలు,14 టేబుళ్ల ఏర్పాటు చెయ్యగా 21 రౌండ్లు ఓట్లు లెక్కిస్తారని తెలిపారు. అలాగే పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించిన 12455 ఓట్ల లెక్కింపుకు ప్రత్యేకంగా 14 టేబుల్ లను ప్రతి టేబుల్ కు ఒక సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

మావోయిస్టులు అమర్చిన బాంబు పేలి వ్యక్తి మృతి

వాజేడు/ములుగు జిల్లా బ్యూరో, జూన్ 3 (జనంసాక్షి) : మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లా వాజేడు మండలంలో దారుణం జరిగింది. పోలీసులను టార్గెట్ చేస్తూ కొంగాల అటవీ ప్రాంతంలో మావోయిస్టులు అమర్చిన ప్రెషర్ బాంబు సోమవారం తేలింది. ఈ ఘటనలో ఒకరు చనిపోయారు. జగన్నాధపురం గ్రామానికి చెందిన ఐదుగురు ఇల్లందుల ఏసు 55, ఇల్లందుల రమేష్, ఇల్లందుల్ల ఫకీర్, ఇల్లందుల ఫాల్గుణ, అరికెళ్ల లక్ష్మయ్య కట్టెల కోసం కొంగాల ఆటవి ప్రాంతానికి ఉదయం వెళ్లారు . గుట్ట పైకి వెళు న్న సమయంలో దారిలో అమర్చిన బాంబు పేలింది. దీంతో ఇల్లందుల ఏసు అక్కడికక్కడే మృతి చెందాడు. మిగతా నలుగురు సేఫ్ గా ఉన్నారు.ఎలాంటి గాయాలు కాలేదు. ప్రెజర్ బాంబు పేలడంతో శబ్దానికి దూరంగా పరిగెత్తారు. కొంగాల గుట్టపై బాంబు పేలడంతో చుట్టుపక్కల గ్రామస్తులు భయాందోళనలకు గురయ్యారు. ఇది తెలుసుకున్న బంధువులు సంఘటన ప్రాంతానికి వెళ్లి బోరున విలపించారు.విషయం తెలుసుకున్న పోలీసులు దీనిపై ఆరా తీస్తున్నారు.

మరణించిన వ్యక్తి కుటుంబ సభ్యులను ఓదార్చిన జిల్లా ఎస్పీ

ములుగు జిల్లా వాజేడు మండలం కొంగల గ్రామ సమీపంలో జరిగిన మందు పాతర పేలుడు సంఘటనలో జగన్నాధపురం గ్రామానికి చెందిన ఇల్లందుల ఏసు అనే వ్యక్తి మరణించగా మృతదేహాన్ని ఏటూరు నాగారంలో గల ప్రభుత్వ దవాఖానాకు తరలించగా విషయం తెలుసుకున్న ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఐపీఎస్ హుటాహుటిన ఏటూరునాగారం చేరుకొని మృతదేహాన్ని సందర్శించారు.జరిగిన నష్టం పట్ల వారి కుటుంబానికి సంతాపం తెలియజేస్తూ కుటుంబ సభ్యులను ఓదార్చారు.అంత్యక్రియల నిమిత్తం కొంత నగదును వారి కుటుంబ సభ్యులకు అందించారు.జరిగిన ఈ ఘటన పట్ల ఎస్పీ తీవ్ర దిగ్భ్రాంతిని తెలియజేశారు.ఈ దుశ్చర్యను మావోయిస్టులు కేవలం వారి యొక్క ఉనికిని చాటుకోవడానికి ఇలాంటి దుశ్చర్యలకి పాల్పడుతున్నారని సిపిఐ మావోయిస్టులపై మరియు వారికి సహకరించే సానుభూతిపరులపై తప్పకుండా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఇలా అమాయక మనుషుల ప్రాణాలను బలిగొంటున్న మావోయిస్టులకు సరైన గుణపాఠం నేర్పించాలని వారికి ఎవరు కూడా ఆశ్రయం ఇవ్వద్దని అనుమానిత వ్యక్తులు తమ గ్రామాలలో సంచరిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించవలసిందిగా కోరారు.ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వెంట వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమార్,ఎస్సై వెంకటేశ్వర్లు ఎస్సై కృష్ణ ప్రసాద్ ఎస్ఐ తిరుపతిరావు పాల్గొన్నారు.



సీఎం రేవంత్ రెడ్డికి రావి ఆకుపై వేసిన చిత్రపటాన్ని అందజేసిన జీడి ప్రసాద్

స్టేషన్ ఘన్పూర్, జూన్ 03 (జనం సాక్షి) : ఆదివారంజరిగిన తెలంగాణ పదేండ్లపండగ సందర్భం గా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి పై ఉన్న అభిమానంతొ, వారు అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ ల పథకాలు నచ్చి మండల కేంద్రానికి చెందిన తెలంగాణ రాష్ట్ర హస్తకళా అవార్డు గ్రహిత, కాంగ్రెస్ పార్టీ నాయకుడు, కడియం యువసేన స్టేషన్ ఘనపూర్ మండల అధ్యక్షుడు, పంచకళా ఆర్టిజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జీడి ప్రసాద్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటం రావి ఆకు పై పెయింటింగ్ వేసీ హైదరాబాద్ లోని హుస్సేన్ సాగర్ (ట్యాంక్ బండ్) మీద సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి రావి ఆకుపై వేసిన పెయింటింగ్ గిఫ్ట్ గా ఇవ్వడం జరి గింది. ఈ కార్యక్రమంలో గవర్నర్ రాధా కృష్ణన్, హస్తక ళా అభివృద్ధి సంస్థ మేనేజంగ్ డైరెక్టర్ ఆలగు వర్షిణి ఐఏఎస్, మసూద్ , లక్ష్మన్ , నిర్మల్ పెయింటర్ ఎండి ఖాసీమ్ తదితరులు పాల్గొన్నారు.

సైలెంట్ కిల్లర్.. రైస్‌మిల్లర్..

- ధాన్యం దిగుమతిలో మాయ'లోడు'..
- దోపిడీకి గురవుతున్న ధాన్యం..
- నాడు తూకంలో మోసం.. నేడు తేమ పేర భారీగా కత్తెర..
- 'అన్నపూర్ణ'కు అండగా నిలుస్తున్నదెవరు..?
- ఫిర్యాదులు వచ్చినా ఉలుకు పలుకు లేని అధికారులు..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో/ కాటారం (జనంసాక్షి): రైస్ మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చే ధాన్యంలో చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారు. అటు తూకంలో ఇటు తేమ పేరుతో భారీగా తరుగు తీస్తూ దోపిడి చేస్తున్నారు. రైస్ మిల్లుకు వరిధాన్యం లోడు లారీ వచ్చిందంటే మిల్లు నిర్వాహకులు మాయలోడు లా మారుతున్నారు. వచ్చిన ధాన్యంలో ఎలాగైన తమకు కొంత అక్రమంగా దక్కించుకోవాలని చూస్తున్నారు. తూకంలో మోసం చేస్తున్నారు. తేమ పేరుతో తరుగు అంటూ భారీగా ధాన్యానికి కత్తెర పెడుతున్నారు. ఇలాంటి అక్రమాలు జరుగుతున్న కాటారం మండలంలోని ఓ రైస్ మిల్లుకు అండగా నిలుస్తున్న దెవరనే ప్రశ్నలు స్థానికంగా ఉత్పన్నమవుతున్నాయి. అప్పులు తెచ్చి, పెట్టుబడులు పెట్టి, అరుంగాలం శ్రమించి వచ్చిన పంట దిగుబడులతో అప్పులు తీర్చుదామనుకున్న తరుణంలో రైస్ మిల్లర్ల చేష్టలకు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. అక్రమాలను అరికట్టి రైతులకు న్యాయం చేయాల్సిన అధికారులు ఉలుకు పలుకు లేకుండా వ్యవహరిస్తున్నారు. రైతులు నేరుగా ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం ఏమిటీ..? తెరవెనుక ఉన్న మతలబు ఏమిటనే ప్రశ్నలు సర్వత్రా వినిపిస్తున్నాయి. కాటారం మండలంలోని ఓ రైస్ మిల్లు నిర్వాకంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఏదో రకంగా సైలెంట్ గా రైతులను దోపిడీకి గురి చేస్తున్న ఆ కిల్లర్ పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల ఈ ప్రాంత రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు.

నాడు తూకంలో.. నేడు కోతలతో..

జిల్లాలోని కాటారం మండలం అంకుషాపూర్ లో ఉన్న అన్నపూర్ణ ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లులో అనేక అవకతవకలు, అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. గత సీజన్ లోధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, వేబ్రిడ్జి నిర్వాహకులు చేతులు కలిపి అన్నదాతలను నిండాముంచారు. తరుగు పేరుతో రైతులకు కుచ్చుటోపి పెట్టారు. ఒక్కొక్క లారీ లోడుకు అదనంగా ఐదు క్వింటాళ్ల వరకు తూకంలో తేడా చేసి దోచుకున్నారు. కాటారం మండలంలోని ఆ రైస్ మిల్లుకు సంబంధించిన వే బ్రిడ్జి నిర్వాహకులు చేసిన ఘరానా మోసం అప్పట్లో బయటపడింది. కాటారం మండలం దామరకుంటలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని స్థానిక అన్నపూర్ణ ధర్మ కాంట వద్ద తూకం వేయించారు. అన్నపూర్ణ ఇండస్ట్రీస్ రైస్ మిల్లు యజమానికి చెందిన ఆ ధర్మకాంటాలో లారీకి 5 క్వింటాళ్ల తేడా వచ్చింది. అనుమానం వచ్చిన రైతులు లారీలో ధాన్యం తీసుకొని కాటారం మండలంలోని శ్రీ రుద్ర జిన్నింగ్ పత్తి మిల్లులో తూకం వేయగా ఈ 5క్వింటాళ్లు మోసం చేస్తున్నట్లు బయటపడింది. అన్నపూర్ణ ఆగ్రో ఇండస్ట్రీ తూకంలో భారీ ఎత్తున రైతులను మోసం చేస్తున్నారని అప్పట్లో బాధిత రైతులు ఆరోపించారు. ఈ సీజన్ లో కూడా అదే రైస్ మిల్లు యాజమాన్యం తేమ పేరుతో అడ్డగోలుగా తరుగు తీస్తుంది. ఈ ప్రాంతంలోని నాలుగు మండలాలకు ఏకైక దిక్కుగా ఉన్న ఆ రైస్ మిల్లు యాజమాన్యం ఆది నుండి అక్రమాలకు పాల్పడుతూనే ఉంది. కాటారం, మహాముత్తారం, మహాదేవపూర్, మల్హార్ మండలాలకు చెందిన వరిధాన్యాన్ని కాటారం మండలం అంకుషాపూర్ లో ఉన్న ఈ మిల్లుకే కేటాయించడంతో ఈ ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఆది నుంచి ఈ అన్నపూర్ణ ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లుపై ఆరోపణలు వెల్లువెత్తుతూనే ఉన్నాయి. తేమ పేరుతో ఒక్కో లారీ లోడు వడ్లకు 5క్వింటాళ్లు తరుగు తీస్తున్నాడని ఈ ప్రాంత రైతులు ఆరోపిస్తున్నారు. సీజన్ నుండి ఇప్పటి వరకు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా అనేక వడ్ల లారీ లోడు లకు 5క్వింటాళ్ల చొప్పున తేమ పేరుతో కటింగ్ చేయడం జరిగిందని దీంతో నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు.

ఫిర్యాదు చేసినా ఉలుకు, పలుకు లేదు..

అడ్డదారుల్లో అనేక అక్రమాలకు పాల్పడుతున్న రైస్ మిల్లుపై ఫిర్యాదు చేసినా అధికారులు ఉలుకు, పలుకు లేకుండా వ్యవహరిస్తున్నారనే విమర్శలు స్థానికంగా వెలువడుతున్నాయి. రైస్ మిల్లుల అహంకార వ్యవహారానికి రైతులు పంట దిగుబడుల విక్రయాల్లో దోపిడికి గురవుతున్నా అధికారుల్లో చలనం లేకపోవడం విమర్శలకు తావిస్తుంది. ఇకనైన స్పందించి అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న రైస్ మిల్లుపై విచారణ జరిపి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా మిల్లును సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత రైతులు కోరుతున్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
04 జూన్ 2024

రూల్స్ విస్మరిస్తున్న రికవరీ ఏజెంట్స్

అవును రోజూ రోజూ రికవరీ ఏజెంట్స్ తీరు వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని చెప్పడం లో ఎలాంటి అతిశయోక్తి లేదు, వీళ్ళ వల్ల ఎందరో ప్రాణాలు కోల్పోయిన ఘటనలు నిత్యం ఎక్కడో అక్కడ చాలానే జరుగుతున్నాయి. ఉన్నాయి, భారత దేశంలో రోజూ రోజూ పెరుగుతున్న బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సేవలు ఇప్పుడు దేశంలో నలు మూలల వ్యాపించాయి, పెరిగిన డీజిల్ సేవలు వల్ల ఈజీగా లోన్స్ పొందే అవకాశం ప్రజలకు ఉంది, దేశంలో ఎన్నో బ్యాంక్ లు ఉన్నాయి, అందులో రెగ్యులర్ బ్యాంక్ లు, ఫైనాన్షియల్, అగ్రికల్చర్, కోపరేటీవ్, ఇలా రకరకాలుగా బ్యాంకింగ్ సేవలు నడుస్తున్నాయి. బ్యాంకింగ్ వ్యవస్థ మొత్తం ఆర్బిఐ బ్యాంక్ పరిధిలో పని చేస్తాయి. క్రెడిట్ కార్డు వల్ల ఇబ్బందులు: అయితే ఇప్పుడు ముఖ్యంగా మనకి నిత్యం వినిపించే సమస్యలలో ఎంటి అంటే, క్రెడిట్ కార్డు లు వాడుకున్న కస్టమర్ నీ లోన్ రికవరీ చేయు విధానం లో ముఖ్యంగా ఈ మధ్య కాలంలో లోన్ తీసుకొని కట్టలేక రికవరీ ఏజెంట్స్ టార్చర్ తట్టుకోలేక ఎంతో మంది ఆత్మహత్యలు చేసుకుంటున్న సంఘటనలు మనం చూస్తున్నాం, క్రెడిట్ కార్డ్ అనేది ముఖ్యంగా బ్యాంక్ సీబీల్ స్కోర్ పైనా ఆధారపడి ఉంటుంది, అయితే దానివల్ల అదనంగా బ్యాంక్ డబ్బులు వాడుకోవడం కోసం క్రెడిట్ కార్డ్ ఇస్తుంది, ప్రజలు ఇవి తీసుకొని వాడుకున్న తరువాత లోన్ కట్టలేక రికవరీ ఏజెంట్స్ టార్చర్ అనుభవిస్తున్న వారు ఎందరో ఉన్నారు, మరి ఏజెంట్స్ కూడా ఆర్బిఐ బ్యాంక్ గైడ్లైన్స్ విస్మరించి రికవరీ చేస్తున్నారు అని చెప్పుకోవచ్చు, ప్రధాన సమస్య కార్డ్ ఇచ్చిన తరువాత బ్యాంక్ మళ్ళీ దానిని లోన్ రికవరీ కోసం వేరే సంస్థకి మళ్లించడం ఎక్కువగా ఉంది, వీళ్ళకి సరిన ఆఫీసు ఉండదు, రికవరీ ఏజెంట్స్ అడిగిన వరకు అడ్రెస్స్ కస్టమర్ కి తెలియదు. ఆర్బిఐ నిబంధనలు పాటించాలి: ముఖ్యంగా రికవరీ ఏజెంట్స్ ఒకటే పనిగా పెట్టుకుంటారు, వాళ్ళకి సమయం, రోజూ, అంటూ ఉండదు, ఏ సమయంలో అయినా కాల్ చేసి, మీ ఇంటికి వస్తాం, ఎక్కడ ఉన్నారు, డబ్బులు వాడుకొని ఎందుకు కట్టవు, అని మానసికంగా వేధింపులకు గురి చేయడం నిబంధనలు కు వ్యతిరేకంగా ఉండటం చట్ట రీత్యా నేరంగా పరిగణించవచ్చు, ప్రతి ఒక్క ఏజెంట్స్ నిబంధనల ప్రకారం మాత్రమే లోన్ రికవరీ చేయాలి.

అవగాహన లోపం : సామాన్య ప్రజలు గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువగా ఈ మధ్య కాలంలో టెక్నాలజీ పుణ్యమా అంటూ క్రెడిట్ కార్డ్ లు బాగా వాడుతున్నారు, కానీ, కార్డ్ వల్ల వచ్చే ఇబ్బందులు కూడా తెల్సుకోవాలి, అసలు రికవరీ ఏజెంట్స్ కి సమాధానం చెప్పే పరిస్తితి లో కూడా ఉండరు, కాబట్టి కార్డ్ వాడినా కూడా వాటి మీద కొంత అవగాహన పెంచుకోవాలి, బ్యాంకింగ్ వాళ్లు కూడా కార్డ్ ఇచ్చే ముందు ఎలాంటి నిబంధనలు ఉంటాయి అని చెప్పరు, కార్డ్ తీసుకున్నాక పరిస్థితులు పూర్తిగా మారుతాయి. మీరు కార్డ్ లోన్ అమౌంట్ కట్టలేని పరిస్థితి లలో ఏజెంట్స్ వల్ల ఇబ్బందులు పడితే కస్టమర్ కోర్టు కి వెళ్లి ఇంజక్షన్ పొందే అవకాశం ఉంటుంది, అయితే కస్టమర్ దివాలా తీస్తే ఒకేసారి సెట్టిల్ మెంట్ చేసుకునే అవకాశం కూడా కస్టమర్ కి ఉంటుంది, కస్టమర్ కి కూడా చాలా హక్కులు ఉంటాయి, అవి ప్రతి ఒక్కరూ కార్డ్ వాడే వాళ్ళు తెలుసుకోవాలి. అయితే ముఖ్యంగా ప్రభుత్వాలు బ్యాంకింగ్ వ్యవస్థ ఇలాంటి విషయం లలో చర్యలు తీసుకోవాలి, పేదవాడు అవగాహన రాహిత్యం వల్ల లోన్ కట్టలేక ఉన్న స్థితి లో లోన్ ఏజెంట్స్ వల్ల ఇబ్బందులు పడి చివరికి ఆత్మహత్యకు చేసుకునే స్థాయి కి వెళ్తున్న వైనం మనం చూస్తున్నాం, వేల కోట్లు కొల్లగట్టి దేశం దాటుతున్న కార్పోరేట్ దొంగలని పట్టుకునే నాథుడు లేడు కాని పేదవాడు పైన పడటం చాలా కామన్ అయిపోయింది. కాబట్టి ఈ విషయం లో ఆర్బిఐ కూడా పూర్తి స్థాయి కమిటీ వేసి లోన్ ఏజెంట్స్ విషయం లో కొన్ని నిబంధాలు తేవాలని కోరుకుందాం! జై హింద్

కిరణ్ ఫిషర్ అడ్వకేట్ తెలంగాణ
9133661793

ప్రజాస్వామ్యం ప్రణవిల్లాలి

ఊరూరా ప్రచారాలు
ఆగిపోయాయి
ఓటు ఓటుకు నమస్కారాలు
నిలిచిపోయాయి!

ఓట్లన్నీ భద్రంగా పెట్టెలల్లో
రక్షణగా పోలీసుల కాపలాలు
స్వపక్షం ఓట్లు విపక్షం ఓట్లు
కలిసి మెలిసి ఒకే పెట్టెలో!
తెలుసుకొని మెలగాలి నాయకులు

కలిసి మెలిసి ఉండాలి ప్రజలు
అదే కదా ప్రజాస్వామ్యం
అప్పుడే ప్రణవిల్లును ఎల్లకాలం!!

జగ్గయ్య.జి
9849525802

అభ్యర్థుల్లో 'రిచ్'కమ్ 'క్రిమినల్స్'!

2024 పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల్లో రిచ్ కం క్రిమినల్స్ భారీగా ఉన్నారు.దేశంలో ఈ సారి జరిగిన 543 పార్లమెంట్ స్థానాలలో మొత్తం 8,360 అభ్యర్థులు అఫిడవిట్ లు సబ్మిట్ చేశారు. ఏ రాజకీయ పార్టీ లో ఎంతమంది క్రిమినల్స్ ఉన్నారు, ఎంత మంది ఆర్థికంగా, ఆస్తిపరంగా రిచ్ ఉన్నారు, అని ఏడిఆర్ లెక్కలు తీసింది. గత 2019 లో తమ వివరాలకు, గెలిచిన ఎంపీ లు, తిరిగి పోటీ చేస్తున్న వారి అఫిడవిట్ లు పరిశీలిస్తే ఒక్కొక్కరి ఆస్తి డబుల్ అయ్యింది. క్రిమినల్ కేసులు కూడ పెరిగాయి. క్రిమినల్ ల సంఖ్య 16 నుంచి 24 శాతం, ఇప్పుడు 31 శాతంకు పెరిగింది. ఇక ఆస్తులకు సంబంధించి కోట్లాధిపతులు బిజేపీ లో 430 మంది ఉంటే, కాంగ్రెస్ లో 292 మంది ఉన్నారు. బీజేపీ లో 25 కోట్లకు పైగా ఉన్న ఆస్తిపరులు 183 మంది, టిఎంసిలో 36 మంది, కాంగ్రెస్ లో 136 మంది ఉన్నారు. వీరి ఒక్కొక్కరి యావరేజ్ ఆస్తి 35 కోట్లు ఉంటుంది.

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్,
విశ్లేషకులు
9951865223

ఇక క్రిమినల్స్ 1643 మంది పోటీ చేసిన వారిలో ఉన్నారు. 2009 లో 8 శాతం ఉన్న వీరి సంఖ్య 2024 వచ్చే సరికి 14 శాతం అయ్యింది.కామ్యూనిస్ట్ పార్టీ లలో క్రిమినల్ కేసులు ఉన్న వారు 63 శాతం ఉన్నారు.కాంగ్రెస్ లో 44 శాతం, బీజేపీ లో 43 శాతం క్రిమినల్స్ ఉన్నారు. 288 స్థానాల్లో అంటే మొత్తం స్థానాల్లో 53 శాతం, ఒక్కో స్థానంలో, ప్రధాన పార్టీ లకు చెందిన ముగ్గురు క్రిమినల్ రికార్డు ఉన్నవారు ఉన్నారు. ఈ ముగ్గురిలో ఎవరు బెటర్ అని చూసుకుని ఓటర్లు ఓటు వేయాల్సిన పరిస్థితి వచ్చింది. అయితే ఓటర్లు ఎటు మొగ్గు చూపారో, ఈనెల 4 తేలనున్నది.

పది ఫెయిల్ ఎంపీలు!

నిజానికి ఈ అభ్యర్థుల్లో పది ఫెయిల్, పది పాస్ వాళ్ళు కూడ సగానికి పైగానే ఉన్నారు. ఇలాంటి మెజారిటీ అభ్యర్థులే మన ఎంపీలు కానున్నారు. ఇలాంటి వారే దశబ్దాలుగా మన ప్రజాప్రతినిధులు గా ఉన్నారు. దేశంలో ప్రధాన పదవుల్లో ఉన్న వారి చదువులే చెప్పుకున్నట్లు, పొలిటికల్ సైన్స్ లో డిగ్రీ, పీజీ లు నిజంగా చేసారో లేదో తెలియదు. వీరు రేపు ఎంపీ లు, కలిసి వస్తే మంత్రులు అవుతారు. మన దేశం లో అత్యున్నతమైన చదువులు చదివి ఐపిఎస్, ఐఏఎస్, ఐఆర్ఎస్, ఐఎఫ్ఎస్ లు చదివిన అధికారులు ఈ అస్తవ్యస్త, చదువులు చదివిన వారి కార్ డోర్లు తీసే పరిస్థితి వచ్చింది. దీనికి కారకులు ఎవరు? క్రిమినల్స్, పేదరికం అంటే తెలియని, గోల్డ్ స్పూన్ తో పుట్టిన, ధనవంతులు దేశంలో ఎంపీలు అయి కూర్చుంటున్నారు. సామాన్యులు ఎవరు ఆ స్థాయికి వెళ్లే అవకాశమే లేదు! రేపు ఏపార్టీ అధికారంలోకి వచ్చినా, ధనవంతుల నుంచి క్రిమినల్స్ నుంచి మాత్రం దేశం విముక్తి పొందే పరిస్థితి కనిపించడం లేదు. ధనవంతుల్లోను గుణవంతుల సంఖ్య 2 శాతం కన్నా ఎక్కువ లేదు, ఈవిషయం ను పక్కాగా సేకరించిన డాటా స్పష్టం చేస్తున్నది.

డబ్బుదే ప్రధాన భూమిక!

ఎన్నికల్లో డబ్బు ఇప్పుడు ప్రధాన భూమికను పోషిస్తున్నది, కాబట్టి, రాజకీయ పార్టీలే ధనవంతులకు, క్రిమినల్స్ కు టిక్కెట్లు ఇవ్వకూడదు! వారిని దూరం పెట్టాలి. అలా చేస్తే రైతులను తమ వాహనాలతో తొక్కించి, ఢీ కొట్టి చంపే కేంద్ర మంత్రి అజయ్ తేని లాంటి వారి నుంచి దేశంను కాపాడవచ్చు! అలాగే మన అంతర్ జాతీయ కుస్తీ బిడ్డలను లైంగికంగా వేధించిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ లాంటి చీడ పురుగులను దూరం పెట్టవచ్చు! అందుకే ఆలోచించాలి!బీజేపీ, కాంగ్రెస్, ఇతర రాజకీయ పార్టీ లు అభ్యర్థుల ఎంపిక పట్ల ఒక ఆలోచన చేయాలి!సమాజం కూడ ఇలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలి!ఇలాంటి అభ్యర్థులను తిరస్కరించడం ద్వారా, మనల్ని మనం, దేశంను కాపాడుకునే అవకాశం ఉంటుంది! బుద్ధి జీవులారా! బీ అలర్ట్!

'బాల్యం ఓ మధురం....జీవితానికి తీపి జ్ఞాపకం'

ప్రపంచవ్యాప్తంగా పరిశీలిస్తే బాల్యం అనేది "బతకడానికి కష్టపడుతున్న" ఒక జీవితంగా మారింది.ఆనందంగా ఉండాల్సిన బాల్యం బంధించబడి,బానిసలుగా మార్చబడి మధుర స్మృతులను కోల్పోయి జీవించడానికి కారణాలు ఎన్నో...ఎన్నెన్నో. బానిసలుగా బతకవలసిరావడం కంటే దురదృష్టం మరోటి ఉండదు.ఆనందంగా గడప వలసిన బాల్యం రకరకాల కారణాలతో బందీఖానలో బతుకీడుస్తున్న సంఘటనలు ప్రపంచ వ్యాప్తంగా చూస్తే ప్రతి నిముషం ఎక్కడో ఒక చోట సంఘటన జరుగుచూనే ఉంది. అంతర్జాతీయ కార్మిక సంస్థ లెక్కల ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 48 మిలియన్లకు పైగా అభాగ్య ప్రజలు మరియు 150 మిలియన్ల బాలకార్మికులు బానిసత్వంలో మగ్గుతున్నారని 2022లో జరిగిన సర్వేలో తేలింది. వీరిలో దాదాపు 25 మిలియన్లు శ్రమ దోపిడీకి, 16 మిలియన్లు బలవంతపు వివాహాలు,5 మిలియన్లు లైంగిక వేధింపులకు గురై శ్రమ దోపిడీకి గురైతు కష్టాలు అనుభ విస్తున్నారు.

ఒక వ్యక్తి భయం, హింస, బలవంతం, మోసం, బెదిరింపులు, అధికార దుర్వినియోగం లాంటి కారణాలకు లొంగి, మనిషిగా వారి శ్రమను గుర్తించక, వారి శ్రమను దోచుకోవడమే బానిసత్వంగా భావించవచ్చు. విశ్వవ్యాప్తంగా పరిశీలిస్తే బానిసత్వంలో బలవంతపు శ్రమ దోపిడి, వెట్టి చాకిరి, బాల కార్మికులు, లైంగిక వేధింపులకు లాంటివి ఎక్కువ దేశాల్లో కనిపిస్తాయి.మరికొన్ని దేశాల్లో పరిశీలిస్తే పిల్లలను బలవంతంగా సాయుధ పోరుకు వాడడం,మహిళలను అమ్ముకోవడం, బలవంతపు వివాహాలు, మానవ అక్రమ రవాణా లాంటివి కనిపిస్తాయి. ఆర్థిక పరిస్థితి బాగాలేక,కనీసం తినడానికి సరియైన ఆహారం లేక గత్యంతరం లేని పరిస్థితి కొందరిది,బలవంతపు బతుకులు మరికొందరివి.ప్రతి1000 మందిలో 5.4 మంది మరియు నలుగురు బాలబాలికల్లో ఒక్కరు బానిసత్వంలో బతుకుతున్నారని, బడుగు,బలహీన బాలికలు మరియు మహిళల్లో అధికులు పడుపు వృత్తిలోకి బలవంతంగా లాగబడి, మరొక దారిలేక ఆ వృత్తిలో అయిష్టంగా కొనసాగుతున్నారని సర్వేలో వెల్లడయ్యాయి.

ప్రతి సంవత్సరం మార్పుకొరకు ఎన్నెన్నో పథకాలు,అవగాహన కార్యక్రమాలు చేపట్టినాకుడా ప్రతియేటా ఒక మిలియన్ పిల్లలు కార్మికులుగా మరియు బలవంతపు లైంగిక దోపిడి వలలో చిక్కుకుంటు తమ బంగారు భవిష్యత్ ను బంధించుకోక తప్పడం లేదు.ఇలాంటి సంఘటనలు తొలగించడం కొరకు, బానిసత్వమనే దురాచారం లేని సమాజాన్ని నిర్మించాలనే ప్రయత్నంలో భాగంగా 1995 నుండి ఐక్యరాజ్యసమితి, 'అంతర్జాతీయ బానిసత్వ నిర్మూలన దినం' జరుపుకోవడం కొరకు పిలుపు ఇచ్చింది.అప్పటి నుండి వివిధ దేశాల్లో ప్రత్యేక కార్యక్రమాలు మరియు సదస్సులు ఏర్పాటు చేస్తూ,అలాంటి వారికి చేయుతనిస్తు కొంతవరకు మార్పు తీసుక రాగలిగాము. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రజలలో అత్యధికంగా భారతీయులు బానిసత్వంలో ఉండడం విచారకరం. విశాలభారత దేశములో వ్యవసాయం ప్రధాన వృత్తి కావడం,పేదరికం ఎక్కువగా ఉండడం,చదువులో వెనుకబడడం లాంటి మరెన్నో కారణాలతో భారతదేశ జనాభాలో 1.4 శాతం ప్రజలు బానిసత్వాన్ని అనుభవిస్తున్నారు.

ఆసియా దేశాల్లోని చైనాలో 3.3 మిలియన్లు పాకిస్తాన్లో 2.1 మిలియన్లు, బంగ్లాదేశ్లో 1.5 మిలియన్లు, ఉజ్బెకిస్తాన్లో 1.2 మిలియన్లు మరియు ఉత్తర కొరియాలో 1.1 మిలియన్లు బానిసత్వంలో తమ జీవితాల్ని గడుపుచున్నారు. ప్రపంచములో ఉన్న బానిసత్వ జీవుల్లో 58 శాతం ఆసియా దేశాలైన భారత్, చైనా, పాకిస్తాన్, బంగ్లాదేశ్ మరియు ఉజ్బెకిస్తాన్ దేశాల్లో ఉన్నారు. మన దేశములో చూస్తే గృహనిర్మాణ రంగం, వెట్టి చాకిరి, బలవంతపు పెళ్ళి, బాలకార్మికులు, వ్యవసాయ కూలీలు, మత్స్య పరిశ్రమ,దినసరి కూలీ, ఇటుక బట్టీలు, బలవంతపు భిక్షాటన, బలవంతపు పడుపు వృత్తి లాంటివాటిలో ఎక్కువమంది ఉన్నట్లు గుర్తించబడినవి. ప్రతి 1000మంది భారతీయుల్లో 6.1 మంది బానిసత్వంలో ఉండగా, మొదటి స్థానంలో ఉత్తర కొరియాలో ప్రతి 1000 మందికి 104.6 అతి తక్కువగా జపాన్లో 0.3 మంది బానిసలుగా బతుకుతున్నారు. 167 దేశాల్లో భారతదేశం 53వ స్థానంములో ఉన్నప్పటికీ అధిక బానిసలు (19 మిలియన్లు) గల దేశంగా ఇండియా అగ్రభాగాన ఉన్నది.ఎన్ని ప్రత్యామ్నాయ మార్గాలు చూపిన,ఆర్థికాభివృద్ధి కల్పించిన కుడా బానిసత్వాన్ని అనుకున్నస్తాయిలో తగ్గించలేక పోతున్నాము.

చిన్నారులను బడికి పంపకుండా పనిలో పెట్టడం, ఇటుక బట్టీల్లో కార్మికులుగా ఉండడం, గిరిజన బహుజన పేద పిల్లలు, నిరుపేద ప్రజలు, వికలాంగులు మరియు మానసిక రుగ్మతలు కలవారు బానిసత్వ స్థలలో సులభంగా చిక్కే అవకాశం ఉంటుంది. ప్రపంచ వ్యాప్తంగాశాస్త్రసాంకేతిక విప్లవం రాజ్యమేలుతున్న కాలంలో కూడా బానిసత్వంపెచ్చరిల్లి పోవడం భారతదేశం చేసుకున్న పాపంగా మారింది. బానిసత్వాన్ని మూడు ముఖ్య రూపాలుగా విభజించవచ్చు. వీటినే బలవంతపు శ్రమ దోపిడి, బాలకార్మికులు మరియు మానవ అక్రమ రవాణాగా వర్గీకరించారు. బలవంతపు శ్రమ దోపిడీలో వలస కార్మికులు, ఇంటి చాకిరి, వ్యవసాయ కూలీలు, వస్త్ర పరిశ్రమ కార్మికులు, వేశ్యా వృత్తి లాంటివి వస్తాయి. బాలకార్మిక వ్యవస్థలో తక్కువ డబ్బులతో అధిక శ్రమ దోపిడి, యాచక వృత్తిలోకి దించడం, మానవ అక్రమ రవాణా మొదలగునవి .

బానిసత్వంలో 150 బిలియన్ డాలర్ల వ్యాపారం జరుగుతుందని అంచనా ఇలాంటి భయంకర వ్యాపారాన్ని లేదా%జ%వ్యవహారాన్ని ప్రభుత్వాలు, పౌరసమాజం మరియు అంతర్జాతీయ సంస్థలు ఎంత ప్రయత్నించినా, నేరపూరిత అమానవీయ బానిసత్వ మహమ్మారిని అదుపు చేయలేక పోవడం కఠిన వాస్తవంగా కనిపిస్తున్నది. బానిసత్వ దురాచారం పట్ల విద్యాలయాల్లో వివిధ పోటీలు (కవితారచన, వ్యాసరచన, క్విజ్, ఉపన్యాస, డిబేట్లు వంటివి), కర పత్రాల పంపిణి, వీడియోలో చూపడం లాంటి అంశాలను చేపట్టి రేపటి పౌరులకు బానిసత్వం పట్ల అవగాహన కల్పించ వలసిన అవసరం ఎంతైనా ఉంది.

పత్రికలు, ప్రసార మాధ్యమాలు, సామాజిక మాధ్యమాలు, సదస్సులు, ప్రదర్శన శాలలు, ప్రముఖులచే అవగాహనలు ఏర్పాటు చేయడంతో బానిసత్వ దరాచారం నేరమనే భావనను కల్పించాలి. గృహ చాకిరి, వెట్టి చాకిరి, బాల కార్మికులను గుర్తించి విడుదల చేసే ప్రయత్నాలు మరియు యజమానులకు శిక్షలు పడేలా శ్రద్ధ వహించాలి. బానిసల సహాయంతో చేసే వ్యాపారాలను ప్రోత్సహించరాదు.మన దేశము లాంటి విశాల దేశములో నిర్మూలన కష్టమైన కూడా అవైపు ప్రయత్నించడం మంచిది.పెద్దల్లో అవగాహన పిల్లల్లో ఆలోచన కలుగచేస్తే తక్కువకాలములోనే బాల్యాన్ని భద్రంగా బందీ ఖాన నుండి బయటకు తీసుకురావచ్చు. కొత్తప్రభుత్వములో ప్రత్యేక శ్రద్ధ వహిస్తారని ఆశిద్దాం.

గడప రఘుపతిరావు
9963499282

నేటి రాజకీయం!

ఓట్ల పెట్టెలు మాట్లాడుతున్నాయి..
సంధిగ్ధం మబ్బులా వీడిపోతుంటే
తళతళలాడే సూర్యబింబం సుపరిపాలనై
మెల్లగా తెర మీదకు రాబోతుంది!
అధికారానికి దగ్గర దారంటూ
ఏం ఉండదని అర్థమైంది!
ప్రజా సంక్షేమం సమతౌల్య అభివృద్ధి
అవినీతి రాహిత్యంతో కూడిన నైతికత
ఇదే సుపరిపాలన సారాంశం..
దేహం కాదు దేశమే ముఖ్యమన్న
కామరాజు నాడారూ
తెల్లోడి గుండుకు నల్లోడి అవినీతికి
మొండిగా గుండె చూపిన ప్రకాశం
అట్టడుగు వర్గాల కోసం గాంధీనే
ధిక్కరించిన అంబేడ్కరూ
వీళ్ళే నేటి ఆధునిక రాజకీయానికి
ఆదర్శప్రాయులు..
ప్రజలు మేలుకున్నారు..
తాయిలాలు తాంబూలాలు లేని
హేతుబద్ధమైన న్యాయబద్ధమైన
పరిపాలనకే ఇప్పుడిక ఓట్లు..!!

భీమవరపు పురుషోత్తమ్
ఎస్‌బీఐ ఇన్నీస్‌పేట్ బ్రాంచ్, రాజమండ్రి
9949800253

మూసీనదిని పర్యాటక ఆర్థిక ఉపాధి కేంద్రంగా అభివృద్ధి చేయాలి

హైదరాబాద్ నగరం మధ్యలోంచి వెళ్ళే మూసీనది సుందరీకరణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కన్సల్టెంట్ల నుండి బిడ్లను సైతం ఆహ్వానిస్తుంది. మూసీ సుందరీకరణ నగర అభివృద్ధికి దోహదప డుతుందని సామాజిక ' ఆర్థిక వేత్తలు విశ్వసిస్తున్నారు. ఇందుకోసం మూసీ నది కారిడార్ వెంట రోడ్ కమ్ మెట్రో రైల్ నిర్మించాలని ప్రభుత్వ నిర్ణయించింది.దీని వల్ల ఈ ప్రాంత ప్రజలకు ప్రజా రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయి.

మూసీ నది పరీ వాహక ప్రాంత అభివృద్ధికి తాజాగాతెలంగాణ నూతన ప్రభుత్వం అడుగులు వేయడం వల్ల మూసీ నది పునరుజ్జీవన ప్రక్రియ ఊపందుకుంది. మూసీ పరిసరాలను లండన్ థీమ్స్ రివర్ ఫ్రంట్ తరహా అభివృద్ధి చేయాలని రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు సంకల్పించడం అభినంద నీయం.మూసీనది అభివృద్ధి సహజవనరుల 'మానవ వనరుల వికాసానికి దోహదపడే చర్యగా అభివర్ణించ వచ్చు. మూసీ నది పునర్జీవన ప్రక్రియలో ప్రభుత్వ ' పెట్టుబడులను ఆకర్షిం చేందుకు ప్రభుత్వం మూసీ అభివృద్ధి పాలనానిర్వహణకు స్వతంత్ర ప్రతిపత్తితో ప్రత్యేక పాలనా విభాగాన్ని ఏర్పాటు చేయాలి.

ప్రజా భాగస్వామ్యంతో మూసీ సుందరీకరణ జరగాలి. ఆదునిక డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి మూసీ నది సహజత్వాన్ని రక్షించాలి. మూసీ వెంబడి ప్రకృతి పర్యావరణ రక్షణ ఉద్యాన వనాలు 'ఆహ్లాదాన్ని ఇచ్చే పార్కులు పిల్లలకు ప్రత్యేకంగా జల క్రీడలు' ఆట ప్రదేశాలు' పౌరులకు రిక్రియేషన్ కేంద్రాలు 'వాకింగ్ జాగింగ్' సైక్లింగ్' ట్రాక్స్ ' బోటింగ్ సౌకర్యం మెట్రోలో 25 కిలోమీటర్ల వరకు భూమార్గం నిర్మాణం 'ఆహ్లాదాన్ని వినోదాన్ని అందించే కేంద్రాలను 9 వేలకోట్ల రూ"ల అంచనాతో పనులు చేపట్టనుంది. మూసీ పరిసర ప్రాంతాల్లో వ్యాపార 'వాణిజ్య కేంద్రాలుఏర్పడుతాయి. ప్రత్యక్ష' పరోక్ష 'ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయి.యువత పనుల్లో నిమగ్నం కావడం వల్ల హింసాత్మక కార్యక్రమాలు తగ్గుతాయి. శాంతి యుత వాతవరణం నెలకొంటుంది. షాపింగ్ మాల్స్' హోటల్స్ రెస్టారెంట్స్ 'వ్యాపార' వాణిజ్య కేంద్రాలు ఏర్పడతాయి. ఉద్యమిత్వ నైపుణ్యాలు మెరుగు పడతాయి. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు పారిశ్రామిక అభివృద్ధికి పాటుపడం వల్ల నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయి.

మూసి వెంట రహదారిని అభివృద్ధి పరచడం.మెట్రోతో పాటు నదీ గర్భంలో ఎల్లవేళలా నీరు ఉండేలా చేసి బోట్ ప్రయాణాన్ని నగరవాసులకు అందుబాటు లోకి తీసుకురావాలనే ప్రణాళికల రూపకల్పన జరగడం శుభ సూచకం. కృష్ణ' గోదావరి జలాలను జంట జలాశయాలకు తరలించి అక్కడి నుంచి మూసీ లోకి నీటిని వదిలి శుభ్రం చేస్తారు. పర్యాటక, బోటింగ్ తో పాటు రావణాను ప్రోత్సాహిస్తారు.ఒక ఒడ్డు నుంచి మరో ఒడ్డుకు బోటులో రాకపోకలు సాగించవచ్చు. మూసీ వెంబడి మూసీకి ఆనుకొని ఉన్న చారిత్రిక ప్రదేశాలను చార్మినార్' తారామతి' బారదారి మొన్నగు చారిత్రిక సాంస్కృతిక వారసత్వ ప్రదేశాలను కలుపుతూ పర్యటక వలయాన్ని రూపొందిస్తే పర్యాటకులను ఆకర్షించే అవకాశం వుంటుంది.

అక్రమ నిర్మాణాలతో కుంచించుకు పోయి మూసీ మురుగు కాలువగా మారింది. మూసిలో పడేసే వ్యర్థాలతో అధిక శాతం విషపూరిత రసాయనాలు వుండడం వల్ల వీటిని శుద్ధి చేయడం పెద్ద సవాల్ గా పరిణమించింది. కాల కుట విషంలా మారిన మూసీ నదిని సమూలంగా ప్రక్షాళన చేయాలి. విషపూరిత పారిశ్రామిక వ్యర్థాలు కలపకుండా కఠిన చట్టాలు అమలు చేయాలి. అధునాతన "సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్స్" ఏర్పాటు చేయాలి. అభివృధి చెందిన దేశాలు వాడుతున్న పరిజ్ఞానాన్ని పరిశీలించాలి. మూసీ నది కాలుష్యంతో జల జీవాలు అంతరించి పోయాయి. పశు సంపద క్రమేపీ కనుమరు గవుతుంది .మూసి నది నీళ్లు తాగిన పశువులకు సూడి నిలువక వట్టి పోతున్నాయి. పశువులను సాకలేక పాడి రైతులు దళారులకు తక్కువ ధరకు అమ్ముకుంటున్నారు. మూసీ దోమలకు నిలయంగా మారి కాలుష్యం పెరిగి ప్రజా రోగ్యం దెబ్బతింటుంది. బిల్డింగ్ నిర్మాణాల వ్యర్థ పదార్థాలను మూసీలో వదలడం వల్ల నీరు ప్రవహించకుండా అడ్డుకుంటుంది.

రాజకీయాలకు అతీతంగా మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. ఆక్రమణలు తొలిగించి సహజ ప్రవాహ మార్గాన్ని పునరు ద్ధరించాలి. మూసీ అభివృద్ధిలో బాగంగా మూసీ నదికి ఆనుకొని ఉన్న చారిత్రిక ప్రదేశాలను దేవాలయాలు దెబ్బతినకుండా చూడాలి. మూసీ నదిలోకి మురుగు నీరు రాకుండా ప్రత్యేక కాలువ నిర్మాణం జరగాలి. శుద్ధ జలం పారే విధంగా నిర్మాణాలు చేపట్టాలి. మూసీ ఎగువ ప్రాంతాల నుండి మంచి నీరు మూసిలోకి వచ్చేట్లు అనుసంధాన ప్రాజెక్టుపై దృష్టి పెట్టాలి. మూసీ అభివృద్ధిలో వృక్ష జాతులు 'జీవ వైవిధ్యానికి నష్టం కలుగ కుండ ప్రాజెక్టులు రూపొందించాలి.ఆరోగ్యానికి హాని కలిగించే విష రసాయ నాలు తగ్గించాలి. ప్రభుత్వం మూసీ ప్రక్షాళనకు యుద్ధ ప్రాతిపదికన నడుం బిగిస్తేనే రాబోయే తరాలకు మేలు చేసిన వారమౌతాం. మూసీ నదీ పరివాహక ప్రాంతంలో నివాసం వుండే నివాసితులు ' అసోసియేషన్స్ ను మూసీ ప్రక్షాళనలో భాగస్వాములను చేయాలి. ప్రభుత్వం సమగ్ర పట్టణ ప్రణాళికల రూపకల్పనతో మూసీనదినిహైదరాబాద్ ప్రజలకు మంచి నీటిని అందించే నదిగా తీర్చిదిద్దాలి.

నేదునూరి కనకయ్య
రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ ఎకానమిక్ ఫోరమ్
9440245771

వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

బిజెఎంసి కమిషనర్ బి.శరత్ చంద్ర

రాజేంద్రనగర్, జూన్ 3(జనం సాక్షి)

వర్షాకాలం నేపథ్యంలో బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో క్రింది స్థాయి అధికారులు సిబ్బంది ఎప్పటి కప్పుడు అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ బి.శర చంద్ర పేర్కొన్నారు. సోమవారం బిజెఎసి కార్యాలయంలో సంబంధిత వార్డు అధికారులు బిల్ కలెక్టర్లు, జవాన్లతో సిబ్బందితో కలిసి అత్యవసర సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రానున్న రెండు రోజులతో పాటు వర్షాకాలంలో కార్పొరేషన్ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు నాళాలు, వాగులు, వంకలు ,రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా నాళాలు కాలువలో పేరుకుపోయిన వివిధ ప్లాస్టిక్ పదార్థాలను తొలగించే విధంగా ప్రతి ఒక్కరూ చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా రోడ్లపై మీరు నిలవకుండా ప్రతిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ వేణుగోపాల్ రెడ్డి, డిప్యూటీ ఈవో యాదయ్య, ఎఈవి. రాజ్ కుమార్, ఆర్వో మంజులత, ఎస్పై నరేష్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కౌంటింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ పూర్తి

అబ్జర్వర్ల సమక్షంలో కౌంటింగ్ సిబ్బంది సెకండ్ ర్యాండమైజేషన్

హైదరాబాద్, జూన్ 3 (జనం సాక్షి):

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా సోమవారం కౌంటింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. సోమవారం జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ నేతృత్వంలో జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలు అనుసరిస్తూ కౌంటింగ్ సిబ్బంది సెకండ్ ర్యాండమైజేషన్ ప్రక్రియను ఎన్నికల కమిషను నిమించిన అబ్జర్వర్ల సమక్షంలో నిర్వహించారు. జిల్లాలోని హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాలు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో పోలైన ఓట్లతో పాటు పోస్టల్ బ్యాలెట్ ఓట్లను జూన్ 4వ తేదీన లెక్కించనున్నారు. ఆ మేరకు కౌంటింగ్ సిబ్బంది (కౌంటింగ్ సూపర్ వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్‌లు, మైక్రో అబ్జర్వర్లను) సెకండ్ ర్యాండమైజేషన్ ద్వారా ఆయా అసెంబ్లీ సెగ్మెంట్లకు కేటాయించారు. పారదర్శకంగాఈ ప్రక్రియ మొత్తాన్ని అబ్జర్వర్ల సమక్షంలో ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. మంగళవారం ఎర్లీ మార్నింగ్ (జూన్ 4న) మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పరిశీలకులు నిర్వహిస్తారు ఈ పాక్రియా ద్వారా కౌంటింగ్ సిబ్బందిని టేబుల్‌కు కేటాయిస్తారని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి, సికింద్రాబాద్ రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, సిఈఓ మధుకర్ నాయక్, ఎన్నికల కమిషన్ ఆయా నియోజక వర్గాలకు నియమించిన పరిశీలకుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. సికింద్రాబాద్–డాక్టర్ సరోజ్ కుమార్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గం– వై కె జోషి, నాంపల్లి– మాందార్ శ్రీకాంత్ వైద్య, చార్మినార్ –శ్రీమతి పి.ఐ. శ్రీవిద్య, అంబర్ పేట్– జితేష్ శ్రీ మాల్వియా, ముషీరాబాద్– కీర్తి ప్రకాష్ భారతి, మలక్ పేట్– నిమల్ చంద్ హల్దార్, యాకత్ పుర– ఆదిల్ ఖాన్, బహదూర్ పుర– భూపేందర్ కుమార్, సికింద్రాబాద్ కంటోన్మెంట్– దిలీప్ ద్యానదేవ్ జాగ్దల్, కార్వాన్ – తుషార్ కాంతి బిస్వాస్, చాంద్రాయణగుట్ట– రాంజీ లాల్, సనత్ నగర్– శివకుమార్ గుప్తా, గోషామహల్– జగదీప్ దాండ, ఖైరతాబాద్ మరియు జూబ్లీహిల్స్ శ్రీమతి ఎం జే.రూపా, జిల్లా ఎన్నికల అడిషనల్ కమిషనర్ అలివేలు మంగతాయారు, తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తు బిఆర్ఎస్ పార్టీదే

- స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ సత్తా చాటుదాం
- ఎమ్మెల్సీ ఎన్నికలలో విజయం సాధించాం
- జిల్లా పార్టీ సమావేశంలో జిల్లా అధ్యక్షులు మంచి రెడ్డి కిషన్ రెడ్డి

శంషాబాద్, జూన్ 3 (జనం సాక్షి)



తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు భాగంగా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లాకు సంబంధించిన ఎమ్మెల్యేలలు బిఆర్ఎస్ నాయకులతో కలిసి మిఠాయిలు తినిపించారు. ఎమ్మెల్యేలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అనుసరించవలసిన రాజకీయ వ్యూహాలను సంబంధిత ఎమ్మెల్యేలతో అధ్యక్షులు చర్చించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలను మోసపూరితమైన వాగ్దానాలు చేసి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. గ్యారెంటీలు అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు రక్షణగా ఉండవలసిన అవసరం ఉందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ తన సత్తా చాటి మరోసారి ప్రభుత్వ ఏర్పాటుక సన్నద్ధం కావాలన్నారు. మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఓడించి బిఆర్ఎస్ ఎమ్మెల్సీగా ఘనవిజయం సాధించిందన్నారు. ప్రజలు నేడు బిఆర్ఎస్ పార్టీని కోరుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు చేసిన ఆరోగ్యారెంటీలను అమలు పరిచే విధంగా పోరాటాలు చేయవలసిన అవసరం ఉందన్నారు. ప్రతిపక్ష పాత్ర చురుగ్గా పోషించాలన్నారు.తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ పార్టీ వైపు చూస్తున్నారు. రైతు భరోసా 15 వేల రూపాయలు, మహాలక్ష్మి పథకం ప్రతి మహిళకు 2500 రూపాయలు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి 200 యూనిట్లు విద్యుత్ ప్రతి ఇంటికి ఉచితం, ఇందిరమ్మ ఇండ్లు, ఇల్లు లేని వారికి ఇంటి స్థలం ,ఐదు లక్షల రూపాయలు, ఉద్యమకారులకు 250 చతురపు గజాల ఇంటి స్థలం, యువ వికాసం విద్య భరోసా కార్డు కింద విద్యార్థులకు ఐదు లక్షల పరిమితితో విద్యా భరోసా కార్డు, చేయూత పించిన్దారులకు 4000 రూపాయలు, ఆరోగ్యశ్రీ కింద పది లక్షల రూపాయల ఇన్సూరెన్స్ సహాయం ప్రభుత్వం అందిస్తాం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన వాగ్దానలను ప్రజలకు మరోసారి గుర్తు చేయాలన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి గ్యారెంటీలను అమలు చేసే విధంగా బిఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష పాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఎమ్మెల్యే కాలే యాదయ్య, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, జైపాల్ యాదవ్, మున్సిపల్ చైర్మెన్ సుష్మా రెడ్డి, వైస్ చైర్మన్ గోపాల్ యాదవ్, మండల ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్, జడ్పిటిసి నిరటి తన్విరాజు, సొసైటీ చైర్మెన్ బుర్కుంట సతీష్, దవణాకర్ గౌడ్, శ్రవణ్ గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ నాయకులు నిరటి రాజు, మోహన్ రావు, శ్రీకాంత్ గౌడ్, దీపా మల్లేష్, చంద్రశేఖర్, నిరటి శేఖర్, అశోక్, కృష్ణ ప్రసాద్, విష్ణు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

- జిల్లా పరిధిలో 13 ప్రాంతాల్లో 16 కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశాం
- జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

హైదరాబాద్, జూన్ 03 (జనం సాక్షి):

హైదరాబాద్ జిల్లాలో హైదరాబాద్, సికింద్రాబాద్ లోక్ సభ స్థానాలతో పాటు కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానం ఉప ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ తెలిపారు. సోమవారం జూబ్లీహిల్స్ ఖైరతాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్‌లలో కౌంటింగ్ ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లోని కమలానెహ్రూ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో, చార్మినార్ అసెంబ్లీ సెగ్మెంట్ ఓట్ల లెక్కింపు కేంద్రంలో, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి ఉస్మానియా యూనివర్సిటీ సెంటర్ ప్రో.రాం రెడ్డి ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ లో ఏర్పాటు చేసిన సికింద్రాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్ ఓట్ల లెక్కింపు కేంద్రంలో జరుగనుందని తెలిపారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ బై ఎలక్షన్ కు సంబంధించి సికింద్రాబాద్ లోని సిఎస్ఐఐటి, వెస్లీ కాలేజ్‌లో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రంలో జరుగుతుంది. రేపు ఉదయం 8 గంటలకు 3 కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుందని, మిగిలిన 12 కౌంటింగ్ కేంద్రాల్లో ఉదయం 8.00కి ఈవీఎం ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుందని తెలిపారు. కౌంటింగ్ కోసం 12 వందల మంది సిబ్బంది విధుల్లో పాల్గొంటున్నారని అన్నారు. హైదరాబాద్ జిల్లాలో 13 లోకేషన్లలో ఓట్ల లెక్కింపుకు జూబ్లీహిల్స్ అసెంబ్లీ సెగ్మెంట్లో 20 టేబుల్స్, మిగతా అసెంబ్లీ సెగ్మెంట్లలో 14 టేబుల్స్ చొప్పున కౌంటింగ్ కు ఏర్పాట్లు

పూర్తి చేశామని, ఓట్ల లెక్కింపు యాకత్ పుర అసెంబ్లీ సెగ్మెంట్ లో అత్యధికంగా 24 రౌండ్లు, చార్మినార్ అసెంబ్లీ సెగ్మెంట్లో అత్యల్పంగా 15 రౌండ్లలో కౌంటింగ్ జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి వెంట సికింద్రాబాద్ పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, హైదరాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఖైరతాబాద్ ఏఆర్ఓ, హేమంత్ బొడ్కే సహదేవరావు, జూబిలీ హిల్స్ డిసి ప్రశాంతి, జూబిలీ హిల్స్ అసెంబ్లీ ఏఆర్ఓ దశరథ్ సింగ్, డిప్యూటీ కలెక్టర్ విజయ లక్ష్మి, యూసఫ్ గూడ డిప్యూటీ కమిషనర్ సేవాసింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రస్తుతం ప్రత్యామ్నాయ పనులు చేస్తున్నాం

- కోడ్ ముగియగానే శాశ్వత పనులు చేపడతాం
- చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

కాప్రా, జూన్ 3 (జనం సాక్షి)

చర్లపల్లి డివిజన్ పరిధిలోని డిసి కాలనీలో సోమవారం కార్పొరేటర్ శ్రీదేవి, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పరిశీలించారు. నూతనంగా ఏర్పడిన కాలనీ అవ్వడంతో స్థానికులే వారి సొంత నిధులతో చిన్న పైప్ లైన్ అమర్చుకున్నారు. ఎగువ ప్రాంతంలో ఉన్న కాలనీల నుంచి వచ్చే ప్రవాహం పెరడగడంతో తరచూ సమస్యలు వస్తున్నాయని గుర్తించారు. ఇటీవల కురిసిన వర్షానికి డ్రైనేజీ పొగి స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారని విషయం తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ అధికారులతో కలిసి కాలనీలో పర్యటించారు కాలనీ అవసరాలను దృష్టిలో పెట్టుకుని పెద్ద పైప్ లైన్ అమర్చాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఎలక్షన్ కోడ్ ఉన్నందున ప్రత్యామ్నాయ పనులు చేపడుతున్నాం, కోడ్ ముగియగానే యుద్ధ ప్రాతిపదికన శాశ్వత పరిష్కార పనులు చేపడతామన్నారు. సహకరించాలని కాలనీ బస్సులను కోరారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ ఏఈ. సందీప్, సైట్ ఇంజనీర్ ప్రశాంత్, యుజిడి భరత్, డివిజన్ నాయకులు ప్రభు గౌడ్, కాలనీ వాసులు ఉమామహేశ్వర్, వెంకట్ రెడ్డి, అంబదాస్, కుమార్, అలివేలు, సరస్వతి, రత్నమ్మ, శ్రీలత, రాములు, లక్ష్మి నగర్, శ్రీనివాస్ రెడ్డి, నర్సింహా రెడ్డి, అబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పుట్టింది తెలంగాణ కోసమే

మాజీ మంత్రులు వి. శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ కోసం పుట్టిన పార్టీ అని, తెలంగాణ ప్రజలకు రక్షణ కవచంగా పార్టీ ఎల్లప్పుడూ ఉంటుందని మహబూబ్ నగర్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి , మాజీ మంత్రి బి శ్రీనివాస్ గౌడ్‌లు అన్నారు.. 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ వాటిని ఎందుకు అమలు చేయడం లేదో గ్రామాలకి వస్తే కాంగ్రెస్ నేతలని నిలదీయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇంత తక్కువ కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటుందని, ప్రజలు బీఆర్ఎస్ పాలన ఎప్పుడు వస్తుంధా అని ఎదురుచూస్తున్న పరిస్థితి తెలంగాణలో ఏర్పడిందన్నారు. తెలంగాణాలో ఎప్పుడు ఎన్నికలు జరిగిన బీఆర్ఎస్ మళ్లి అధికారంలోకి వస్తుందనీ, కష్ట కాలంలో పార్టీకి అండగా ఉన్న వారికి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఎన్ని కష్టాలు వచ్చిన పార్టీకి అండగా ఉన్న నాయకులకు, కార్యకర్తలకు వాటితోపాటు మేము సైతం అండగా ఉంటామన్నారు. ప్రతిపక్షాలు ఇబ్బందులు పెట్టిన భయపడే ప్రసక్తి లేదని న్యాయపరంగా వాటిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని పార్టీ శ్రేణులకు వారు పిలుపునిచ్చారు. మొన్నటి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు కెసిఆర్ పార్టీ పాలన కావాలని ప్రజలు కోరుకున్నట్లు స్పష్టం చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్,జడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ నర్సింహులు, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, మహబూబ్ నగర్ ఎంపీపీ బాలరాజు, మహబూబ్ నగర్ ఎంపీపీ సుధాశ్రీ, మహబూబ్ నగర్ పట్టణ అధ్యక్షులు శివరాజ్, మహబూబ్ నగర్ మండల్ అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, హన్వాడ మండల్ అధ్యక్షులు కరుణాకర్ గౌడ్, డీసీసీబీ వైస్ చైర్మన్ వెంకటయ్య, సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, గణేష్ శ్రీనివాస్ రెడ్డి, నవకాంత్, గోపాల్ యాదవ్, గిరిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కౌంటింగ్ సెంటర్‌ను పరిశీలించిన రిటర్నింగ్ అధికారి

చేవెళ్ల, జూన్ 03 (జనం సాక్షి)

చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు కేంద్రమైన చేవెళ్ళ మండలం గొల్లపల్లి గ్రామంలోని బండారి శ్రీనివాస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలోని కౌంటింగ్ కేంద్రాన్ని సోమవారం ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేందర్ కుమార్ కటారియా, కౌంటింగ్ పరిశీలకులు మృణాళిని సావంత్, వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డిలతో కలిసి రిటర్నింగ్ అధికారి శశాంక పరిశీలించారు. చేవెళ్ళ పార్లమెంటు నియోజక వర్గంలోని మహేశ్వరం, రాజేందర్ నగర్, చేవెళ్ళ, శేరిలింగంపల్లి, పరిగి, వికారాబాద్, తాండూర్ అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా కౌంటింగ్ కోసం చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు కోసం ఏర్పాటు చేసిన కౌంటింగ్ హాల్‌ను సందర్శించారు. ఆయా కౌంటింగ్ హాళ్లలో టేబుళ్లు, బారికేడ్లు, సిసి కెమెరాలు, స్ట్రాంగ్ రూంల వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా ఓట్ల లెక్కింపు పక్కాగా జరిగేలా పర్యవేక్షణ జరపాలని రిటర్నింగ్ అధికారి సహాయ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. నిర్ణీత సమయానికి ఓట్ల లెక్కింపు ప్రారంభించేందుకు వీలుగా సన్నద్ధమై ఉండాలన్నారు. ప్రతి కౌంటింగ్ టేబుల్ వద్ద నియోజకవర్గ వివరాలను తెలిపే ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని, ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపును చేపట్టి సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ఎటువంటి పొరపాట్లకు జరగకుండా నిబంధనలను తప్పకుండా పాటించాలని, పోస్టల్ బ్యాలెట్ ఓటు తిరస్కరణకు గురైతే అందుకు గల కారణాలను అభ్యర్థులు, వారి ఏజెంట్లకు స్పష్టంగా తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ఈవీఎంల ఓట్లను ఒక్కో రౌండ్ వారీగా జాగ్రత్తగా లెక్కిస్తూ, ప్రతి రౌండ్ కు ఏజెంట్ల సంతకాలు తీసుకోవాలని అన్నారు. ఓట్ల లెక్కింపు సమయంలో ఈవీఎంలలో ఏదైనా సాంకేతిక సమస్య తలెత్తితే సంబంధిత నిపుణులు వచ్చి సరిచేస్తారని, కౌంటింగ్ ప్రక్రియను యధాతథంగా కొనసాగించాలని తెలిపారు. కౌంటింగ్ విధుల్లో పాల్గొనే సిబ్బందితో పాటు, ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో వివిధ కార్యకలాపాల నిర్వహణ కోసం నియమించబడిన వారికి పాసులు అందించాలని, పాసు కలిగి ఉన్న వారినే కౌంటింగ్ సెంటర్ లోనికి అనుమతించాలని సూచించారు. అన్ని సదుపాయాలు ఉండేలా ఏర్పాట్లను సరి చేసుకోవాలని, ఎలాంటి గందరగోళానికి తావు లేకుండా నిబంధనలను పాటిస్తూ, పారదర్శకంగా విధులు నిర్వర్తిస్తూ కౌంటింగ్ ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని సూచించారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, అవసరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని అన్నారు. ఈ పరిశీలనలో రిటర్నింగ్ అధికారి వెంట అదనపు ప్రతిమ సింగ్, చేవెళ్ళ డిసిపి శ్రీనివాస్, అసెంబ్లీ నియోజకవర్గాల సహాయ రిటర్నింగ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో జండా ఆవిష్కరణ

హరీష్ రావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు

కాప్రా, జూన్ 3 (జనం సాక్షి)

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం సోమవారం డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్‌లోని రౌండ్ బిల్డింగ్ దగ్గర ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పార్టీ జెండా ఎగురవేశారు. తెలంగాణ అమరవీరులను స్మరించుకొని నివాళులర్పించారు. అనంతరం మాజీ మంత్రి హరీష్ రావు పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. పార్టీ కార్యాలయంలో హరీష్ రావును స్వయంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌బి కాలనీ కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, జి శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు కాసం మైపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పెద్దాపురం కుమారస్వామి, బేతాళ బాలరాజు, షేర్ మణెమ్మ, శిరీష రెడ్డి, లక్ష్మి నారాయణ, సింగారపు మనమ్మ, మురళి పంతులు, రహీమ్, గుమ్మడి రాజయ్య, సింగారపు రాజు, మాట్లగిరి, రాజిరెడ్డి, పిట్టల రాజు, శివదేవ చారి, దేవి రాజు, సత్యనారాయణ, రామ్ భద్రయ్య, భాస్కర్, సత్యనారాయణ గౌడ్, గడ్డం శీను, మొగులయ్య, పంతులు నరసింహ, సకినాల రవి, పెద్దాపురం కుమార్, గోవర్ధన చారి, ఎంపీ దాసు, హరినాథ్ రెడ్డి, సాంబశివరెడ్డి, సరిత, కవిత, మౌనిక, ప్రమోదు, రేణుక, గణపతి రెడ్డి, బి శ్రీనివాస్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జనరిక్ మందులను సద్వినియోగం చేసుకోవాలి

కీసర/కాప్రా, జూన్ 03 (జనం సాక్షి)

చౌక ధరలకు లభించే జనరిక్ మందులపై ప్రజలకు అవగాహన లేకపోవడంతో బ్రాండెడ్ పేరిట మెడికల్ షాపుల నిర్వాహకులు రోగులను బాదేస్తున్నారని జెనియా హాస్పిటల్ సీఈఓ కె.ఎన్.ప్రసాద్, డాక్టర్ ఆర్ కృష్ణ రావులు అన్నారు. అయ్యప్ప స్వామి గుడి ఎదురుగా శ్రీ శివ మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్, ప్రొపోర్టర్ సామాజిక కార్యకర్త, ఎం.సాంబశివరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెడికల్ షాప్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మెడికల్ దుకాణాల్లో విధిగా మందుల ధరల సూచించే పట్టికను ఏర్పాటు చేయాల్సి ఉండగా, ఎక్కడా కనిపించడం లేదు అన్నారు. పేదలకు తక్కువ ధరలో జనరిక్ మందులను అందజేయడంలో శ్రీ శివ మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్ ముందుండాలని వారి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. జనరిక్ మెడికల్ షాప్ వివరాలు కోసం మరిన్ని వివరాల కోసం 9676410355 సంప్రదించాలని సాంబశివరావు కోరారు.

ఎన్నికల కౌంటింగ్‌కు పటిష్ట పోలీసు బందోబస్తు

జిల్లా ఎస్పీ హర్షవర్ధన్

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

ఎన్నికల కౌంటింగ్ నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని చర్యలు చేపట్టామని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ తెలిపారు. కౌంటింగ్‌లో విధులు నిర్వహించేందుకు వచ్చిన పోలీసు అధికారులకు రాజబహదూర్ రెడ్డి కన్వెన్షన్ హాల్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పలు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఇన్సిడెంట్ ఫ్రీగా లోక్ సభ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ జరగాలని, అందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది కృషి చాల ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, ఏఆర్ అదనపు ఎస్పి సురేష్ కుమార్, మహబూబ్ నగర్ టౌన్ డిఎస్పి వెంకటేశ్వర్లు డిసిఆర్బి డీఎస్పీ రమణారెడ్డి, నారాయణపేట డిఎస్పి లింగయ్య, డిటిసి డిఎస్పి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

మాన్సూన్ టీంలు అప్రమత్తంగా ఉండాలి

రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి కమిషనర్ కె. రవికుమార్

రాజేంద్రనగర్, జూన్ 3 (జనం సాక్షి)

వాతావరణ శాఖ ఆదేశాలతో రాష్ట్రంలో రెండు రోజులతో పాటు ఈ వర్షాకాలంలో మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని దీనిపై జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని క్రింది స్థాయి అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ కె. రవికుమార్ పేర్కొన్నారు. సోమవారం రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయంలో కమీషనర్ మాట్లాడుతూ మాన్సూన్ టీంలు తమ పనిముట్లతో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని వర్షం దాటికి కాలువలు, నాళాలు, రోడ్లపై ఎక్కడ కూడా నీరు నిలవకుండా వాటి ప్రవాహానికి అడ్డంకి లేకుండా ఎప్పటికప్పుడు వాటిల్లో చెత్తను తొలగించి సాఫీగా వరద నీరు పోయేలా ఇది సాయి అధికారుల సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
04 జూన్ 2024

కౌంటింగ్ ప్రక్రియకు ఎర్పాట్లు పూర్తి

- 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు
- ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్
- కౌంటింగ్ సెంటర్ ను పరిశీలించిన కలెక్టర్

నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, జూన్ 3(జనంసాక్షి):

నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు కేంద్రమైన నెల్లికొండ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని కలెక్టర్ ఉదయ్ కుమార్ కౌంటింగ్ ప్రక్రియ ఏర్పాటును పరిశీలించారు. సోమవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్, మాట్లాడుతూ పార్లమెంటు నియోజకవర్గంలోని నాగర్ కర్నూల్, అచ్చంపేట, గద్వాల, వనపర్తి అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించి 16 టేబుళ్లు, అలంపూర్, కల్వకుర్తి, కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి 14 టేబుళ్ల చొప్పున ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా కౌంటింగ్ కోసం చేసిన ఏర్పాట్లను నిశితంగా పరిశీలన జరిపారు. పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు కోసం ఏర్పాటు చేసిన కౌంటింగ్ హాల్ ను సందర్శించారు. ఆయా కౌంటింగ్ హాళ్లలో టేబుళ్లు, బారికేడ్లు, సిసి కెమెరాలు, స్ట్రాంగ్ రూంల వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా ఓట్ల లెక్కింపు పక్కాగా జరిగేలా పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ సహాయ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. నిర్ణీత సమయానికి ఓట్ల లెక్కింపు ప్రారంభించేందుకు వీలుగా అన్నివిధాలుగా సన్నద్ధమై ఉండాలన్నారు. ప్రతి కౌంటింగ్ టేబుల్ వద్ద నియోజకవర్గ వివరాలను తెలిపే ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని, ముందుగా పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ ప్రక్రియ ఉదయం 8:00 గంటలకు ప్రారంభమవుతుందని, ఈవీఎంల కౌంటింగ్ ప్రక్రియ ఉదయం 8:30 గంటలకు ప్రారంభమవుతుందన్నారు ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా నిబంధనలను తు.చ తప్పకుండా పాటించాలని, పోస్టల్ బ్యాలెట్ ఓటు తిరస్కరణకు గురైతే అందుకు గల కారణాలను అభ్యర్థులు, వారి ఏజెంట్లకు స్పష్టంగా తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ఈవీఎం ల ఓట్లను ఒక్కో రౌండ్ వారీగా జాగ్రత్తగా లెక్కిస్తూ, ప్రతి రౌండ్ కు ఏజెంట్ల సంతకాలు తీసుకోవాలని అన్నారు. ఓట్ల లెక్కింపు సమయంలో ఈవీఎంలలో ఏదైనా సాంకేతిక సమస్య తలెత్తితే సంబంధిత నిపుణులు వచ్చి సరిచేస్తారని, కౌంటింగ్ ప్రక్రియను యధాతథంగా కొనసాగించాలని తెలిపారు. కౌంటింగ్ విధుల్లో పాల్గొనే సిబ్బందితో పాటు, ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో వివిధ కార్యకలాపాల నిర్వహణ కోసం నియమించబడిన వారికి పాసులు అందించాలని, పాసు కలిగి ఉన్న వారినే కౌంటింగ్ సెంటర్ లోనికి అనుమతించాలని సూచించారు. అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా తుది ఏర్పాట్లను సరిచేసుకోవాలని, ఎలాంటి గందరగోళానికి తావులేకుండా పక్కాగా నిబంధనలను పాటిస్తూ, పారదర్శకంగా నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తూ కౌంటింగ్ ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని హితవు పలికారు. ఎలాంటి అపశ్రుతులు తావు లేకుండా కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, అవసరమైన పోలీస్ బందోబస్తు అన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

దేశానికి దిక్సూచి బిఆర్ఎస్సే

మాజీ ఎమ్మెల్యేలు

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

ఎప్పటికైనా దేశానికి బిఆర్ఎస్సే దిక్సూచి అవుతుందని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే ఎస్ ఆర్ రెడ్డి, మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా నారాయణపేట జిల్లా సింగారం చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దశాబ్ది వేడుకల ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాల స్వరాష్ట్ర కలను సాకారం చేసుకొని దశాబ్దం గడిచిన సందర్భమిది. ఆత్మగౌరవం కోసం పోరాడి గెలుచుకున్న తెలంగాణా ఒక చరిత్ర, తెలంగాణ మట్టి బిడ్డనైన మాకు గర్వంగా ఉందన్నారు. దశాబ్ది కాలంలో మనం భాషని, యాసని, రాతని గౌరవించు కున్నాము అంటే కేవలం తెలంగాణ వచ్చాకే సాధ్యం అయ్యిందన్నారు, దశాబ్ది కాలంలో సాహిత్యపరంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయ్యాకే మన ప్రాంత కవులకు గుర్తింపు వచ్చింది, వంద సంవత్సరాల అభివృద్ధి దశాబ్ది కాలంలోనే జరిగింది, రైతులు సంతోషంగా రాష్ట్రం వచ్చాకే ఉన్నారన్నారు. అనేక ఆవిష్కరణలు జరిగాయి, అవన్నీ కళ్ళముందే కనిపిస్తున్నాయి అదే స్ఫూర్తి, అదే సంకల్పం ఇకముందు ఉండాలని తెలంగాణ దేశానికి దిక్సూచిగా కొనసాగాలని అన్నారు. ప్రతి ఒక్కరికి తెలంగాణ దశాబ్ది ఉత్సవ శుభాకాంక్షలు తెలిపారు. .ఈ కార్యక్రమంలో జిల్లా, మండల ప్రజా ప్రతినిధులు, మండల, గ్రామ కమిటి మెంబర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జబ్బు కాదు డబ్బే ముఖ్యం..!

- ప్రియాంక హాస్పిటల్ లైసెన్స్‌ను రద్దు చేయాలి
- ఎర్రోళ్ల పద్మ కుటుంబానికి 10 లక్షలు నష్ట పరిహారం ఇవ్వాలి
- కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న డిమాండ్

నాగర్ కర్నూల్ టౌన్, జూన్ 3(జనంసాక్షి):

నాగర్ కర్నూల్ పట్టణంలో ప్రైవేటు ఆసుపత్రులు పేద ప్రజల జబ్బు ముఖ్యం కాదని డబ్బే ముఖ్యం అన్నట్లుగా చికిత్సలు చేస్తున్నారని, పేద ప్రజలు గర్భిణీ స్త్రీల జీవితాలతో చెలగాట మాడుకుంటున్న ప్రియాంక హాస్పిటల్ లైసెన్స్‌ను రద్దు చేయాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటికాశన్న డిమాండ్ చేశారు. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంతటి కాశన్న మాట్లాడుతూ ప్రియాంక హాస్పిటల్‌లో అవసరం ఉన్నా లేకున్నా ఆపరేషన్లు చేస్తున్నారని హాస్పిటల్‌లో వేలకు వేలు ఫీజు వసూలు చేస్తూ పేద ప్రజల నడ్డి విరుస్తున్నారని వెంటనే డాక్టర్ లైసెన్స్ రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా కేంద్రంలో మరికొన్ని హాస్పిటల్స్ రాఘవేందర్ హాస్పిటల్, సత్య సాయి హాస్పిటల్, గాయత్రి హాస్పిటల్, శివ నర్సింగ్ హోమ్ ఆసుపత్రిలలో డబ్బే ముఖ్యమని డాక్టర్లు ఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. ఆస్పత్రులలో డాక్టర్లు ఫీజు నియంత్రణ చేసే విధంగా చూడాలని అధికారులను కోరారు. పేద ప్రజల ఆసరా చేసుకొని అనవసరంగా టెస్టులు చేస్తూ ఆపరేషన్లు చేస్తున్నారని అన్నారు. ఆదివారం ప్రియాంక ఆసుపత్రిలో మరణించిన గర్భిణీ స్త్రీ ఎర్రోళ్ల పద్మ కుటుంబానికి 10 లక్షలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. చనిపోయిన తర్వాత ప్రభుత్వాసుపత్రికి తరలించడం దుర్మార్గమని అన్నారు. హాస్పిటల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయలని డిమాండ్ చేశారు. అధిక ఫీజులు వసూలు చేస్తారని ఎవరైనా అడగడానికి వెళితే వారిపై కేసులు పెడతామని హాస్పెటల్ యజమాన్యం బెదిరిస్తారని తెలిపారు. హాస్పిటల్లో కనీస వసతులు కూడా లేవని అన్నారు. జిల్లా వైద్యాధికారులు వెంటనే స్పందించి లైసెన్సు రద్దు చేసి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అనుమగల సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, హుస్సేన్ నాయక్, రాములు, కృష్ణ ,చంద్రయ్య, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల్లో బదిలీల గుబులు

- జిల్లా పరిధిలోనా..అంతర్ జిల్లాలా?
- 317 జీఓ బదిలీలకు అవకాశం దక్కేనా?
- జూన్ రెండో వారం నుంచి ట్రాన్స్ ఫర్ల ప్రక్రియకు శ్రీకారం

వనపర్తి టౌన్ జూన్ 03, (జనం సాక్షి):

ఈ నెల రెండో వారంలో అన్ని స్థాయిల అధికారులు ఉద్యోగుల బదిలీల ప్రక్రియ చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో ఉద్యోగుల్లో అలజడి ప్రారంభమైంది. కోరుకున్న చోటికి బదిలీ అవకాశం ఇస్తారా లేక జిల్లా అంతర్ జిల్లాలంటూ మెలిక పెడుతారా అన్న సందేహాల్లో ఉన్నారు. బదేళ్ళు దాటిన అందరు బదిలీపై ళ్ళాల్సి ఉంటుందనే నిబంధనలుంటే ఎలాంటి పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందన్న ఆదళనలు వ్యక్తం అవుతున్నాయి. ఈనెల6వ తేదీ వరకు ఉన్న ఎన్నికల కోడ్ ముగియగానే ట్రాన్స్ ఫర్ల ప్రక్రియకు శ్రీకారం చుట్టాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డి చీఫ్ సెక్రటరీ శాంతి కుమారిని ఆదేశించారు. ఈ క్రమంలో జిల్లాల్లో అన్ని శాఖల పరిధిలో కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు పనిచేస్తున్న అధికారులకు స్థానచలనం తప్పనిసరిగా మారింది. ఇప్పటికే చాలా మంది అధికారులు బదిలీల కోసం ఎదురు చూస్తున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో తాము కోరుకున్న చోటుకు వెళ్లేందుకు కొందరు ఇప్పటికే ప్రయత్నాలు మొదలు పెట్టినట్టు తెలుస్తోంది. అంతేగాక ఎన్నికల బదిలీల్లో భాగంగా ఇతర జిల్లాలకు వెళ్లిన వారంతా తిరిగి వచ్చేందుకు అవకాశాలు వెతుక్కుంటున్నట్టు చర్చ నడుస్తోంది. రెవెన్యూతోపాటు సాధారణ పరిపాలన, విద్య, వైద్యం, మున్సిపల్, పంచాయతీ, వ్యవసాయ, పశు , పౌరసరఫరాల శాఖలతోపాటు ఇతర అన్ని విభాగాల్లో పని చేస్తున్న అధికారులకు, ఉద్యోగులకు బదిలీలు ఉండనున్నాయి. వనపర్తి జిల్లాలోని కలెక్టరేట్లోని ఆయా సెక్షన్ల ఇన్చార్జీలు, ఆర్డీవో, ఆఫీసుల్లో సూపరింటెండెంట్ పోస్టుల్లో ఉన్న వారిని బదిలీ చేస్తారనే భయంతో ఉన్నారు.

317 జీఓ బదిలీలపై వెళ్లిన వారి పరిస్థితి..

317 జీఓ ప్రకారం ఇంటర్ జోన్ల ప్రాతిదికన సుదూర ప్రాంతాలకు వెళ్ళిన ఉద్యోగులకు ఈ బదిలీల్లో అవకాశం కల్పిస్తారనే భరోసా లేనందున మా పరిస్థితేమిటి అని అంటున్నారు. స్పౌస్ కేసులు పర్తించకుండా వేర్వేరు జిల్లాల్లో పని చేస్తున్న వారికి ఈ బదిలీలు ఊరట కలిగిస్తాయని భావిస్తున్నారు .బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో స్పెషల్ కేసుల కింద పరస్పర బదిలీలు, మరియు మెడికల్ గ్రౌండ్స్ కింద సంబంధిత శాఖల అధిపతుల ద్వారా పంపిన ప్రపోజల్స్ అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ అప్రూవల్ కొరకు సీఎంఓలో పెండింగ్ ఉన్నాయి .మరి వాటి వాటి విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనే చర్చ జరుగుతున్నది .ఏదేమైనా ఉద్యోగుల ట్రాన్స్ ఫర్ల విధానం ఏమిటో తెలిస్తే తప్ప అధాకారులకు, ఉద్యోగులకు కంటిమీద కునుకు లేని పరిస్థితులు తప్పవని ఉద్యోగ సంఘాల నాయకులు అంటున్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల నిధులు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ మను చౌదరి

కొండపాక, జూన్ 3(జనం సాక్షి):

అమ్మ ఆదర్శ పాఠశాలకు వచ్చే నిధులను సద్వినియోగం చేసుకోవడంతో పాటు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సిద్ధిపేట జిల్లా కలెక్టర్ మాను చౌదరి అధికారులు ఆదేశించారు. సోమవారం కొండపాక మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీల ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను పురోగతినీ సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి తనిఖీ చేయడం జరిగింది.ఆయా పాఠశాలల్లో మంజూరు అయిన విద్యుద్దీకరణ పనులు, మేజర్, మైనర్ రిపేర్ పనులు, టాయిలెట్స్ రిపేర్,బ్యాటరీ టాప్స్ రిపేర్, వాటర్ సంపూ పనులను తనిఖీ చేశారు. బాలికల పాఠశాలలో పాత పెంకుటి గదులను పరిశీలించి రేకులతో షీట్ లు వేసే అంశాన్ని పరిశీలించారు. అలాగే బాలుర పాఠశాలలో పెచ్చులు దుతున్న స్లాబ్‌లను చూసి వాటిని పూర్తిగా తొలగించాలని సూచించారు. ఇట్టి పనులను నాణ్యతతో చేయాలనీ అమ్మ కమిటీ ఏజెన్సీకీ ఏఈ, హెచ్ఎంలకు సూచించారు. విద్యా సంవత్సరం పునఃప్రారంభంరోజు వరకు అన్ని పనులను పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులో ఉంచాలను అధికారులను ఆదేశించారు. అలాగే అమ్మ కమిటీలు, గ్రామ సమైక్య సభ్యుల ఆధ్వర్యంలో కుదుతున్న విద్యార్థుల యూనిఫామ్‌లను రవీంద్రనగర్ కేంద్రంలో పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి, సీవో రామస్వామి, ఏఈ తిరుపతి రెడ్డి, జిహెచ్ఎం విఠల్ నాయక్, శ్రీనివాస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్‌కు పటిష్ట బందోవస్తు
- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 3 (జనం సాక్షి)

పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా పటాన్చెరు మండలంలోని రుద్రారం గీతం యూనివర్సిటీ వద్ద పటిష్ట బంధవస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ చెన్నూరు రూపేష్ పేర్కొన్నారు. సోమవారం సంగారెడ్డి లోని కార్యాలయంలో ఎస్పీ మాట్లాడుతూ హెచ్ఓపి ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్స్ (గీతం యునివర్సిటీ) వద్ద జిల్లా పోలీసులు, కేంద్ర బలగాలు మొత్తం 750 మంది పోలీసులతో మూడంచెల విధానంలో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశామన్నారు. కౌంటింగ్ సెంటర్ వద్ద, జిల్లా వ్యాప్తంగా సోమవారం సా.6 గంటల నుంచి బుధవారం ఉ.6 గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. కౌంటింగ్ సందర్భంగా మద్యం దుకాణాలు మద్యం దుకాణాలు మూసివేయునట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కౌంటింగ్ సెంటర్ వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా, ట్రాఫిక్, భద్రత పరమైన సమస్యలు తలెత్తకుండా ఆర్మడ్ రిజర్వ్, స్థానిక పోలీస్ బలగాలు 650 మందితో మూడంచెల విధానంలో పటిష్ఠ భద్రత ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ వివరించారు. కౌంటింగ్ కేంద్రాల వద్దకు వచ్చే వారికి, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, పార్కింగ్ ఏరియాల లో వాహనాలను పార్కింగ్ చేసే విధంగా చూడాలన్నారు. మోబైల్ ఫోన్లు, అగ్గిపెట్టెలు, బాణాసంచా, లైటర్ల వంటి నిషేధిత పేలుడు పదార్థాలు కౌంటింగ్ కేంద్రాల వద్దకు తీసుకొని రాకుండా చూడాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల లోపల, బయట పరిసరాలు అన్ని సీసీ కెమెరాల నిఘా నేత్రంలో ఉంటాయని అన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ కు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని రకాల భద్రతపరమైన చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. సంఘవిద్రోహ శక్తులెవరైన కౌంటింగ్ ప్రక్రియకు ఆటంకం కలిగించాలని చూసినట్లయితే చట్ట పరంగా కఠిన చర్యలు ఉంటాయన్నారు.

ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

జిల్లా ఎస్పీ యోగేష్

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతం అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుండి 4 ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సిఐ, ఎస్సైలకు సూచించారు. భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని ఫిర్యాదుదారులకు ఎస్పీ సూచించారు. బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో 100 లేదా 1930కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

రాజకీయాలలో విష సంస్కృతి తెచ్చిందే రేవంత్ రెడ్డి

- జూపల్లి కృష్ణారావును మంత్రివర్గం నుండి తొలగించాలి
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి టౌన్ జూన్ 02, (జనం సాక్షి):

నాగవరం సమీపంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగర్ కర్నూల్ నుంచి పోటీ చేసిన తమ పార్టీ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో కలిసి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడారు. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నవీన్ రెడ్డి విజయం ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనమన్నారు. బలం లేకున్నా అభ్యర్థిని నిలిపి రాజకీయాలలో విష సంస్కృతి, ప్రలోభాలను రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు సహజం అని అంతమాత్రాన ప్రతిపక్ష పార్టీలను నిర్వీర్యం చేస్తాం,బొందపెడతాం అని రేవంత్ రెడ్డి మాట్లాడాడని తీవ్రంగా ఖండించారు. 25ఏండ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం, 14ఏండ్లు పోరాట పటిమ, 10ఏండ్లు అధికారంలో రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపిన ఘనత కేసీఆర్ దని,ఆయన నాయకత్వంలోనీ బీఆర్ఎస్‌ను వంద రేవంత్ రెడ్డిలు వచ్చిన ఏమి చేయలేరని అన్నారు. ఇప్పటికైనా అభివృద్ధిపై దృష్టి పెట్టీ హామీలు అమలు చేయాలని కోరారు. కొల్లాపూర్ ప్రాంతంలో జరిగిన రాజకీయ హత్యలపై నిష్పక్షపాత విచారణ జరగాలంటే ,జూపల్లి కృష్ణారావును మంత్రివర్గం నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.

జూపల్లి కృష్ణారావు వల్ల కల్లోలిత ప్రాంతాలు

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

జూపల్లి కృష్ణారావు వల్ల వనపర్తి జిల్లాలోని గ్రామాలు కల్లోలిత ప్రాంతాలుగా మారుతున్నాయని నాగర్ కర్నూల్ నుంచి పోటీ చేసిన బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. లక్ష్మీపల్లి గ్రామములో బొడ్డు శ్రీధర్ రెడ్డి హత్య జరిగి 11రోజులూ అవుతున్న నేటికీ హంతకులను పట్టుకోకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 6నెలల కాలంలో రెండు హత్యలు, ఒక హత్యాయత్నం, దాడులు పెరిగిపోయాయని, తమ పార్టీ నాయకులకు బెదిరింపులు ఎక్కువైనాయి అని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి పేగులు తీసి మెడల వేసుకుంటా,ఇతర పార్టీ నాయకులను బొందపెట్టు వంటి మాటలతో కాంగ్రెస్ నాయకులు రెచ్చిపోతున్నారని, ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదని అన్నారు.కక్షసాధింపు చర్యలు మానుకొని ప్రజాస్వామ్యయుతంగా పాలన చేయాలని హితవు పలికారు. ఈ పత్రికా సమావేశంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,జెడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, ఎంపిపి కృష్ణా నాయక్,జెడ్పీటీసీలు సామ్యా నాయక్ రఘుపతి రెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ లక్ష్మారెడ్డి,పట్టణ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్, మార్కు ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్లఅశోక్, మండల పార్టీ అధ్యక్షులు కే.మాణిక్యం, నాయకులు బాలేశ్వర్ రెడ్డిరాళ్ళ కృష్ణయ్య, వెంకటయ్య, పరంజ్యోతి, జాతృ నాయక్ ,మహేశ్వర్ రెడ్డి నరసింహ, సూర్యవంశం గిరి, చిట్యాల రాము, జోహేబ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలి

ఎస్ఎస్ కే.సమాజ్ జాతీయ ఉపాధ్యక్షుడు నామాజీ

నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి)

క్రీడల్లో క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని ఎస్ ఎస్ కే.సమాజ్ జాతీయ ఉపాధ్యక్షుడు నాగురావు నామాజీ అన్నారు. క్రీడలు మానసిక శారీరక దృఢత్వానికి దోహదం చేస్తాయని ఎస్ఎస్ కే.సమాజ్ జాతీయ ఉపాధ్యక్షుడు నాగురావు నామాజీ అన్నారు. ఎస్ఎస్ కే.సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కేపిఎల్ క్రికెట్ పోటీల విజేతలకు నారాయణపేట జిల్లా కేంద్రంలో ఆయన విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం నాగురావు నామాజీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ క్రీడలు ఎంతో అవసరం అన్నారు. చదువు,పని తదితర ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు క్రీడలు ఉపయోగపడతాయని అన్నారు. అంటే కాకుండా క్రీడలు మానసిక శారీరక దృఢత్వం పెంపొందిస్తాయన్నారు. క్రీడాకారులకు క్రమశిక్షణ పెంచుతుతాయని అన్నారు. క్రీడా స్ఫూర్తితో ఆడీ గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ కే.సమాజ్ దుల్ పెట్ అధ్యక్షుడు నారాయణరావు మిస్కిన్, మడి సమాజ్ అధ్యక్షుడు నాగురావు కమలాపుర్,ఎస్ ఎస్ కే.సమాజ్ హైద్రాబాద్ సిఎంసి సభ్యుడు నందు నామాజీ సంఘం పెద్దలు పాల్గొన్నారు.

గీతం అధ్యాపకుడికి 'ఇన్నోవేటివ్ ప్రొఫెసర్ ఆఫ్ ది ఇయర్-2024' అవార్డు

పటాన్చెరు జూన్ 03 (జనంసాక్షి)

హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డాక్టర్ ఎండీ. అక్తర్ ఖాన్ని న్యూఢిల్లీలోని ఇండియన్ ఐకాన్ అవార్డ్స్ (ఎంఎస్ఎంఈ సంస్థ) ప్రతిష్టాత్మకమైన 'ఇన్నోవేటివ్ ప్రొఫెసర్ ఆఫ్ ది ఇయన్-2024 అవార్డు'తో సత్కరించింది. ఈ విషయాన్ని ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ వి. హిమబిందు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఈ గుర్తింపు ఏరోస్పేస్ ఇంజనీరింగ్ రంగంలో డాక్టర్ ఖాన్ వినూత్న పరిశోధనకు నిదర్శనమన్నారు.. ముఖ్యంగా డ్రోన్లు, మానవ రహిత వైత్తనిక వాహనాల (యూఏవీ) కోసం శబ్దం లేని ప్రొపెల్లర్లు, ఫ్లెక్సిబుల్ ఏరో-వింగ్ నిర్మాణాలను అభివృద్ధి చేయడంలో ఆయన అద్భుత పనితీరును గుర్తించి ఇచ్చినట్టు తెలిపారు. అక్తర్ ఖాన్ రూపొందించిన ప్రత్యేకమైన్ద డిజెన్ డ్రోన్ ప్రొఫెల్లర్ శబ్దాన్ని గణనీయంగా తగ్గించి, డ్రోన్ల ఏరోడైనామిక్ పనితీరును మెరుగుపరచినట్టు వివరించారు. ప్రతిష్ఠాత్మక అవార్డును పొందిన అక్తర్ ఖాన్ను గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ అండ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.రానుశాస్త్రి, అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్. ఎన్.సీతారామయ్య తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యానికి పాలు మేలు



ప్రపంచలోని ప్రజల ఆహారంగా పాలు మరియు పాడి పరిశ్రమ ప్రాముఖ్యతను గుర్తించడానికి ప్రతి సంవత్సరం జూన్ 1 న ప్రపంచ పాల దినోత్సవాన్ని జరుపుకుంటారు. 2001లో ఐక్యరాజ్యసమితి యొక్క ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ (FAO) వింగ్ ద్వారా ఈ రోజుని గుర్తించటం జరిగింది. ఈ ప్రపంచ పాల దినోత్సవం పాలు మరియు డైరీ ప్రొడక్ట్స్ యొక్క ప్రయోజనాలను హైలైట్ చేయడం లక్ష్యంగా పెట్టుకుంది అంతేకాకుండా దీనిలో ప్రజా పోషకాహారం, ఆర్థిక జీవనోపాధిలో వాటి పాత్ర కూడా ఇమిడి ఉంది. అసలు FAO ప్రపంచ పాల దినోత్సవం సందర్భంగా కొన్నిలక్ష్యాలు నిర్దేశించింది. మొట్టమొదటిగా ప్రజలకు పాల పట్ల అవగాహన పెంచడం మరియు పాడి పరిశ్రమను ఒక వ్యాపారంగా ప్రోత్సహించడం.

ముఖ్యంగా ఈ సందర్భములో గుర్తుంచుకోవాల్సిన అంశం మనకు లభించే పాలలో కాల్షియం, ప్రొటీన్లు మరియు విటమిన్లు వంటి ముఖ్యమైన పోషకాలతో సహా పాలు మరియు పాల ఉత్పత్తుల ప్రయోజనాల గురించి ప్రజలకు అవగాహన పెంచడానికి ఈ రోజు ఉపయోగపడుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో పాడి పరిశ్రమ ఒక ప్రధాన జీవనోపాధిగా ప్రజలకు ఆదాయ పరంగా తోట్పాటుని అందిస్తుంది. ఆరోగ్య పరంగా బలహీనంగా వున్న పిల్లలు గాని పెద్దలనుగాని ఆరోగ్య స్థితిని మెరుగుపరచడానికి సమతుల్య ఆహారంలో పాలు మరియు పాల పదార్థాలను చేర్చడాన్ని ప్రోత్సహిస్తుంది. ఎముక ఆరోగ్యానికి, కండరాల పనితీరుకు మరియు శరీర పెరుగుదలకు అవసరమైన కాల్షియం, విటమిన్ డి, పొటాషియం మరియు ప్రోటీన్‌తో సహా అవసరమైన పోషకాలు పాలలో సమృద్ధిగా వున్నాయి.

ఈ సందర్భముగా FAO ప్రపంచ దేశాలకు కొన్ని సూచనలు చేసింది. అవి పాఠశాల పిల్లలకు, ప్రజలకు పాల యొక్క పోషక ప్రయోజనాల గురించి తెలియజేయడానికి విద్యా ప్రచారాలను నిర్వహించాలని, వీటిలో సెమినార్లు, వర్క్‌షాప్‌లు మరియు సమాచార సామగ్రి పంపిణీ ఉండవచ్చు. పాల కంపెనీలు తరచుగా పాలను రుచి చూసే సెషన్‌లు, వ్యవసాయ సందర్శనలు మరియు పాల ఉత్పత్తుల ప్రమోషన్‌ల వంటి ప్రచార కార్యక్రమాలను నిర్వహించేలా చేస్తాయి. పాల ప్రాముఖ్యం తెలిపేలా సందేశాలు, ఫోటోలు మరియు వీడియోలను సోషల్ మీడియాలో WorldMilkDay మరియు EnjoyDairy వంటి హ్యాష్‌ట్యాగ్‌లను ఉపయోగించేలా చేసి ఏమైనా సవాళ్లు ఉంటే పరిష్కారం దిశగా తరచు ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాల్సిందిగా సూచిస్తుంది.

ప్రపంచ పాల దినోత్సవంలో భారతదేశం కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది, ఇది ప్రపంచంలోనే అతిపెద్ద పాల ఉత్పత్తిదారుగా దాని స్థితిని ప్రతిబింబిస్తుంది. పోషకాహారం, ఆర్థికాభివృద్ధి, వ్యవసాయ పద్ధతులలో పాల ప్రాముఖ్యతను నొక్కి చెప్పే వివిధ కార్యకలాపాలతో దేశం ప్రపంచానికి దోహదం చేస్తుంది. మనదేశం ప్రపంచంలోని మొత్తం పాల ఉత్పత్తిలో 22% పైగా వాటాను కలిగి ఉంది. ఇది దేశ ఆర్థిక వ్యవస్థ మరియు పోషకాహారంలో పాడి పరిశ్రమ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది. నేషనల్ డైరీ డెవలప్మెంట్ బోర్డు (NDDB), అమూల్ మరియు మదర్ డైరీ వంటి ఇతర సంస్థలు ప్రపంచ పాల దినోత్సవాన్ని పురస్కరించుకుని కార్యక్రమాలను నిర్వహిస్తాయి. వీటిలో ఎడ్యుకేషనల్ ప్రోగ్రామ్స్, హెల్త్ క్యాంప్స్, పాల పంపిణీ డ్రైవ్‌లు మరియు పాల ఉత్పత్తుల ప్రయోజనాల గురించి అవగాహన పెంచడానికి ఉద్దేశించిన ప్రచార కార్యక్రమాలు ఉన్నాయి. భారతదేశంలోని అతిపెద్ద పాల సహకార సంస్థల్లో ఒకటైన అమూల్ ప్రపంచ పాల దినోత్సవ వేడుకల్లో ప్రముఖ పాత్ర పోషిస్తోంది. సంస్థ సహకార విజయాలు మరియు పాడి పరిశ్రమకు చేసిన సహకారాన్ని హైలైట్ చేసే ప్రచారాలను నిర్వహిస్తుంది. అలాగే మదర్ డెయిరీ కూడా పాల వినియోగం యొక్క ప్రయోజనాలను ప్రోత్సహించడానికి కమ్యూనిటీ ఔట్రీచ్ కార్యక్రమాలు మరియు విద్యా కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా ప్రపంచ పాల దినోత్సవంలో పాల్గొంటుంది.

అలాగే మన తెలుగు రాష్ట్రాలు భారతదేశంలోని పాల ఉత్పత్తిలో అగ్రగామిగా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ డెయిరీ డెవలప్‌మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ (APDDCF) మరియు తెలంగాణ రాష్ట్ర డెయిరీ డెవలప్‌మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ (TSDDCF) ప్రపంచ పాల దినోత్సవం కోసం కార్యక్రమాలు మరియు ప్రచారాలను నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.

పాలు శరీరానికి తక్షణ శక్తిని స్తుంది. ఎదిగే పిల్లలకు, క్రీడాకారుల కు, ఎంతో పోషక విలువలు అందుతాయి. పాలు కండరాల మరియు ఎముకల నిర్మాణానికి అవసరమైన ప్రోటీన్లు కేల్షియం, సమృద్ధిగా అందిస్తాయి. భారతదేశ గ్రామీణ ప్రజలలో ఉన్న నమ్మకం ప్రకారం పల్లె ప్రజలు కల్తీ లేని అసలు సిసలైన స్వచ్ఛమైన పాలను పొందుతారు కాబట్టి ఆరోగ్యంగా ఉంటారనే విశ్వాసం. కల్తీ పాలు ఒక మోసపూ రితమైన చర్యల ద్వారా తయారుచేసి అమ్ముతున్నారు. అయితే పాలు పాల ఉత్పత్తుల నాణ్యతను పరిశీలించటం కోసం నేషనల్ డైరీ డెవలప్ మెంట్ బోర్డు అనేది పాలు, పాల పరిమాణాన్ని పరిశీలిస్తువుంది. కానీ దేశంలో ఎక్కువ లేకపోవడం వల్ల వినియోగ దారులు నష్ట పోతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా పాలు, పాల ఉత్పత్తులు సేవించేవారు సుమారు 600 కోట్ల మందికి పైగా ఉన్నారు. పాలను బాగా వేడి చేసిన తర్వాత తాగాలి. ఎక్కువ సమయం వేడి చేసినా పోషకాలు కొంత మేర కోల్పోతాయి. పాలలో ఆవు పాలు శ్రేష్టమైనవి.

పాలలో విటమిన్ డి, భాస్వరం, విటమిన్ బి-12, విటమిన్ ఎ, నియాసిన్, లాక్టోస్, కార్బోహ్రడ్రేట్స్, పొటాషియం, కొవ్వులు, వంటి పోషకాలు లభిస్తాయి. వీటి వలన ఎముకల నిర్మాణం, శక్తి, ఆరోగ్యకరమైన ఎర్ర రక్త కణాల ఉత్పత్తి, దృష్టి, చర్మ సంబంధ వ్యాధులు రాకుండా తోడ్పడును. చెక్కర, కొవ్వు పదార్థాలు తయారగును. వయస్సు రీత్యా అధిక మోతాదు లో తీసుకోవడం వల్ల మొటిమలు, చర్మ సంబంధ వ్యాధులు వస్తాయి బ్లడ్ ప్రెషర్, రక్తపోటు, వచ్చే ప్రమాదం ఉంది. లాక్టోస్ అనే పదార్థం వలన డయాబెటీస్, గుండె సంబంధ వ్యాధులు వస్తాయి. పాలలో పిండి పదార్థాలు, డిటర్జెంట్ పౌడర్ మిశ్రమం చేస్తారు ,అందుకు మనం పాలను వెడి చేస్తున్నపుడు కొన్ని చుక్కల అయోడిన్ వేస్తే పాలు నీలం రంగుకు మారితే కల్తీ పాలుగా గుర్తించవచ్చును. వ్యవసాయ రంగానికి అను బంధంగా పాడి రంగానికి ప్రాధాన్యత ఇవ్వాలి.యంత్రాల వినియోగం వల్ల ఈ రంగం ప్రాధాన్యం తగ్గింది. వాస్తవం గా వ్యవసాయానికి సేంద్రీయ ఎరువుల వాడకం తగ్గి క్రిమి సంహారక మందులు ప్రాధాన్య త ఇస్తున్న ఈ రోజుల్లో దిగుబడి తగ్గుతున్నది. అందుకు ప్రభుత్వాలు పాడిరంగానికి ప్రాధాన్యత ఇచ్చి ఆదుకోవాలని కోరుతున్నారు.

ఇట్లు
ఇమ్మడి సంధ్య సతీష్
కోదాడ

స్త్రీధనంపై భర్త,అత్తమామలకు హక్కు ఉంటుందా?

-సుప్రీంకోర్టు ఏం చెబుతోంది.!

'స్త్రీ ధనం' అంటే ఏమిటి? స్త్రీ ధనంపై భర్తకు హక్కు ఉంటుందా? భరణం, స్త్రీ ధనం ఒక్కటేనా? ఇవన్నీ సాధారణ ప్రజలకు ఉండే సందేహాలు. ఈ సందేహం నివృత్తి కావాలంటే ఈ వివరణ చదవండి. స్త్రీ ధనం ప్రాధాన్యత గురించి ప్రతి ఆడపిల్ల అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉంది.

'స్త్రీ ధనం'పై ఇటీవల సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. స్త్రీ ధనం అనేది భార్యాభర్తల ఉమ్మడి ఆస్తిగా మారదని, దానిపై భర్తకు హక్కు ఉండదని స్పష్టంచేసింది. పెళ్లి తర్వాత స్త్రీధనాన్ని భర్త లేదా అత్తమామల అదుపులో ఉంచినప్పుడు, వారు కేవలం ధర్మకర్తలుగా వ్యవహరించాలే తప్ప, దాన్ని స్వప్రయోజనాల కోసం వాడుకోకూడదని దేశ సర్వోన్నత న్యాయస్థానం తేల్చి చెప్పింది. మహిళ అడిగిన వెంటనే ఆమెకు చెందిన స్త్రీధనాన్ని తిరిగి ఇచ్చేయాల్సి ఉంటుందని పేర్కొంది. ఒకవేళ తిరిగి ఇవ్వడానికి నిరాకరిస్తే, నేరపూరిత ఉల్లంఘన కిందికి వస్తుందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.

భరణం వరకట్నం, స్త్రీ ధనం, భరణం మూడు ఒకటే అని చాలా మంది భావిస్తుంటారు. కానీ ఈ మూడు వేర్వేరు. వరుడు వరకట్నం తీసుకోవడం చట్టవిరుద్ధం. కానీ స్త్రీ ధనం అనేది చట్టబద్ధమైన అంశం. ఇక భరణం అంటే భర్త నుంచి విడాకులు తీసుకున్న తర్వాత, మహిళకు ప్రతినెలా అందే ఆర్థిక చేయూత. పెళ్లికి ముందు, పెళ్లి సమయంలో, మహిళకు ఆమె కుటుంబం, బంధువులు, స్నేహితులు అందించే వస్తువులను స్త్రీధనం అని పిలుస్తారు.

స్త్రీధనం పరిధిలో మహిళకు చెందిన చర, స్థిరాస్తులతో పాటు ఆభరణాలు, బంగారం, వెండి, విలువైన రాళ్లు ఉంటాయి. ఆమెకు పుట్టింటి నుంచి వచ్చిన కారు, పెయింటింగ్‌లు, కళాఖండాలు, గృహోపకరణాలు, ఫర్నీచర్ కూడా స్త్రీధనమే. మహిళ తను సంపాదించిన డబ్బుతో చేసిన ఏవైనా పొదుపులు, పెట్టుబడులు కూడా ఆమెకే దక్కుతాయి.

మహిళ తన భర్త నుంచి విడిపోయే క్రమంలో స్త్రీ ధనాన్ని క్లెయిం చేయొచ్చు. ఆమె క్లెయింను తిరస్కరించడం కూడా గృహ హింస కిందికి వస్తుంది. ఆమె భర్తతో పాటు అత్త మామలు కూడా క్రిమినల్ ప్రాసిక్యూషన్‌ను ఎదుర్కోవాల్సి ఉంటుంది. మహిళకు స్త్రీధనంగా వచ్చిన ఆభరణాలు, విలువైన వస్తువులను అత్తమామలు దాచిన సందర్భాల్లో, సదరు మహిళ అడగగానే వాటిని తిరిగి ఇచ్చేయాలి.

లేదంటే భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 406 ప్రకారం 'నేరపూరిత నమ్మక ఉల్లంఘన' కేసును పెట్టొచ్చు. దీని ప్రకారం కోర్టు మూడు సంవత్సరాల జైలు శిక్ష, జరిమానా విధిస్తుంది. భర్త చేసిన అప్పులు తీర్చడానికి మహిళకు సంబంధించిన ఆస్తి ఉపయోగించకూడదు. స్త్రీధన్ అనేది మహిళకు సంబంధించిన సంపూర్ణ ఆస్తి.

ఇవి స్త్రీధనం కిందకు రావు..

పెళ్లి సమయంలో భార్య తల్లిదండ్రులు భర్తకు బహుమతిగా ఇచ్చిన ఉంగరం, బంగారు గొలుసు వంటివి స్త్రీధనం పరిధిలోకి రావు. భార్య పేరిట భర్త ఏదైనా చర, స్థిరాస్తిని కొని బహుమతిగా ఇవ్వకున్నా, ఆ ఆస్తి స్త్రీధనం పరిధిలోకి రాదు. ఎవరైనా వివాహిత తన నెలవారీ సంపాదనలో కొంత మొత్తాన్ని ఇంటి ఖర్చుల కోసం ఉపయోగిస్తే, దాన్ని తిరిగి క్లెయిమ్ చేయడానికి వీలుండదు. జాబితాలు రాసుకోవాలి వీడియోలు దాచుకోవాలి!

మహిళ తనకు స్త్రీ ధనంగా వచ్చిన విలువైన వస్తువులు, కానుకలు, ఆభరణాల జాబితాను రాసుకోవాలి. వాటిని బ్యాంకు లాకర్‌లో భద్రపర్చుకోవాలి. నగదు ఉంటే దాన్ని తన పేరిట బ్యాంకులో డిపాజిట్ చేసుకోవాలి. ఆభరణాలు, విలువైన వస్తువులకు సాక్ష్యంగా పెళ్లి ఫోటోలు, వీడియోలను వాడుకోవచ్చు. విలువైన ప్రతి వస్తువుకు బిల్లులు ఆమె పేరు మీద ఉండేలా చూసుకోవాలి. మహిళ ఒకవేళ జాబ్ చేస్తుంటే, ఆమె పేరు మీద ప్రత్యేక బ్యాంకు అకౌంట్ ఉండాలి.

- కాసర్ల భ్రమరంభ

మహిళ అనుమానాస్పద మృతి

మల్కాజిగిరి,జూన్3 (జనంసాక్షి) :

అనుమానాస్పద స్థితిలో ఓ మహిళ మృతి చెందిన సంఘటన నేరేడ్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకొంది. పోలీసులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.జవహర్ నగర్ లోని మల్లారెడ్డి కాలనీ కౌపూర్ ప్రాంతానికి చెందిన వ్యక్తి రాజుతో మృతురాలు మాధవి (34)కి 2007లో వివాహం జరిగింది. వీరికి ముగ్గురు సంతానం. ఇద్దరు కొడుకులు, ఒక కూతురు. 2021లో మాధవి భర్త అనారోగ్యం తో మృతి చెందడంతో.నాటి నుంచి మాధవి కొడుకులు, కూతురు అమ్మమ్మ ఇంటిదగ్గర నే ఉంటున్నట్లు పేర్కొన్నారు.కొంత కాలం నుంచి పిల్లలను వదిలేసి నేరేడ్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బలరాం నగర్‌లోనీ ఓ పెంటౌస్‌లో నివాసం ఉంటూ. శ్రీజ ఫాకల్టీ పేరుతో ప్రైవేట్ సెక్యూరిటీ సంస్థను ఏర్పాటు చేసింది.మాధవి తో పాటు సికింద్రాబాద్ అడ్డగుట్ట ప్రాంతానికి చెందిన సాయి నివాసం ఉంటున్నట్లు తెలిపారు.సాయి కారానాలోని డీఎంకే ఆసుపత్రిలో హెల్ప్ ర్ గా పనిచేస్తున్నట్లు తెలిపారు.ఐతే ఆదివారం మాధవి తన కుమారుడు పవన్ కు మెసేజ్ ద్వారా ఒక ఆటో, 20000 నగదు ఉన్నాయి తీసుకెళ్ళమని మాధవి తన కుమారుడు పవన్ కు మెసేజ్ చేసిందనీ పేర్కొన్నారు.అలాగే 8000 ఫోన్ పే చేసుకోమని తెలుపడం జరిగిందన్నారు.సోమవారం ఉదయం సాయి తనకు ఫోన్ చేసి మీ తల్లి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలపడం జరిగిందన్నారు.బలరాం నగర్ కు వచ్చి చూసేసరికి తల్లి రక్తం మడుగులో,మెడకు చున్ని బిగించి ఉన్నదని తెలిపారు. వెంటనే నెరెడ్మెట్ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

మహేష్ భగవత్‌కు అభినందనలు

కాప్రా, జూన్ 3 (జనంసాక్షి) :

తెలంగాణలో అత్యుత్తమ సేవలు అందించిన పోలీసు ఉన్నతాధికారి మహేశ్ మురళీధర్ భగవత్‌కు గతంలో కేంద్రం రాష్ట్రపతి పోలీస్ మెడల్ ప్రకటించిన విషయం విధితమే. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పోలీసులకు సీఎం రేవంత్ రెడ్డి మెడల్స్ అందించారు. ఈ వేడుకల్లో మహేశ్ మురళీధర్ భగవత్ సదరు మెడల్ ను సీఎం రేవంత్ రెడ్డి చేతులు మీదుగా అందుకున్న సందర్భంగా సోమవారం రాష్ట్ర డీజీపీ కార్యాలయంలో ఆయనను ఉప్పల్ నియోజకవర్గం కాప్రా కు చెందిన ప్రముఖ న్యాయవాది సుంకర నరేష్, ప్రముఖ వ్యాపారవేత్త డాక్టర్ అనిల్ కుమార్, కాంగ్రెస్ నాయకులు మేకల నవీన్ నాయుడు లు కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.

మైలార్‌దేవ్‌పల్లిలో గోడ కూలి ఇద్దరు చిన్నారులు మృతి

- **బీహార్ నుంచి వలస వచ్చిన లేబర్ కుటుంబం**
- **ఇంటి ఆవరణలో చిన్నారులు ఆడుకుంటుండగా ఒక్కసారిగా కుప్పకూలిన గోడ**
- **ఇద్దరు పిల్లలు మృతి చెందగా, ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి**

రాజేంద్రనగర్, జూన్3 (జనం సాక్షి) :

మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గూడ కూలి ఇద్దరి చిన్నారి మృతి చెందారు. సమాచారం అందిన వెంటనే అక్కడికి చేరుకున్న రాజేంద్రనగర్ ఏసీపీ శ్రీనివాస్ మైలార్ దేవ్ పల్లి ఇన్స్పెక్టర్ చిన్నారుల మృతదేహాలను అంబులెన్స్ లో ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. రాజేంద్రనగర్ ఏసిపి శ్రీనివాస్, తెలిపిన వివరాలు ప్రకారం మైలార్ దేవ్ పల్లిలో డివిజన్ లోని బాబుల్ రెడ్డి నగర్ లో నజీమ్ అనే వక్తి తన కుటుంబం సబ్యులతో కలిసి 5 ఏళ్ల క్రితం సొంత రాష్ట్రం అయిన బీహార్ నుండి హైదరాబాద్ కు వలస వచ్చి బాబుల్ రెడ్డి నగర్‌లో నివాసం ఉంటూ ప్లాస్టిక్ కంపెనీలో లేబర్ గా పనిచేస్తూ జీవనం గడుపుతున్నాడు. ఆదివారం రాత్రి వర్షంతో తడిసిన పాత గోడ సోమవారం ఉదయం 10 గంటలకు పిల్లలు ఆడుకుంటుండగా ఒక్కసారిగా పిల్లల పైన కుప్పకూలింది. నూర్ జహాన్ కటూన్ (10) ఆఫ్రియా పర్వీన్ (5)లు అక్కడికక్కడే మృతి చెందారు. చిన్నారుల మృతితో తల్లిదండ్రులు స్థానికులు బోరుగా విలపించారు. మృతి చెందిన చిన్నారులతో పాటు ముగ్గురు చిన్నారులు మహమ్మద్ అలీ(9) అనబియా(4) అఫ్రిది(3)లకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై మైలార్ దేవ్ పల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెల్లడి నేపథ్యంలో హైదరాబాద్‌లో మద్యం దుకాణాలు మంగళవారం మూతపడనున్నాయి. ఎవరైనా అక్రమంగా మద్యం నిల్వ చేసి అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా జూన్ 4న ఉదయం 6 గంటల నుంచి 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పోలీసులు ప్రకటించారు.

అబ్జర్వర్ల సమక్షంలో కౌంటింగ్ సిబ్బంది సెకండ్ ర్యాండమైజేషన్



చేవెళ్ల, జూన్ 03 (జనంసాక్షి) :

పార్లమెంటు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా ఓట్ల లెక్కింపు కోసం కౌంటింగ్ సిబ్బంది సెకండ్ ర్యాండమైజేషన్ ప్రక్రియను సోమవారం పూర్తి చేశారు. ఎన్నికల పరిశీలకులు రాజేందర్ కుమార్ కటారియా, కౌంటింగ్ పరిశీలకులు మృణాళిని సావంత్, వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డిల సమక్షంలో రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంక నేతృత్వంలో చేవెళ్ళ మండలం గొల్లపల్లి గ్రామంలోని బండారి శ్రీనివాస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా ర్యాండమైజేషన్ ప్రక్రియ జరిపారు. చేవెళ్ళ పార్లమెంటు నియోజక వర్గం పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పోలైన ఓట్లతో పాటు పోస్టల్ బ్యాలెట్లను జూన్ 04వ తేదీన చేవెళ్ళ మండలం గొల్లపల్లి గ్రామంలోని బండారి శ్రీనివాస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో లెక్కించనున్నారు. కౌంటింగ్ సిబ్బందిని సెకండ్ ర్యాండమైజేషన్ ద్వారా 7 అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు కోసం కేటాయించారు. ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా ఈ ప్రక్రియ మొత్తాన్ని స్క్రీన్ ద్వారా చూపించారు. ర్యాండమైజేషన్ ద్వారా ఖరారైన జాబితాను ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులకు అందజేశారు. కౌంటింగ్ విధుల్లో పాల్గొంటున్న మైక్రో అబ్జర్వర్లకు ఓట్ల లెక్కింపుపై శిక్షణ తరగతులు నిర్వహించారు. కౌంటింగ్ సందర్భంగా నిర్వర్తించాల్సిన విధులు, పాటించాల్సిన నిబంధనల పట్ల పూర్తి అవగాహన కల్పించారు. మంగళవారం ఉదయం ఐదు గంటలకు మూడవ విడత ర్యాండమైజేషన్ పూర్తయిన మీదట ఆ జాబితా ఆధారంగా పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని మహేశ్వరం, రాజేందర్ నగర్, చేవెళ్ళ, శేరిలింగంపల్లి, పరిగి, వికారాబాద్, తాండూర్ శాసనసభ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపునకు సిబ్బందిని కేటాయిస్తామని కలెక్టర్ తెలిపారు. చేవెళ్ళ పార్లమెంటు నియోజవర్గంలో 7 అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో పోల్ అయిన ఓట్లను రౌండ్ల వారీగా లెక్కించేందుకు వీలుగా ఎన్నికల సంఘం ఆదేశాల అనుసారం 25 శాతం అదనంగా సిబ్బందిని రిజర్వ్ లో ఉంచుతూ, ఈవీఎం ఓట్ల కౌంటింగ్ కోసం 545 మందిని, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు కోసం 126 మందిని కలుపుకుని మొత్తం 671 మంది కౌంటింగ్ సిబ్బందిని నియమించామని వివరించారు. వీరిలో 206 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 252 మంది కౌంటింగ్ అసిస్టెంట్లు, 219 మంది మైక్రో అబ్జర్వర్లు ఉన్నారని కలెక్టర్ తెలిపారు. ర్యాండమైజేషన్ ప్రక్రియలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో పురాతన రాతి శిల్పం లభ్యం

ఇబ్రహీంపట్నం,(జనం సాక్షి) :

ఉపాధి హామీ పనులలో పురాతన రాతి శిల్పం లభ్యమ య్యింది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు.. యాచారం మండలంలోని నల్లవెల్లి నుండి పాత మాల్ గ్రామానికి వెళ్లే రోడ్డు పక్కన ఉపాధి హామీ కూలీలు పనులు చేస్తుండగా అతి పురాతనమైన రాతి శిల్పం కనిపించింది. దీంతో కూలీలు ఆ విగ్రహాన్ని జలంతో శుద్ధి చేసి పూజలు నిర్వహించారు.

కరెంటు తీగలకు చెట్టెత్తు ప్రమాదం

ట్రాన్స్‌కో అధికారులు జర సూడండి సారు



కాప్రా, జూన్ 3 (జనంసాక్షి) :

ఉప్పల్ నియోజకవర్గం చర్లపల్లి ఇందిరమ్మ గృహకల్ప బ్లాకులలో కరెంటు తీగలకు దగ్గరగా చెట్లు ఏపుగా పెరిగి ఎప్పుడు విరిగి కరెంటు తీగల మీద పడతాయేమోనన్న భయం గుప్పెట్లో కాలనీవాసులు భయాందోళన చెందుతున్నారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని సైనిక్‌పురి, చర్లపల్లి ట్రాన్స్‌కో ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి కరెంటు తీగలకు పొంచి ఉన్న చెట్టెత్తు ప్రమాదాన్ని నివారించాలని చర్లపల్లి కాలనీల ప్రజలు కోరుకుంటున్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

నేలకొండపల్లి ,జూన్3(జనంసాక్షి) : అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి భరోసా ఇచ్చారు. నేలకొండపల్లి మండలంలో సోమవారం తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. పర్యటనలో భాగంగా కొత్తకొత్తూరు , మంగాపురం తండా, రాయగూడెం, అప్పలనరసింహాపురం, కొంగర, కట్టుకాచారం, బుద్దారం, చెరువుమదారం, రాజారాంపేట, అజయ్ తండా, భైరవునిపల్లి, తిరుమలపురం, పైనంపల్లి, రామచంద్రాపురం, సుర్దేపల్లి, పాత కొత్తూరు, చెన్నారం గ్రామాల్లో పర్యటించారు. ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశాల్లో మంత్రి మాట్లాడుతూ.. ఎన్నికల వేళ ఇచ్చిన మాట ప్రకారం న్యాయమైన కోరికలు అన్నీ నెరవేరుస్తామని స్పష్టం చేశారు. ఏడాదిలోపు పాలేరులోని అన్ని గ్రామాల్లో సీసీరోడ్లు పూర్తి చేస్తామని తెలిపారు. రూ.22.5 కోట్ల వ్యయంతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని తెలిపారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటు అయ్యాక రోహిణి కార్తెలోనే వర్షాలు కురుస్తున్నాయని అన్నారు. అనేక కష్టాలు, నష్టాలు పడి తనను మంచి మెజారిటీతో గెలిపించారని, ప్రజలు ఇచ్చిన అవకాశంతోనే తాను ఈ స్థాయిలో ఉన్నానని వెల్లడించారు. పార్లమెంట్ ఎన్నికల్లో పాలేరు నుంచి అత్యధిక మెజారిటీ రాబోతోందని చెప్పారు. గడిచిన పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేదవారికి ఒక్క ఇళ్లు కూడా ఇవ్వలేదని, అర్హులైన వారికి ఆసరా పెన్షన్ కూడా మంజూరు చేయలేదని విమర్శించారు. ఓడిపోయిన విషయాన్ని మరిచి బీఆర్ఎస్ నేతలు ఇంకా అహంకార ధోరణి ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. కల్లబొల్లి మాటలతో ఇంకా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పదేళ్ల పాటు పేదలను విస్మరించిన బీఆర్ఎస్ పార్టీ నేతలకు ఓట్లు అడిగే హక్కు లేదని మండిపడ్డారు. స్థానిక ప్రజాప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కౌంటింగ్ కేంద్రంలో అన్ని ఏర్పాట్లు పూర్తి

ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

ఖమ్మం బ్యూరో,జూన్ 3 (జనంసాక్షి) లోకసభ ఎన్నికల కౌంటింగ్ పకడ్బందీగా నిర్వహించేందుకు కౌంటింగ్ కేంద్రంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఖమ్మం పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలం, పొన్నెకల్ లోని శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి కోల్టే, కౌంటింగ్ పరిశీలకులు ప్రేదిమాన్ కృష్ణన్ భట్ లతో కలిసి పరిశీలించారు. శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ హాల్, ఖమ్మం, పాలేరు, వైరా, మధిర, సత్తుపల్లి, అశ్వారావుపేట, కొత్తగూడెం అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన కౌంటింగ్ హాళ్లను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఖమ్మం పార్లమెంట్ పరిధిలో ఉన్న 7 అసెంబ్లీ సెగ్మెంట్ ల ఈవిఎం యంత్రాల కౌంటింగ్, 7 అసెంబ్లీ సెగ్మెంట్ లలోని పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ భారత ఎన్నికల కమీషన్ నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం మంగళవారం పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ కౌంటింగ్ కోసం ప్రత్యేక కౌంటింగ్ హాల్ ఏర్పాటు చేశామని, ప్రతి కౌంటింగ్ హాల్ లో 14 కౌంటింగ్ టేబుల్స్, ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్ కు సంబంధించి 18 టేబుళ్లు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. కౌంటింగ్ విధుల నిర్వహణకు ప్రతి కౌంటింగ్ హాల్ వద్ద ఒక్కో టేబుల్ కు కౌంటింగ్ సూపర్వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, మైక్రో పరిశీలకులు ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. కౌంటింగ్ సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించామని ఆయన తెలిపారు. ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్ లో 20 రౌండ్లు, పాలేరు, సత్తుపల్లి అసెంబ్లీ సెగ్మెంట్లలో 21 రౌండ్లు, మధిర లో 19, వైరాలో 18, కొత్తగూడెం లో 18, అశ్వారావుపేట సెగ్మెంట్ లో 13, పోస్టల్ బ్యాలెట్ ఇటిపిబిఎస్ లతో కలిపి 2 రౌండ్లలో కౌంటింగ్ పూర్తికానున్నట్లు ఆయన అన్నారు. మంగళవారం (జూన్ 4) న ఉదయం 8 గంటలకు అన్ని కౌంటింగ్ హాళ్లలో కౌంటింగ్ ప్రారంభమవుతుందని ఆయన అన్నారు. ఎన్నికల ఫలితాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో నమోదు చేసేందుకు అవసరమైన సిబ్బందిని నియమించామని అన్నారు. ఎన్నికల ఫలితాలు ప్రకటించేందుకు భారత ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం కౌంటింగ్ సెంటర్ వద్ద మీడియా సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని, ప్రశాంతంగా కౌంటింగ్ నిర్వహించేలా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేసి కౌంటింగ్ కు సర్వం సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా సహాయ రిటర్నింగ్ అధికారులు ఆదర్శ్ సురభి, బి. సత్యప్రసాద్, వేణుగోపాల్, ఎం. రాజేశ్వరి, జి. గణేష్, ఎల్. రాజేందర్, మధు, తహసిల్దార్ లు, అధికారులు, తదితరులు ఉన్నారు.

కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలు

ఎన్నికల కౌంటింగ్ కి 630 మంది అధికారులు,సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు..

ఎన్నికల కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన భద్రత:జిల్లా ఎస్పి చందనా దీప్తి

నల్గొండటౌన్,జూన్ 03(జనంసాక్షి) పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ అనిశెట్టి దుప్పలపల్లి గోడౌన్స్ నందు ఏర్పాటు చేసిన ఎన్నికల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా జరిగేందుకు అవసరమైన ముందస్తు ప్రణాళికతో పాటు ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత జిల్లా పరిధిలో ఏ చిన్నపాటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా దాదాపు 630 మంది అధికారులు, సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పి అన్నారు.ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని నలుగురు కంటే ఎక్కువగా గుంపులు గుంపులుగా తిరగటం చేయకూడదని తెలిపారు. అదేవిధంగా ఎన్నికల నియమావళి ప్రకారం అనుమతులు లేకుండా సభలు సమావేశాలు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని అన్నారు. అభ్యర్థులు, ఏజెంట్లు లెక్కింపునకు హాజరు అయ్యే అధికారులు సెల్ ఫోన్లు, నిషేధిత వస్తువుల అయిన అగ్గిపెట్టెలు, లైటర్, ఇంక్ బాటల్స్, లిక్విడ్, వాటర్ బాటిల్ , పేలుడుకు కారణమయ్యే ఎలాంటి వస్తువులను లెక్కింపు కేంద్రాల్లోకి తీసుకురాకూడదని తెలిపారు.కౌంటింగ్ కేంద్రాల వద్ద విధులకు హాజరయ్యే ప్రధాన ఏజెంట్లు/కౌంటింగ్ ఏజంట్లు/ మీడియా ప్రతినిధులు ఎన్నికల అధికారి జారీచేసిన ఫోటో గుర్తింపు కార్డు తప్పక వెంట ఉంచుకొని తనిఖీలు చేసే పోలీసు సిబ్బందికి సహకరించాలని కోరారు. వాహనాలకు ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా కేటాయించిన పార్కింగ్ స్థలం లోనే వాహనాలు పార్క్ చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని సూచించారు.

ఎన్నికల కౌంటింగ్ నిర్వహణకు సిబ్బంది

రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

ఖమ్మం బ్యూరో, జూన్3(జనంసాక్షి) : జిల్లాలో జరిగే లోక్ సభ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణకు సిబ్బంది రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. సోమవారం ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ కేంద్ర కంట్రోల్ రూమ్ లో ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి కోల్టే, కౌంటింగ్ పరిశీలకులు ప్రేదిమాన్ కృష్ణన్ భట్ ల సమక్షంలో ఆన్లైన్ ద్వారా కౌంటింగ్ సిబ్బంది రెండో ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం పార్ల మెంట్ పరిధిలో ఖమ్మం, పాలేరు, వైరా, మధిర, సత్తుపల్లి, కొత్తగూడెం, అశ్వారావుపేట అసెంబ్లీ సెగ్మెంట్ల కౌంటింగ్ పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతుందని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు, 7 అసెంబ్లీ సెగ్మెంట్ ల ఈవిఎం ఓట్ల లెక్కింపు కోసం ర్యాండమైజేషన్ ద్వారా అసెంబ్లీ సెగ్మెంట్ ల వారీగా కౌంటింగ్ సిబ్బందిని కేటాయించడం జరిగిందని తెలిపారు. అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో సిబ్బందిని బృందాల వారీగా, ఆన్ లైన్ సాఫ్ట్ వేర్ వినియోగించుకొని పారదర్శకంగా కేటాయించడం జరిగిందని అన్నారు. ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమంలో ఏఆర్ఓ లు ఆదర్శ్ సురభి, బి. సత్యప్రసాద్, వేణుగోపాల్, ఎం. రాజేశ్వరి, గణేష్, రాజేందర్, మధు, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మిన, కృత్రిమ కొరత సృష్టించిన కఠిన చర్యలు

-జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): నకిలీ విత్తనాలు అమ్మిన, కృత్రిమ కొరత సృష్టించిన అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు. సోమవారం జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే, అదనపు కలెక్టర్ సిహెచ్.ప్రియాంకతో కలిసి వెబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో మండల లెవెల్ టాస్క్ ఫోర్స్ టీమ్ విత్తన డీలర్ల షాపులను తనిఖీ చేయాలని ఆదేశించారు.గ్రామాలలో రైతులకు నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి అవగాహన కల్పించాలని ఆదేశించారు. స్టేట్ బోర్డర్ చెక్ పోస్టులలో కూడా రెవెన్యూ , పోలీస్, వ్యవసాయ శాఖల అధికారులతో టీమ్ ఏర్పాటు చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారులను ఆదేశించారు.ప్రతిరోజు తప్పనిసరిగా మండల లెవెల్ టాస్క్ ఫోర్స్ టీమ్స్, మండల విత్తన డీలర్ల షాపులను తనిఖీ చేయాలని, రోజువారి రైతులకు విక్రయించే రిజిస్టర్లను పరిశీలించాలని, రైతులకు విత్తనాల విక్రయించేటప్పుడు రసీదు ఇస్తున్నారా లేదా అని అంశాన్ని పరిశీలించాలని మండల లెవెల్ టాస్క్ ఫోర్స్ టీమ్ ను ఆదేశించారు.ఒకే రకమైన విత్తనాలు కావాలని డిమాండ్ లేదని, కావున విత్తన డీలర్లు కృత్రిమ కొరత సృష్టించకూడదని, నాణ్యమైన విత్తనాలు మాత్రమే రైతులకు అమ్మాలని సూచించారు. చెక్ పోస్టుల దగ్గర కల్తీ విత్తనాల సరఫరాపై నిఘా ఉంచి కల్తీ విత్తనాలు జిల్లాలోకి ప్రవేశించకుండా అందరి అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతర ఎస్పీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ గత సీజన్లలో నకిలీ విత్తనాలు అమ్మిన వారిని కూడా ఎంక్వయిరీ చేస్తూ నిఘా పెట్టాలని, నకిలీ విత్తనాలు అమ్మే వారిపై నిఘా పెట్టాలని టాస్క్ ఫోర్స్ ఆదేశించారు.స్టేట్ చెక్ పోస్టులు, డిస్టిక్ బోర్డర్ చెక్ పోస్టుల వద్ద నిఘా పటిష్టం చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్పెషల్ ఆఫీసర్లు, ఆర్డీవోలు, తహశీల్దార్లు, వ్యవసాయ అధికారులు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

భారీ వర్షంతో జలమయమైన గుమ్మడవల్లి

కొండమల్లేపల్లి జూన్ 3 జనంసాక్షి : కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని గుమ్మడవల్లి గ్రామంలో ఆదివారం రాత్రి అకస్మాత్తుగా కురిసిన భారీ వర్షానికి ఇళ్లల్లో నీళ్లు చేరి పలు కాలనీలు జలమయమయ్యాయి గ్రామంలోని కాల్వపల్లి రోడ్డులో గల తోలమడుగు, బొడ్రాయి, పీర్ల కొట్టం బజార్లు,ఆంజనేయ స్వామి దేవాలయ కాలనీ, పురాతన శివాలయం కాలనీల ఏరియాలో డ్రైనేజీలు లేకపోవడం లోతట్టు కాలనీలు కావడంతో ఒక్కసారిగా కురిసిన భారీ వర్షానికి నీళ్లన్నీ ఇళ్లలోకి రావడంతో రాత్రంతా ప్రజలు నిద్రపోకుండా కరెంటు, వర్షపు నీళ్లు, పాముల భయంతో ప్రజలంతా నిద్ర లేకుండా భయభ్రాంతులకు గురయ్యారు ఒకపక్క భారీ వర్షంతో నీళ్లన్నీ ఇళ్లల్లోకి రావడం మరో ప్రక్క కరెంటు లేకపోవడం అందులో రాత్రి సమయం కావడంతో మహిళలు చిన్నారులు వృద్ధులు భయంతో నిద్రలేని రాత్రిని గడిపారు ఒక్క రాత్రి కురిసిన భారీ వర్షానికే ఇళ్లల్లోకి నీళ్లు రావడంతో వర్షాకాలం సమీపిస్తుండడంతో ఇంకా భారీ వర్షాలు పడితే తమ పరిస్థితి ఏంటని ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు అధికారులు ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి గుమ్మడపల్లి గ్రామంలో తోలమడుగు ఏరియాతో సహా గ్రామం మొత్తం డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు డ్రైనేజీ సమస్య పరిష్కారం కాకపోతే రాబోయే రోజుల్లో ప్రజలకు భారీగా ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందని అధికారులు ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి గ్రామంలో ఉన్న డ్రైనేజీ సమస్యతోపాటు మౌలిక సమస్యలను పరిష్కరించాలని గ్రామ ప్రజలందరూ ముక్తకంఠంతో కోరుకుంటున్నారు గుమ్మడవల్లి గ్రామం రాజకీయాలకు సంచలనం అని ఎంతోమంది రాజకీయ నాయకులు గ్రామ అభివృద్ధికి తోడ్పాటును అందించారని గుమ్మడపల్లి గ్రామంలో రాజకీయాలు ప్రారంభించిన వారు దేవరకొండ నియోజకవర్గం, జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు వారి విలువైన సేవలు అందిస్తూ మంచి పేరు ప్రతిష్టలు పొందుతున్నారని అలాంటి గుమ్మడవల్లి గ్రామంలో నేడు డ్రైనేజీ, సీసీ రోడ్డు, నీళ్ల సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారని వెంటనే అధికారులు ప్రజాప్రతినిధులు అప్రమత్తమై గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని గుమ్మడవల్లి గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

రమేష్ స్కై స్కూల్ విద్యార్థికి

పాలిసెట్లో రాష్ట్రస్థాయ ర్యాంక్

పెనుబల్లి ,జూన్ 3 (జనం సాక్షి): ఖమ్మం జిల్లా చరిత్రలో మొట్టమొదటిసారిగా పాలీసెట్ లొ పెనుబల్లి రమేష్ స్కై స్కూల్ విద్యార్థి తూమాటి హరీష్ 120 /120 మార్కులు సాధించి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించాడు, రమేష్ స్కై స్కూల్ స్థాపించిన మొదటి సంవత్సరంలోనే పదో తరగతి లో పదికి పది సాధించిన విద్యార్థి తూమాటి హరీష్ అదే పాఠశాలలో కోచింగ్ తీసుకొని రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించి ఉత్తమమైన ప్రతిభ కనబరిచి పాలీసెట్ ర్యాంకు సాధించడం పట్ల ప్రిన్సిపాల్, కరెస్పాండెంట్ కురి వేటి రమేష్ బాబు హర్షం వ్యక్తం చేశారు,అదే స్కూల్ కు చెందిన విద్యార్థులు వి.ఉదయశ్రీ 159 ర్యాంకు ,ధనుష్ దత్తు 625 ర్యాంకు సాధించారు. అదే పాఠశాలకు చెందిన మరో 20 మంది విద్యార్థులు 10వేల లోపు ర్యాంకులను కూడా సాధించడం పట్ల ఉపాధ్యాయులు విద్యార్థులు బాణసంచా పేల్చిహర్షం వ్యక్తం చేశారు.

శాసన మండలి ఉపఎన్నిక కౌంటింగ్ లో షిఫ్ట్ ల వారీగా విధులు

మొదటి రౌండ్ నుండి చివరి రౌండ్ వరకు సహనంతో అప్రమత్తంగా పని చేయాలి - గంట ముందే కౌంటింగ్ సిబ్బంది రిపోర్ట్ చేయాలి

నలగొండ బ్యూరో, జూన్ 3 (జనం సాక్షి) : సిబ్బంది సెల్ ఫోన్ లకు అనుమతి లేదు, బయట నుండి ఎటువంటి వస్తువులను తీసుకు రావద్దు, కౌంటింగ్ పై శిక్షణ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి నల్గొండ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన అన్నారు. సోమ వారం నల్గొండ జిల్లా కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్లో వరంగల్-ఖమ్మం-నల్గొండ శాసన మండలి ఉప ఎన్నిక లెక్కింపు ప్రక్రియపై కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం జరిగింది. కౌంటింగ్ ప్రక్రియ లో ఎవరెవరి విధులు ఎలా ఉన్నాయి. వాటిని ప్రాసెస్ ప్రకారం ఎలా చేయాలనే దానిపైన శిక్షణ జరిగింది. శిక్షణ సందర్భంగా కౌంటింగ్ సిబ్బంది ఎంత వేగంగా జాగ్రత్తగా పనిచేస్తే అంత వేగంగా ఫలితాలు వస్తాయని అన్నారు. రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన. కౌంటింగ్ సిబ్బందికి షిఫ్ట్ ల వారీగా విధులను కేటాయించామని, ప్రతి ఒక్కరూ గంట ముందు గానే రిపోర్ట్ చేయాలని ఆదేశించారు.కౌంటింగ్ విధుల్లో పాల్గొనడానికి వచ్చేవారు సెల్ఫోన్లు తీసుకురావద్దని,బయటి నుండి ఎటువంటి వస్తువులు తీసుకురావద్దని, ఎటువంటి డ్రింక్స్ కూడా తీసుకురావద్దని తెలిపారు. కౌంటింగ్ నిర్వహించే సందర్భంలో ఒకరినొకరు గౌర వించుకొని కలిసిమెలిసి పని చేయాలన్నారు. ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు కావడంతో ఫలితం రావడానికి సమయం పడుతున్నందున మొదటి రౌండ్ నుండి చివరి రౌండు వరకు అప్రమత్తత తో సహనంగా ఉండాలని కోరారు. ఈ కార్య క్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్, పులి చింతల స్పెషల్ కలెక్టర్ నటరాజన్, డి ఆర్ డి ఎ పి డి నాగిరెడ్డి, శిక్షణా కార్యక్రమాల నోడల్ ఆఫీసర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్, గిరిజన అభివృద్ధి శాఖ అధికారి రాజ్ కుమార్, ట్రైనర్ బాలు లు పాల్గొన్నరు.

ఓట్ల లెక్కింపును సజావుగా

ఎలాంటి తప్పు లేకుండా నిర్వహించాలి

ఎన్నికల సంఘం జిల్లా పరిశీలకులు మనోజ్ కుమార్ రావు సూర్యవంశం

నల్లగొండ బ్యూరో,జూన్,03,(జనం సాక్షి) నేడు నల్గొండ పట్టణ సమీపంలోని అనిశెట్టి దుప్పలపల్లి ఉన్న గోదాంలో నిర్వహించనున్న పార్లమెంటు ఎన్నికల ఓట్ల లెక్కింపును సజావుగా,ఎలాంటి తప్పులు లేకుండా నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం జిల్లా పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశి అన్నారు.సోమవారం ఆయన ఎన్నికల ఓట్ల లెక్కింపు పరిశీలకులు ఉపేంద్ర కుమార్ తో కలిసి దుప్పలపల్లి గోదాంలో పార్లమెంటు ఎన్నికల ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను,అలాగే కౌంటింగ్ కేంద్రాలను తనిఖీ చేసి ఏర్పాట్లను పరిశీలించారు.ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందే అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు.ఓట్ల లెక్కింపుకు సంబంధించిన వివరాలను రౌండ్ల వారిగా మీడియాకు, ప్రజలకు తెలిసే విధంగా ముఖ్యమైన ప్రాంతాలలో పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేయాలని చెప్పారు.అలాగే కౌంటింగ్ కేంద్రంలో ఏజెంట్లు,అభ్యర్థులు, సిబ్బంది అలాగే కౌంటింగ్ హాల్ ఇంచార్జు తదితరులకు చేసిన ఏర్పాట్లను తనిఖీ చేశారు.వీరి వెంట రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,ఇతర జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

గంజాయి రవాణా చేసే వారిపై ఉక్కుపాదం మోపాలి :ఎస్పీ రోహిత్ రాజు

జిల్లాలో గంజాయి నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ

కొత్తగూడెం, జూన్3(జనం సాక్షి) గంజాయి రవాణా చేసే వారిపై ఉక్కు పాదం మోపాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశించారు.సోమవారం రోజు ఎస్పీ కార్యాలయంలో అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.గంజాయి అక్రమ రవాణాను నిర్మూలించేందుకు పటిష్టమైన ప్రణాళిక రూపొందించాలన్నారు. జిల్లా సరిహద్దులో ఉన్న ఇతర జిల్లాల, రాష్ట్రాల పోలీస్ అధికారులతో సమన్వయం పాటిస్తూ సమాచారాన్ని సేకరించి గంజాయి రవాణాను పూర్తిగా అరికట్టాలన్నారు.గంజాయి రవాణా లో పట్టుబడిన నిందితులకు త్వరితగతిన శిక్ష పడేలా కృషి చేయాలని సూచించారు.గంజాయి లాంటి మత్తు పదార్థాలను నిర్మూలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన టీఎస్ ఎన్ ఏ బి సూచనలతో నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్,చత్తిస్ఘడ్,ఒరిస్సా రాష్ట్రాల నుండి గంజాయిని తెలంగాణ,మహారాష్ట్ర,కర్ణాటక రాష్ట్రాలకు రవాణా చేసేందుకు అక్రమార్కులు ప్రయత్నిస్తున్నారని వెల్లడించారు .గంజాయి రవాణా గురించి ఎవరికైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఈ సందర్భంగా ఎస్పీ కోరారు.

క్రోనాక్స్ ల్యాబ్ సైన్సెస్ ఐపీఓ ప్రారంభం..



దిల్లీ: స్పెషాలిటీ కెమికల్ కంపెనీ క్రోనాక్స్ ల్యాబ్ సైన్సెస్ ఐపీఓ సోమవారం ప్రారంభమైంది. జూన్ 5న షేర్ల సబ్‌స్క్రిప్షన్ ప్రక్రియ ముగియనుంది.

షేరు ధరల శ్రేణిని రూ.129-136గా నిర్ణయించింది. మదుపర్లు కనీసం 110 షేర్లపై (ఒక లాట్) రూ.14,960 పెట్టుబడిగా పెట్టాల్సి ఉంటుంది.

ఈ ఐపీఓలో పూర్తి షేర్లు ఆఫర్ ఫర్ సేల్ కింద అందుబాటులో ఉండనున్నాయి. ఎలాంటి కొత్త షేర్లను జారీ చేయడం లేదు. గరిష్ఠ ధర వద్ద రూ.130.15 కోట్లు సమీకరించనుంది. ఈ నిధులన్నీ షేర్లు విక్రయించనున్న ఇన్వెస్టర్లు, ప్రమోటర్లకే చెందనున్నాయి. వడోదర కేంద్రంగా పనిచేస్తున్న క్రోనాక్స్ కొంత ప్రత్యేక రసాయనాలను తయారుచేస్తోంది. ఫార్మా, బయోటెక్, శాస్త్ర పరిశోధనలు - పరీక్షలు, వ్యక్తిగత సంరక్షణ, అగ్రోకెమికల్స్, పశువుల ఆరోగ్యం, మెటలర్జీ వంటి పరిశ్రమల్లో వీటిని ఉపయోగిస్తారు.

వడోదరలో క్రోనాక్స్ ల్యాబ్‌కు (%ఖతీశీఅశీఇ ఖ్ఖుఎ ఖ్ఎఅవఅఎవం ఖ్ఖూ%) మూడు పరిశోధన, తయారీ కేంద్రాలున్నాయి. దహేజ్‌లో మరో తయారీ యూనిట్‌ను ఏర్పాటుచేయడానికి స్థలం కొనుగోలు చేసింది. అమెరికా, యూకే, మెక్సికో, ఆస్ట్రేలియా, ఈజిప్టు సహా దాదాపు 20కి పైగా దేశాలకు ఈ కంపెనీ తమ ఉత్పత్తులను ఎగుమతి చేస్తోంది. పబ్లిక్ ఇష్యూలో అందుబాటులో ఉన్న షేర్లలో సగం అర్హత గల సంస్థాగత మదుపర్లు, 35 శాతం రిటైల్ మదుపర్లు, 15 శాతం సంస్థాగతేతర మదుపర్లకు రిజర్వ్ చేశారు.



మోదీ 3.0 లోడింగ్.. సూచీలు ఫుల్ స్వింగ్..!

✓ ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ లాభాల్లో ముగిశాయి. సోమవారం నాటి ట్రేడింగ్‌లో సరికొత్త రికార్డులను నమోదు చేశాయి. కేంద్రంలో భాజపా నేతృత్వంలోని ఎన్డీయే కూటమి మరోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయబోతోందన్న ఎగ్జిట్ పోల్స్ అంచనాలతో దలాల్ స్ట్రీట్‌లో బుల్ రంకెలేసింది. దీనికి జీడీపీ గణాంకాలు, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు తోడవ్వడం మరింత బూస్ట్ ఇచ్చింది. దీంతో ఆరంభం నుంచి మార్కెట్లు ముగిసేవరకు అదే దూకుడు కొనసాగింది. సూచీల లాభాల పరుగుకు రికార్డులు బద్ధలయ్యాయి. మునుపెన్నడూ చూడని సరికొత్త గరిష్ఠాలను సూచీలు నమోదు చేశాయి. సెన్సెక్స్ తొలిసారి 76,400 మార్కును అందుకోగా.. నిఫ్టీ సైతం 23,200 ఎగువన ముగిసింది. మదుపరుల సంపదగా భావించే బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.12.50 లక్షల కోట్ల మేర పెరిగింది.

సెన్సెక్స్ ఉదయం 76,583.29 పాయింట్ల వద్ద భారీ లాభాల్లో ప్రారంభమైంది. ఆరంభంలోనే దాదాపు 2,700 పాయింట్లు లాభంతో ప్రారంభమవడంతో ఈ ఉత్సాహం కాసేపే అనుకున్నారు. కానీ ఎక్కడా తగ్గేదేలా అన్నట్లుగా దూకుడు సాగింది. ఇంట్రాడేలో 76738.89 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 2,507 పాయింట్ల లాభంతో 76,468.78 వద్ద ముగిసింది. నిఫ్టీ 733.20 పాయింట్ల లాభంతో 24,263.90 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.14గా ఉంది.

సెన్సెక్స్‌లో హెచ్‌సీఎల్ టెక్, సన్‌ఫార్మా, ఏషియన్ పెయింట్స్, నెస్లే ఇండియా, ఇన్ఫోసిస్ షేర్లు మినహా అన్ని షేర్లూ లాభాల్లో ముగిశాయి. ముఖ్యంగా ఎన్టీపీసీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఎల్ అండ్‌టీ, యాక్సిస్ బ్యాంక్ భారీ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 80.71 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు ధర 2,349 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

భారీ లాభాల్లో అదానీ స్టాక్స్: సోమవారం నాటి ట్రేడింగ్‌లో అదానీ గ్రూప్ స్టాక్స్ పరుగులు తీశాయి. ఆ గ్రూప్‌నకు చెందిన 10 లిస్టెడ్ కంపెనీలూ లాభాల్లో ముగిశాయి. అదానీ పవర్ అత్యధికంగా 16 శాతం మేర లాభపడింది. అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ 10.61, అదానీ ఎనర్జీ సొల్యూషనస్ 9.15 శాతం చొప్పున లాభపడ్డాయి. మిగిలిన స్టాక్స్ కూడా 3-8 శాతం మధ్య లాభపడ్డాయి.

తొలి ప్రభుత్వరంగ సంస్థగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

దిల్లీ: ప్రభుత్వరంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అరుదైన మైలురాయి సాధించింది. సోమవారం ఎస్‌బీఐ షేర్లు రాణించడంతో బ్యాంక్ మార్కెట్ విలువ ఒక్కసారిగా రూ.8 లక్షల కోట్లు దాటింది. ఈ ఘనత సాధించిన తొలి ప్రభుత్వరంగ సంస్థ ఎస్‌బీఐనే కావడం విశేషం. ఇంతకుముందు రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా కన్సల్టెన్సీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, ఇన్ఫోసిస్, ఐసీఐసీఐ బ్యాంక్ ఈ మైలురాయిని అందుకున్నాయి.దేశంలో మరోసారి ఎన్డీయే ప్రభుత్వం రాబోతోందన్న ఎగ్జిట్ పోల్స్ అంచనాలతో సోమవారం మార్కెట్లు భారీగా లాభపడ్డాయి. ఈ క్రమంలోనే ఎస్‌బీఐ షేర్లు కూడా రాణించాయి. ఓ దశలో షేరు విలువ రూ.912 చేరగా.. చివరికి 9.48 శాతం లాభంతో 909.05 వద్ద ముగిసింది. ఈ క్రమంలోనే రూ.8 లక్షల కోట్ల మార్కెట్ విలువను ఎస్‌బీఐ అందుకుంది. 2021 సెప్టెంబర్ తర్వాత ఎస్‌బీఐకిదే అత్యధిక ఒక్కరోజు లాభం కావడం గమనార్హం. గత ఏడాదిలో షేరు విలువ 40 శాతం మేర పెరిగింది.

స్థిరంగా బజాజ్ ఆటో అమ్మకాలు

దిల్లీ: పుణెకు చెందిన ప్రముఖ వాహన తయారీ సంస్థ బజాజ్ ఆటో అమ్మకాలు 2024, మే నెలలో 3,55,323 యూనిట్లుగా నమోదయ్యాయి. గతేడాది ఇదే సమయంలో 3,55,148 యూనిట్లను కంపెనీ విక్రయించింది. ఈ మేరకు కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. 2023 మే నెలలో విక్రయించిన 2,28,401 యూనిట్లతో పోలిస్తే, మొత్తం దేశీయ విక్రయాలు (వాణిజ్య వాహనాలతో సహా) గత నెలలో 1 శాతం క్షీణించి 2,25,087 యూనిట్లకు పడిపోయాయి. 2024 మే నెలలో ఎగుమతులు 3 శాతం పెరిగి 1,30,236 యూనిట్లకు చేరాయి. గతేడాది మే నెలలో విదేశీ మార్కెట్లకు 1,26,747 వాహనాలను ఎగుమతి చేసింది.

మాల్దీవుల నిషేధం వేళ ఇజ్రాయెల్ ఎంబసీ పోస్టు

గాజాలో పాలస్తీనియన్లకు మద్దతుగా ఇజ్రాయెల్ పౌరులు తమ దేశంలోకి రాకుండా నిషేధం విధించేందుకు మాల్దీవులు సిద్ధమైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో భారత్ గురించి ప్రస్తావిస్తూ మన దేశంలోని ఇజ్రాయెల్ ఎంబసీ ఎక్స్(ట్విటర్) వేదికగా స్పందించింది. భారత్‌లోని బీచుల్లో పర్యటించండని తన ప్రజలకు సూచించింది. అలాగే ఆయా బీచ్‌ల ఫొటోలు షేర్ చేసింది.''ఇజ్రాయెల్ పర్యటకులపై మాల్దీవులు నిషేధం విధించాలని యోచిస్తోన్న తరుణంలో.. భారత్‌లోని కొన్ని బీచ్‌ల వివరాలు మీకోసం. వాటి వద్దకు మీకు ఆత్మీయ స్వాగతం లభిస్తుంది. అద్భుతమైన ఆతిథ్యం ఉంటుంది. మన దౌత్యవేత్తలు చేసిన పర్యటనల ఆధారంగా ఈ వివరాలు అందిస్తున్నాం'' అంటూ ఇజ్రాయెల్ దౌత్య కార్యాలయం స్పందించింది. లక్షద్వీప్, గోవా, అండమాన్ అండ్ నికోబార్ దీవులు, కేరళలోని బీచ్‌ల ఫొటోలను షేర్ చేసింది. మరోవైపు ఇజ్రాయెల్ కాన్సుల్ జనరల్ కొబ్బి షోషాని మరో పోస్టు పెట్టారు. దానికి జనవరిలో మోదీ లక్షద్వీప్ పర్యటన ఫొటోలను రీపోస్టు చేశారు. ''మాల్దీవుల ప్రభుత్వ నిర్ణయానికి ధన్యవాదాలు. ఇప్పుడు మా ప్రజలు భారత్‌లోని అందమైన బీచ్‌ల్లో పర్యటిస్తారు'' అని మాల్దీవుల నిర్ణయంపై ఘాటుగా వ్యాఖ్యలు చేశారు.తమ దేశంలోకి ఇజ్రాయెల్ పౌరులు రాకుండా నిషేధం విధించేందుకు సిద్ధమైన మాల్దీవులు ఆ దిశగా ఆ దేశ మంత్రిమండలి ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఇజ్రాయెల్ పాస్‌పోర్టు ఉన్న పౌరులను దేశంలోకి రాకుండా చేసేందుకు చట్టప్రకారం సవరణ చేస్తామని మంత్రి మండలి సమావేశం అనంతరం ఆ దేశ హెూం మంత్రి అలీ తెలిపారు. ఏటా 10 లక్షల మంది పర్యటకులు మాల్దీవులను సందర్శిస్తారు. ఇందులో 15 వేల మంది ఇజ్రాయెల్ పర్యటకులు ఉంటారు. ఇదిలాఉంటే.. ఈ ఏడాది ప్రారంభంలో లక్షద్వీప్ ను సందర్శించిన ప్రధాని నరేంద్ర మోదీ.. సాహసాలు చేయాలనుకున్నవారు ఇక్కడికి రావాలని పిలుపునిచ్చారు. దీనిపై మాల్దీవుల మంత్రులు అక్కసు వెళ్లగక్కారు. ఈ తర్వాత రెండు దేశాల మధ్య దౌత్యపరమైన ఒడుదొడుకులు చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలోనే మనకు అనుకూలంగా ఇజ్రాయెల్ స్పందన వచ్చింది.

సీనియర్ సిటిజన్ల ఎఫ్‌డీలపై అత్యధిక వడ్డీ రేట్లు ఇచ్చే బ్యాంకులివే..

డబ్బును రిస్క్ లేని పథకాలలో పెట్టుబడి పెట్టడానికి బ్యాంకు డిపాజిట్లు అత్యంత అనువైన ఆప్షన్ అని చెప్పవచ్చు. ముఖ్యంగా, రిస్క్‌కు దూరంగా ఉండే సీనియర్ సిటిజన్లకు బ్యాంకు డిపాజిట్లు మరింత మెరుగైన ఆప్షన్.సాధారణ డిపాజిట్లతో పోలిస్తే, సీనియర్ సిటిజన్లకు దాదాపుగా అన్ని బ్యాంకులు 0.50% అదనపు వడ్డీని అందిస్తున్నాయి. రూ.2 కోట్ల లోపు ఎఫ్‌డీలపై సీనియర్ సిటిజన్ల పొందగల వడ్డీ రేట్లు కింద ఉన్నాయి. 1, 3, 5 ఏళ్ల ఎఫ్‌డీలపై వడ్డీ రేట్లను ఇక్కడ చూడండి.ఈ డేటా 2024, మే 29 నాటిది.గమనిక: అన్ని బ్యాంకుల ఎఫ్‌డీలపై రూ.5 లక్షల వరకు డిపాజిట్ ఇన్సూరెన్స్ క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్(%ణ×జ+జ%) రక్షణ ఉంటుంది. మీరు ఈ బ్యాంకుల్లో డిపాజిట్ చేసేటప్పుడు వడ్డీతో కలిపి రూ.5 లక్షల లోపు మొత్తం ఉండేలా జాగ్రత్త పడాలి. డిపాజిట్ పరిధి రూ.5 లక్షల లోపు ఉంటేనే మీరు పూర్తి ఆర్థిక రక్షణలో ఉన్నట్లుగా భావించాలి. పెరుగుతున్న వడ్డీ రేట్లపై ఆశతో స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల్లో అధిక మొత్తంలో డిపాజిట్ చేయకపోవడం ఎల్లప్పుడూ మంచిదే.

ఓట్ల కౌంటింగ్ ప్రక్రియ.. ఎలా ఉంటుందంటే!

ఎన్నికల నిర్వహణ అనేది సవాళ్లతో కూడుకున్న ప్రక్రియ. కట్టుదిట్టమైన భద్రత, అధికారుల సమన్వయంతో ఎంత పకడ్బందీగా నిర్వహిస్తారో.. కౌంటింగ్ ప్రక్రియకూ అంతే జాగ్రత్తలు తీసుకుంటారు. ముఖ్యంగా లెక్కింపు కోసం ఈసీ నిర్దేశించిన నిబంధనలను కచ్చితంగా పాటించాల్సి ఉంటుంది. జూన్ 4న సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు నేపథ్యంలో ఆ ప్రక్రియను ఓసారి పరిశీలిస్తే..ఎన్నికల నిర్వహణ నిబంధనలు 1961లోని 'రూల్ 54ఏ' ప్రకారం.. పోస్టల్ బ్యాలెట్ పేపర్లను తొలుత లెక్కిస్తారు.రిటర్నింగ్ ఆఫీసర్ టేబుల్ వద్ద వీటిని మొదలు పెడతారు. పోస్టల్ బ్యాలెట్‌ల లెక్కింపు మొదలైన అరగంట తర్వాతే ఈవీఎంలలోని ఓట్లను లెక్కింపు ప్రారంభించాల్సి ఉంటుంది. ఒకవేళ ఆ నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ పేపర్లు లేకుంటే నిర్దేశించిన సమయానికే ఈవీఎంలలో ఓట్ల లెక్కింపు మొదలుపెట్టాలి. కౌంటింగ్‌కు ఫారం 17సీతోపాటు ఈవీఎంలలోని కంట్రోల్ యూనిట్ (సీయూ) మాత్రమే అవసరం. సీయూల నుంచి ఫలితాన్ని నిర్ధారించే ముందు.. పేపర్ సీల్ చెదిరిపోకుండా జాగ్రత్తగా చూసుకోవాలి. అనంతరం మొత్తం పోలైన ఓట్లను.. ఫారం 17సీలో పేర్కొన్న సంఖ్యతో సరిపోవాలి. లెక్కింపు తర్వాత ఆ ఫలితాన్ని తొలుత కౌంటింగ్ సూపర్‌వైజర్, మైక్రో అబ్జర్వర్, కౌంటింగ్ ఏజెంట్లకు చూపించాలి. ప్రతి కంట్రోల్ యూనిట్‌లో అభ్యర్థి వారీగా వచ్చిన ఫలితాన్ని ఫారం 17సీలోని పార్టు-2లో నమోదు చేయాలి. కంట్రోల్ యూనిట్‌లోని డిస్‌ప్లే ప్యానెల్‌పై ఒకవేళ ఫలితం కనిపించకుంటే.. అన్ని సీయూల లెక్కింపు పూర్తైన తర్వాత, ఆయా వీవీ ప్యాట్‌లలోని స్లిప్పులను లెక్కించాలి. ప్రతి పోలింగ్ స్టేషన్‌కు చెందిన ఫారం 17సీని.. తుది ఫలితాన్ని కంపైల్ చేస్తున్న అధికారికి పంపించాలి. ఆయన వాటిని ఫారం 20లో పొందుపరుస్తారు. కంట్రోల్ యూనిట్‌లలో ఓట్ల లెక్కింపు పూర్తైన తర్వాతే వీవీప్యాట్ స్లిప్పుల కౌంటింగ్ మొదలుపెట్టాలి. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం/లోక్‌సభ పరిధిలోని ఒక్కో అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి ఐదు పోలింగ్ స్టేషన్లను ర్యాండమ్‌గా ఎంపిక చేసుకొని.. వాటిలోని ఒక్కో వీవీప్యాట్‌లోని స్లిప్పులను లెక్కించాల్సి ఉంటుంది. తిరస్కరణకు గురైన పోస్టల్ బ్యాలెట్‌ల సంఖ్య కంటే గెలుపు మార్జిన్ తక్కువగా ఉన్నట్లయితే.. అటువంటి సమయంలో రిజెక్టయిన పోస్టల్ బ్యాలెట్‌లను మరోసారి తప్పనిసరిగా పున పరిశీలించాలి. ఆ తర్వాతే తుది ఫలితం వెల్లడించాలి. ఇద్దరు అభ్యర్థులకు సమాన ఓట్లు వచ్చినట్లయితే.. డ్రా తీసి ఫలితం ప్రకటిస్తారు.

జనంసాక్షి
జాతీయం అంతర్జాతీయం

ఉ.కొరియా వర్సెస్ ద.కొరియా.. 'మిలటరీ డీల్' రద్దుకు 'సై'

ఉత్తర, దక్షిణ కొరియాల మధ్య మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తమ భూభాగంలో చెత్త, వ్యర్థాలతో కూడిన వందల బెలూన్లను ఉత్తర కొరియా జారవిడవడాన్ని తీవ్రంగా పరిగణించిన దక్షిణ కొరియా ప్రతిచర్యలకు ఉపక్రమించింది.

ఇందులోభాగంగా కిమ్ రాజ్యంతో చేసుకున్న మిలిటరీ ఒప్పందానికి మంగళం పాడనున్నట్లు పేర్కొంది. ఇరుదేశాల మధ్య పరస్పర విశ్వాసం పునరుద్ధరణ జరిగేవరకు 'సెప్టెంబర్ 19 మిలటరీ ఒప్పందం'ను నిలిపివేయాలని కేబినెట్‌కు చెప్పనున్నట్లు దక్షిణ కొరియా నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ వెల్లడించింది.

వారం రోజులుగా దక్షిణ కొరియా భూభాగంలోకి చెత్త, మురికితో కూడిన వందల సంఖ్యలో బెలూన్లను ఉత్తర కొరియా జారవిడిచింది. ఇప్పటివరకు మొత్తంగా వెయ్యికిపైగా బెలూన్లను వేసినట్లు అంచనా. దక్షిణ కొరియా కార్యకర్తలు తమ భూభాగంలో కరపత్రాలు వెదజల్లినందుకు ప్రతిగా ఉత్తర కొరియా వీటిని పంపించినట్లు సమాచారం. వీటిని ప్రతిచర్యగా పేర్కొన్న కిమ్ సామ్రాజ్యం.. అవసరమైతే మరిన్ని పంపిస్తామని హెచ్చరించింది. పొరుగు దేశ చర్యలపై తీవ్రంగా మండిపడిన దక్షిణ కొరియా.. అవి అసంబద్ధమైన, దిగజారుడు చర్యలని పేర్కొంది.

ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో 2018లో ఇరుదేశాలు ఓ సైనిక ఒప్పందం చేసుకున్నాయి. సరిహద్దులో కవ్వింపులు, శత్రుత్వాలు తీవ్రతరం కాకుండా నివారించడం, ఉద్రిక్తతలను తగ్గించడమే లక్ష్యంగా వీటిపై సంతకాలు చేశాయి. అయితే, గతేడాది ఉ.కొరియా నిఘా ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన సియోల్.. ఈ ఒప్పందాన్ని పాక్షికంగా నిలిపివేస్తున్నట్లు తెలిపింది. తాజాగా దానికి పూర్తి ముగింపు పలికేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించింది. ఉత్తర కొరియా కూడా ఆ ఒప్పందాన్ని తామూ గౌరవించడం లేదని పేర్కొనడం గమనార్హం.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
04 జూన్ 2024
తెలంగాణ

ఎన్నికల కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాటు..

- 733 మంది అధికారులు, సిబ్బంది, 06 స్పెషల్ పార్టిలు, 02 ప్లటూన్ ల కేంద్ర బలగాలతో బందోబస్తు..
- ఓట్ల లెక్కింపు అనంతరం ఎలాంటి విజయోత్సవ ర్యాలీలకి అనుమతి లేదు..
- పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్..

రామగిరి, జూన్ 3, (జనంసాక్షి):
రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిది లోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల ప్రజలకు, ఎన్నికల సిబ్బంది, వివిద రాజకీయ పార్టీల అభ్యర్ధులు మరియు వారి ప్రధాన ఏజంట్లకు మరియు కౌంటింగ్ చేయు సిబ్బంది అందరికీ తెలియజేయునది ఏమనగా తేది 04-06-2024 (మంగళవారం) నాడు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు పెద్దపల్లి జిల్లాలో రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని %జీమీఖ% కాలేజీ, అలాగే మంచిర్యాల జిల్లాలో హైజా ఇంజనీరింగ్ ముల్కల యందు ఉన్నందున ప్రజల%శీ%దరు సహకరించగలరు.మంచిర్యాల జోన్ ఐజా ఇంజనీరింగ్ కళాశాల లోని కౌంటింగ్ సెంటర్ వద్ద ఏసీపీ-05, సీఐ - 14, ఎస్ఐ లు - 40,ఏఎస్ఐ / హెడ్ కానిస్టేబుల్- 112, కానిస్టేబుల్స్-96, ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ / ఉమెన్ కానిస్టేబుల్స్ 21, హెూంగార్డ్స్ -80, మొత్తం 368 మరియు స్పెషల్ పార్టీలు03,1 ప్లటూన్ కేంద్ర బలగాల సిబ్బంది
పెద్దపల్లి జోన్ రామగిరి లోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల లోని కౌంటింగ్ సెంటర్ వద్ద ఏసీపీ-05, సీఐ - 16, ఎస్ఐ లు - 36, ఏఎస్ఐ / హెడ్ కానిస్టేబుల్- 99, కానిస్టేబుల్స్-102, ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ / ఉమెన్ కానిస్టేబుల్స్ 22, హెూంగార్డ్స్ -87, మొత్తం 365 మంది మరియు స్పెషల్ పార్టీలు03,... 1 ప్లటూన్ కేంద్ర బలగాల సిబ్బంది ని కౌంటింగ్ బందోబస్తు కు ఉపయోగించడం జరుగుతుంది.రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ లలో ముఖ్యంగా కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాలలో తేది: 04-06-2024 (మంగళవారం) ఉదయం 6 గంటల నుండి తేది: 05-06-2024 (బుదవారం) ఉదయం 6 గంటల వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుంది అని రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) ఉత్తర్వులు జారీ చేసారు. కావున ఈ సమయంలో 5 మంది కంటే ఎక్కువ వ్యక్తులు గుమ్మిగూడడం నిషేదం గలదు.కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాలలో 1 (ఒక) కిలోమిటర్ రేడియస్ వరకు ప్రజలు గుమిగూడవద్దు.ఎవ్వరూ కూడా టపాసులు కాల్చరాదు. టపాసులు కాల్చడం నిషేధించబడింది. కౌంటింగ్ ప్రాంతం వద్ద " పోలీస్ పికెట్" ఏర్పాటు చేయడం జరిగింది.రిటర్నింగ్ అధికారి జారీ చేసిన ఫోటో గుర్తింపు కార్డు భద్రతా సిబ్బందికి (సెక్యూరిటి వారికి) చూపిస్తేనే కౌంటింగ్ కేంద్రనికి లోనికి ప్రవేశం కలదు.మోబైల్ ఫోన్లు, అగ్గిపెట్టెలు, లైటర్ల వంటి నిషేధిత వస్తువులను కౌంటింగ్ హల్లోకి తీసుకెళ్లడానికి అవకాశం లేదు.గెలుపొందిన అభ్యర్ధులు డిసెంబర్ 04న విజయోత్సవ ర్యాలీలు నిషేదం. విజయోత్సవ ర్యాలీలకు నిర్వాహణకు సంబందిత పోలీస్ అధికారుల నుంచి రాత పూర్వకంగా అనుమతి పొందాల్సి ఉంటుంది.ప్రతీ ఒక్కరు పోలీసులకు మరియు రెవెన్యూ సిబ్బందికి మరియు కౌంటింగ్ చేయు సిబ్బంది కి సహకరించగలరు.ఎవరైన ఈ నియమ నిబంధనలు పాటించని యెడల వారిపై ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం చట్ట రిత్య చర్యలు తీసుకోనబడును.పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలో తేది: 04-06-2024 రోజున జరుగుతున్న పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమం ఉన్నందున ఈ కార్యక్రమానికి హజరయ్యే అధికార / అభ్యర్ధులు / ప్రధాన ఏజంట్లు / కౌంటింగ్ ఏజంట్లు / మీడియా ప్రతినిధులు పోలీసు వారు తెలియజేసిన ఈ ఎగువ సూచనల ప్రకారం పాటించాలని రామగుండం కమీషనరేట్ పోలీస్ తరపున విజ్ఞప్తి చేయుచున్నాము అన్నారు.ఈ ఓట్ల లెక్కింపు కార్యక్రమానికి హజరయ్యే అధికారులు / అభ్యర్ధులు / ప్రధాన ఏజంట్లు / కౌంటింగ్ ఏజంట్లు కళాశాలల ప్రధాన ద్వారం గుండా కౌంటింగ్ కేంద్రానికి వెళ్లాలి.పైన తెలిపిన సూచనలను ఎవ్వరైన అభ్యర్ధులు / ప్రధాన ఏజంట్లు / కౌంటింగ్ ఏజంట్లు దిక్కరించిన / ఇబ్బంది పెట్టిన వారిపై ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం చర్యలు తీసుకోబడును అని హెచ్చరించారు.

బండి సంజయ్, గంగుల కమలాకర్‌లను కలిసిన జగిత్యాల మున్నూరుకాపు సంఘం

కుల అభ్యున్నతికి అండగా ఉంటామని హామీ

జగిత్యాల్ బ్యూరో , జూన్ 03, (జనంసాక్షి):
మున్నూరుకాపు సంఘం జగిత్యాల జిల్లా కార్యవర్గం సోమవారం కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ లను వేరు వేరుగా వారి - వారి కార్యాల యాలలో మర్యాద పూర్వ కంగా కలిశారు. వారిని సన్మా నించి కృతజ్ఞతలు తెలిపారు.లిఈ సందర్భంగా ఎంపీ బండి సంజయ్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ లు జిల్లా అధ్యక్షుడు వొడ్నాల రాజశేఖర్, ప్రధాన కార్య దర్శి చిట్ల రమణలకు, కార్యవర్గానికి బండి సంజయ్, గంగుల కమలాకర్ లు శుభాకాంక్షలు తెలిపారు. మున్నూరు కాపుల అభ్యున్నతికి ఎల్లవేళలా మావంతు సహాయ సహకారాలు వుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది రాచకొండ శ్రీరాములు, మాజీ కౌన్సిలర్ లైశెట్టి వెంకన్న, బండారి విజయ్, జగిత్యాల కౌన్సిలర్ కూసరిఅనిల్, అత్తినేని నరేష్, వొడ్నాల రమేష్ అనంతుల మహేష్, చల్ల హరీశంకర్, తీగల వెంకన్న, ముద్దం శ్రీనివాస్, ప్రముఖ ఉద్యమ కారుడు చుక్క గంగారెడ్డి, జంగిలి కృష్ణా నందా రెడ్డి, ఆరే మల్లేశం, కొల్లూరి గంగాధర్, అక్కినేని నరేష్, మున్నూరు కాపు కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా సిపిఎం కార్యకర్తలకు, శ్రేణులకు రాజకీయ శిక్షణ తరగతులు

సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

ఖమ్మం అర్బన్, జూన్3(జనంసాక్షి)
జూన్ నెలంతా సిపిఎం కార్యకర్తలకు, శ్రేణులకు రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. పార్టీ రాజకీయ విద్యా విభాగం సమావేశం సోమవారం నాడు అప్జల్ అధ్యక్షతన సుందరయ్య భవనంలో జరిగింది. ఈ సమావేశం లో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ నేడు అధికారంలో వున్న మతోన్మాద పాలకులు, వారికి కొమ్ముగాస్తున్న కార్పొరేట్ వ్యక్తులు, సమాజాన్ని శాస్త్ర సాంకేతిక రంగాల నుండి దూరంగా మత భావాల వైపు మళ్లించే ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని, ప్రభుత్వం ప్రజలను చైతన్య భావాలవైపు మళ్ళించకుండా పక్కదారులు పట్టించే విధంగా సాహితీ, సాంస్కృతిక రంగాలను, ఎలక్ట్రానిక్ మీడియా, సినిమా రంగాలను తమ గుప్పెట్లో పెట్టుకుందని, ప్రతిదీ వ్యాపారం చేస్తున్నదని, దీని వల్ల ప్రజలలో శాస్త్రీ అవగాహన సన్నగిల్లి ఏ వర్గాల కోసం ప్రభుత్వ విధానాలు కొనసాగుతున్నాయో తెలుసుకోలేక పోతున్నారన్నారు. ఈ ప్రభుత్వ విధానాలను నిశితంగా పరిశీలించడం, స్పష్టమైన అవగాహన ఏర్పర్చుకోవల్సిన అవసరం అన్ని వర్గాలపై ప్రజలపై ఉందన్నారు. ప్రభుత్వ విధానాలపై శాస్త్రీయ అవగాహనతో, సంపూర్ణ పరిశీలనతో పత్రికలు, కవులు, కళాకారులు, సాహితీవేత్తలు ముందుకు వచ్చి, అభ్యుదయ భావాలతో, పోరాటోన్ముఖుల్కె ముందుకు సాగినప్పుడే ఈ పాల్గవర్గాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు బలోపేతం అవుతాయని అన్నారు. ఈ విష సంస్కృతిని నిలువరించాలంటే అందరూ శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చు కోవాలన్నారు. ఈ ఉద్దేశ్యంతోనే పార్టీ శ్రేణులకు వర్తమాన జాతీయ, రాష్ట్ర రాజకీయాలు, మతం%-%మతోన్మాదం, ఆర్థిక సంస్కరణలు వాటి ప్రభావం, భారత భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర అనే అంశాలపై రాజకీయ శిక్షణ తరగతులు గ్రామ, మండల స్థాయిలో జూన్ 1 నుండి 30వ తేదీ వరకు, జిల్లా స్థాయిలో జుల్కె రెండవ వారంలో నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ తరగతులు కార్యకర్తలలో సంపూర్ణ అవగాహన కల్పించడంతో పాటు, ప్రజా ఉద్యమాలలో మమేకమై పనిచేసేందుకు ఉపయోగపడ తాయని అన్నారు. నెల రోజులపాటు జరిగే రాజకీయ విద్య శిక్షణ తరగతులలో మొదటి విడత జూన్ 5వ తేదీన శిక్షణా తరగతులు బోధించే టీచర్లకు శిక్షణ శిబిరం సుందరయ్య భవనంలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శిలు, మండల ఇన్‌ఛార్జ్‌లు మరియు వివిధ అంశాలపై బోధించే టీచర్లు పాల్గొంటారని అన్నారు.ఈ సమావేశంలో రాజకీయ విద్య విభాగం జిల్లా కన్వీనర్ బండారు రమేష్, జిల్లా కమిటీ సభ్యులు టిఎల్ నరసయ్య, యర్రా శ్రీనివాసరావు, ఆర్టీసీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సమర్థవంతమైన విధులు ద్వారానే అద్భుత ఫలితాలు

ఎన్నికల నిర్వహణ లో పోలీస్ అధికారులు, సిబ్బంది కృషి అభినందనీయం

జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్

జగిత్యాల బ్యూరో , జూన్ 3,(జనంసాక్షి) జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఇన్సిడెంట్ ఫ్రీ గా లోక్ సభ ఎన్నికల నిర్వహణలో పోలీస్ అధికారులు, సిబ్బంది యొక్క కృషి అభినంద నీయమని జిల్లా ఎస్పీ గారు అన్నారు. ఈ రోజు స్థానిక విరుపాక్షి గార్డెన్ జిల్లా పోలీసుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా పూర్తిగా ప్రశాంత వాతావరణం లో ఎన్నికల విధుల నిర్వహణలో అధికారులు, సిబ్బంది శ్రమించిన తీరు స్ఫూర్తిదాయకంగా నిలిచిందని అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన రోజు నుండి పోలింగ్ ముగిసే వరకు అధికారుల, సిబ్బంది క్రమశిక్షణతో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించడం వల్లే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించడం జరిగింది అన్నారు. అవసరమైన ప్రదేశాల్లో చెక్ పోస్టు ఏర్పాటు చేసే తనిఖీ లు చేయడం ద్వారా అన్ని రకాల అక్రమ తరలింపులు అడ్డుకోవడం సాధ్య మైందని అన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో విధుల ను మరింత సమర్థవంతంగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ సందర్భంగా ఇన్సిడెంట్ ఫ్రీ ఎన్నికల నిర్వహణ లో కృషి చేసిన అధికారులకు, సిబ్బందికి ప్రశంస పత్రాలను అందజేశారు .ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు వినోద్ కుమార్ , భీమ్ రావు ,డిఎస్పి లు రవీంద్ర కుమార్, రఘు చంధర్, ఉమా మహేశ్వర రావు, మరియు డి సి ఆర్ బీ, ఎస్ బి , సి సి ఎస్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, నాగేశ్వర రావు, లక్ష్మీనారాయణ , రఫీక్ ఖాన్, మరియు సి.ఐ లు వేణుగోపాల్,రామ్ నరసింహారెడ్డి, రవి,సురేష్ ,నవీన్, మరియు ఎస్.ఐ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కౌంటింగ్ విధులు పకడ్బందీగా నిర్వహించాలి..

- కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్‌ఖాన్.. - కౌంటింగ్ సిబ్బంది తప్పనిసరిగా గుర్తింపు కార్డులను వెంట తీసుకునిరావాలి.. - కౌంటింగ్ హాల్స్ లోపలికి సెల్‌ఫోన్ అనుమతిలేదు.. - ప్రతి కంట్రోల్ యూనిట్‌లో మొత్తం ఓట్ల వివరాలు..ఫారం-17సి..పార్ట్-1తో సరిచూసుకోవాలి.. - జూన్ 4న ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభం.. - ఈవిఎం కౌంటింగ్ వివరాలను కౌంటింగ్ సూపర్వైజర్, మైక్రో అబ్జర్వర్లు వేర్వేరుగా నమోదు చేసుకోవాలి.. - కౌంటింగ్ నిర్వహణపై సంబంధిత అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్..

రామగిరి, జూన్ 3, (జనంసాక్షి):
పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ విధులను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ రామగిరిలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణపై సంబంధిత కౌంటింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా, అదనపు కలెక్టర్లు జే.అరుణ శ్రీ, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్, దివాకర్ లతో కలిసి పాల్గొన్నారు.కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ర్యాండమైజేషన్ చేపట్టి అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా కౌంటింగ్ సిబ్బందిని కేటాయించామని, కౌంటింగ్ రోజు ఉదయం 5 గంటలకు టేబుల్ వారీగా కౌంటింగ్ సిబ్బంది కేటాయింపు చేస్తామని అన్నారు. కౌంటింగ్ సిబ్బంది ఉదయం 5 గంటల వరకు తప్పనిసరిగా కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలని, సిబ్బంది తప్పనిసరిగా తమ గుర్తింపు కార్డులు తీసుకుని రావాలని, కౌంటింగ్ హాల్ లోపలికి సెల్ ఫోన్ అనుమతి ఉండదని, ఈ విషయాన్ని సిబ్బంది గమనించాలని కలెక్టర్ సూచించారు. జూన్ 4న ఉదయం 8 గంటలకు జేఎన్టీయు కళాశాల నందు పెద్దపల్లి పార్లమెంట్ పరిధి లోని పెద్దపల్లి, మంథని, రామగుండం , ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ లకు సంబంధించిన ఓట్ల లెక్కింపు ప్రారంభమవు తుందని అన్నారు.

ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ కౌంటింగ్ హాల్‌లో 14 టేబుల్స్ ఉంటాయని, వీటి వివరాలను కంప్యూటర్ లో నమోదు చేసేందుకు నలుగురు ఆపరేటర్లను కంప్యూటర్ లతో ప్రత్యేకంగా నియమించామని, వీరి మధ్య మెరుగైన సమన్వయం కోసం కలర్ డ్రెస్ కోడ్ ఏర్పాటు చేశామని అన్నారు. కౌంటింగ్ హాల్ లో కంప్యూటర్ సి1 పరిధిలో టేబుల్ సంఖ్య 1,2,3,4 సిబ్బంది రెడ్ షర్ట్ లు ధరిస్తారని, కంప్యూటర్ సి2 పరిధిలో టేబుల్ సంఖ్య 5,6,7 సిబ్బంది గ్రీన్ షర్ట్ లు ధరిస్తారని, కంప్యూటర్ సి3 పరిధిలో టేబుల్ సంఖ్య 8,9,10,11 సిబ్బంది బ్లూ షర్ట్ లు ధరిస్తారని, కంప్యూటర్ సి4 పరిధిలో టేబుల్ సంఖ్య 12,13,14 సిబ్బంది యెల్లో షర్ట్ లు ధరిస్తారని కలెక్టర్ తెలిపారు. కౌంటింగ్ నాడు ఉదయం 7-30 గంటలకు ఎన్నికల పరిశీలకులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ ఓపెన్ చేయడం జరుగుతుందని, ప్రతి కౌంటింగ్ హాల్ లోకి టేబుల్ వద్ద కంట్రోల్ యూనిట్లను తీసుకొని వస్తారని, కౌంటింగ్ సిబ్బంది తమకు కేటాయించిన కంట్రోల్ యూనిట్ వచ్చిందా లేదా ముందుగా పరిశీలించి, అనంతరం కంట్రోల్ యూనిట్ సీల్ పరిశీలించాలని తెలిపారు. ప్రతి కౌంటింగ్ టేబుల్ వద్ద అవసరమైన మేర అదనంగా బ్యాటరీలు ఏర్పాటు చేశామని, కంట్రోల్ యూనిట్ ఆన్ కాని పక్షంలో బ్యాటరీ చేంజ్ చేయాలని, ఒకవేళ కంట్రోల్ యూనిట్ ఇన్ వాలిడ్ అని వచ్చినా, కంట్రోల్ యూనిట్లలో మొత్తం ఓట్లు, ఫారం 17సి పార్ట్ 1 తో సరిపోకపోతే వెంటనే సదరు కంట్రోల్ యూనిట్లను సహాయ రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. కంట్రోల్ యూనిట్ లో నమోదైన మొత్తం ఓట్లు, ఫారం 17సి పార్ట్ 1 తో సరిపోయిన నేపథ్యంలో రిజల్ట్ బటన్ నొక్కి కౌంటింగ్ ఏజేంట్లకు ఫలితాలు చూపిస్తూ, కౌంటింగ్ సూపర్ వైజర్లు సదరు వివరాలను ఫారం 17సి పార్ట్ 2 నందు కార్బన్ కాపీతో నమోదు చేయాలని, మొత్తం 42 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని, అధికారులు ఓపికతో వివరాలు సరిగ్గా నమోదు చేయాలని, అనంతరం కౌంటింగ్ ఏజెంట్ల సంతకాలు తీసుకుని సదరు కాపీలను సహాయ రిటర్నింగ్ అధికారికి సమర్పించాలని కలెక్టర్ సూచించారు. కౌంటింగ్ ప్రక్రియ జరిగే సమయంలో కౌంటింగ్ ఏజెంట్లపై నిఘా పెట్టాలని, ఎవరైనా కౌంటింగ్ ఏజేంట్లు నిబంధనలు పాటించకుండా ఇబ్బంది పెట్టినా, కౌంటింగ్ ప్రక్రియ ఫోన్ లో రికార్డు చేస్తున్నా వెంటనే సహాయ రిటర్నింగ్ అధికారికి సమాచారం అందించాలని, కౌంటింగ్ హాల్ లో ఎవరికి సెల్ ఫోన్ అనుమతి ఉండదని కలెక్టర్ మరోసారి స్పష్టం చేశారు. అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి అన్ని రౌండ్ల కౌంటింగ్ ముగిసిన తర్వాత సహాయ రిటర్నింగ్ అధికారి అనుమతితో మొదటి టేబుల్ సిబ్బంది మినహా మిగిలిన సిబ్బంది వెళ్ళవచ్చని, లాటరీ ద్వారా ఎంపిక చేయబడిన 5 ఈవిఎం యంత్రాల వివి ప్యాట్ల స్లిప్పులను లెక్కింపు చేయడం జరుగుతుందని, దీని ద్వారా కౌంటింగ్ పారదర్శకత పెరుగుతుందని అన్నారు.కౌంటింగ్ నిర్వహించే సమయంలో అధికారులు, సిబ్బంది నిబంధనలను గుర్తించుకోవాలని, ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని,కౌంటింగ్ హాల్లో అధికారులు, సిబ్బంది మౌనంగా ఉండాలని, ప్రశాంతంగా వ్యవహరించాలని, ఎటువంటి సందర్భం ఎదురైనప్పటికీ ప్రశాంతంగా లెక్కింపు ప్రక్రియ పకడ్బందీగా నమోదయ్యేలా చూసుకోవాలని, గందరగోళానికి గురి కావద్దని, కౌంటింగ్ ఏజెంట్లతో ఎటువంటి సంభాషణలు పెట్టుకోవద్దని, ప్రశాంతంగా వ్యవహరించాలని ఎట్టి పరిస్థితుల్లో ఆగ్రహానికి గురి కావద్దని అన్నారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో కౌంటింగ్ చాలా కీలకమైందని, సిబ్బంది చాలా ఓపికతో ఉండాలని అన్నారు. కంట్రోల్ యూనిట్ ఫలితాలు నమోదు చేసే సమయంలో కౌంటింగ్ సూపర్వైజర్, మైక్రో అబ్జర్వర్లు వేర్వేరుగా నమోదు చేసి క్రాస్ చెక్ చేసుకోవాలని అన్నారు. సాధారణ పరిశీలకులకు కేటాయించిన ఇద్దరు మైక్రో అబ్జర్వర్లు కౌంటింగ్ హాల్ లను తనిఖీ చేస్తు ప్రతి రౌండ్ లో 2 కంట్రోల్ యూనిట్ ఫలితాలు క్రాస్ చెక్ చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సహాయ రిటర్నింగ్ అధికారి బి.గంగయ్య, మంథని రిటర్నింగ్ అధికారి హనుమా నాయక్, మంథని మీడియా నోడల్ అధికారి తూము రవీందర్, కౌంటింగ్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

సీఎంపీఎఫ్‌పై సుప్రీంకోర్టును ఆశ్రయించిన

అదే వాహనాల యజమానులు..

గోదావరిఖని, జూన్ 3, (జనంసాక్షి) : సింగరేణి భూనిర్వాసితుల అద్దె వాహనాల యజమానులు సీఎంపీఎఫ్ సమస్యపై సుప్రీం కోర్టును ఆశ్రయించామని తెలిపారు.ఈ మేరకు సోమవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అద్దె వాహనాల యజమానులు మాట్లాడారు.సింగరేణి యాజమాన్యం 15శాతం బిల్లును హెూల్డ్‌లో పెట్టి, 85శాతం బిల్లు అడక్ పేమెంట్ ఇచ్చారన్నారు. గత నెల 16వ తేదీన డైరీ నెంబర్ 47803/2023 సుప్రీంకోర్టు ఆర్డర్ ఇచ్చారన్నారు.ఈ ఆర్డర్‌కు కట్టుబడి ఓనర్లు ఏప్రిల్ 2024 నుంచి సీఎంపీఎఫ్ కట్టడానికి సిద్దంగా ఉన్నామన్నారు.కానీ మే, 2023 నుంచి మా బిల్లులో కట్‌చేసిన 15శాతం అడక్ పేమెంట్ డబ్బును తిరిగి మాకు ఇప్పించాలని వారు కోరారు.12/16/26 గంటల వాహనముల డ్రైవర్లకు 12 గంటలు పని, లేబర్ యాక్ట్ ప్రకారం లేనందున 8 గంటలకే సీఎంపీఎఫ్ చెల్లిస్తామన్నారు. 26 రోజుల పని దినాలకు సీఎంపీఎఫ్ చెల్లిస్తామన్నారు. కొత్తగా పిలిచిన వాహన టెండర్లలో యూనిట్ రేట్ పెంచడం జరిగిందని, కానీ ప్రస్తుతం నడుస్తున్న లైవ్ ఆర్డర్ వాహనాలకు రేట్లు పెంచి ఇప్పించాలని, అలాగే లైవ్ ఆర్డర్లపై నడిచే వాహనాలకు 5 సంవత్సరాల కాలపరిమితి ఇవ్వాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. సమస్యలను పరిష్కరించనిచో వాహనాలు నడిపే పరిస్థితి లేదని, వాహనాలకు సంబంధించిన ఫైనాన్స్ ఉందని, వారు తీసుకెళ్లే అవకాశముంద న్నారు.ఈ నెల 5వ తేదీ నుంచ ఆల్ ఏరియా అద్దె వాహనాల యజమానులు కలిసి సమస్యలను పరిష్కరించే వరకు వాహనాలు నడిపే పరిస్థితి లేదన్నారు.విలేకరుల సమావేశంలో ఆర్‌జీ-1 ఏరియా అధ్యక్షులు తోట సమ్మయ్య. ఆర్‌జీ-2 అధ్యక్షులు సుందిల్ల నాగరాజు, ఆర్‌జీ-3 అధ్యక్షులు తాల్లపల్లి చంద్రయ్య, తొడేటి సదానందం, గోనే కుమార్, డబ్బేట మల్లేష్, వడ్లకొండ రాజు, శ్రీనివాస్, తోట సంపత్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీలక్ష్మినరసింహస్వామీని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు..

పెద్దపల్లి, జూన్ 3, (జనంసాక్షి) : ధర్మపురి శ్రీశ్రీశ్రీ లక్ష్మినరసింహస్వామి దేవాలయాన్ని కుటుంబ సమేతంగా దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు కుటుంబ సభ్యులు సోమవారం దర్శించుకున్నారు. తదుపరి ధర్మపురి శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ వేదపండితులు పెద్దపల్లి ఎమ్మెల్యేను ఘనంగా శాలువాలతో సత్కరించి, లక్ష్మినరసింహస్వామి వారి ప్రతిమను బహుకరించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

శిఖర్ ధావన్‌పై వేటు?

ఐపీఎల్ 2024 సీజన్‌లో పంజాబ్ కింగ్స్ దారుణంగా విఫలమైంది. 14 మ్యాచ్‌లకు ఐదు మాత్రమే గెలిచిన పంజాబ్ కింగ్స్.. పాయింట్స్ టేబుల్‌లో 9వ స్థానంలో నిలిచింది. 17 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో ఆ జట్టు కేవలం రెండు సార్లు మాత్రమే ప్లే ఆఫ్స్ చేరింది. అందులో ఒకసారి ఫైనల్ చేరి తృటిలో టైటిల్ చేజార్చుకుంది. జట్టులోని ప్రధాన ఆటగాళ్లు గాయపడటం.. అదృష్టం కలిసిరాక గెలవాల్సిన మ్యాచ్‌ల్లో ఓటమిపాలవ్వడం పంజాబ్ ప్లే ఆఫ్స్ అవకాశాలను దెబ్బతీసింది. కెప్టెన్ శిఖర్ ధావన్ గాయంతో సీజన్ మధ్యలోనే జట్టుకు దూరమవ్వడం.. జానీ బెయిర్ స్టో పేలవ ఫామ్, లియామ్ లివింగ్ స్టోన్ గాయంతో ఇబ్బంది పడటం పంజాబ్ కింగ్స్ కొంపముంచింది. వచ్చే ఏడాది మెగా వేలం జరగనున్న నేపథ్యంలో పంజాబ్ కింగ్స్.. తమ జట్టును ప్రక్షాళన చేసే అవకాశం ఉంది. కెప్టెన్ శిఖర్ ధావన్‌తో పాటు స్టార్ ప్లేయర్లు అయిన జానీ బెయిర్ స్టోలకు గుడ్‌బై చెప్పే అవకాశం ఉంది. ఐపీఎల్ 2025 మెగా వేలానికి సంబంధించిన రిటైన్ పాలసీ ఇంకా ఖరారు కాలేదు. కానీ 3ం1 రిటెన్షన్‌కు అవకాశం ఇవ్వాలని బీసీసీఐ భావిస్తున్నట్లు నేషనల్ మీడియా లో కథనాలు వచ్చాయి. ఫ్రాంచైజీలు ముగ్గురిని నేరుగా రిటైన్ చేసుకోనుండ గా.. మరొకరిని ఆర్‌టీఎమ్(రైట్ టు మ్యాచ్) కింద తీసుకోవచ్చు. ఈ రూల్ ప్రకారం వేలంలో ఏదైనా జట్టు తమ ఆటగాడిని కొనుగోలు చేస్తే ఆర్‌టీఎమ్ కింద ఆ ధరను చెల్లించి రిటైన్ చేసుకోవచ్చు. రిటైన్ పాలసీ ప్రకారం ఒక జట్టు గరిష్టంగా నలుగురిని(3ం1) మాత్రమే అంటిపెట్టుకోవాల్సి ఉంటుంది. ఇందులో ముగ్గురు భారత క్రికెటర్లు, ఒక విదేశీ క్రికెటర్ లేదా ఇద్దరు భారత క్రికెటర్లు, ఇద్దరు విదేశీ క్రికెటర్లు మాత్రమే ఉండాలి. మరోవైపు 8 మంది ఆటగాళ్లను రిటైన్ చేసుకునే అవకాశం ఇవ్వాలని ఫ్రాంచైజీలు బీసీసీఐని కోరుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ డిమాండ్‌ను బీసీసీఐ అధికారులు తప్పుబట్టినట్లు తెలుస్తోంది. 8 మంది ఆటగాళ్లను రిటైన్ చేసుకున్న తర్వాత మెగా వేలం నిర్వహించడం ఎందుకు? అనే వాదన వ్యక్తమైనట్లు సమాచారం. ఐపీఎల్ రిటెన్షన్ పాలసీ ప్రకారం నలుగురికే అవకాశం ఉంటే పంజాబ్ కింగ్స్.. సామ్ కరన్, అర్ష్‌దీప్ సింగ్, జితేశ్ శర్మ, శశాంక్ సింగ్‌లను తీసుకునే ఛాన్స్ ఉంది. కెప్టెన్ శిఖర్ ధావన్‌తో పాటు జానీ బెయిర్ స్టో, లియామ్ లివింగ్ స్టోన్ వంటి స్టార్ ఆటగాళ్లకు ఆ జట్టు గుడ్ బై చెప్పే అవకాశాలున్నాయి. మెగా వేలం జరిగే సమయానికి బెయిర్ స్టో, లివింగ్ స్టోన్ సూపర్ ఫామ్‌లో ఉంటే మాత్రం వారి పేర్లను పరిశీలించవచ్చు. ప్రస్తుతం అంతర్జాతీయ క్రికెట్‌కు దూరమైన శిఖర్ ధావన్‌కు పంజాబ్ కింగ్స్ మాత్రం ఉద్వాసన పలకనుంది. 38 ఏళ్ల వయసున్న శిఖర్ ధావన్‌ను తీసుకొని పంజాబ్ కింగ్స్ రిస్క్ చేయలేదు. ఈ క్రమంలోనే ఆ జట్టు వేలంలో కొత్త కెప్టెన్‌ను ఎంచుకునే ఛాన్స్ ఉంది. వేలంలోకి రోహిత్ శర్మ అందుబాటులోకి వస్తే మాత్రం పంజాబ్ అతనిపై కోట్లు కుమ్మరించే అవకాశం ఉంది.

ప్రపంచకప్ చూడాలని లేదు : రియాన్ పరాగ్

టీ20 ప్రపంచకప్ 2024 కోసం ఎంపిక చేసిన భారత జట్టులో తనకు స్థానం దక్కపోవడంపై రాజస్థాన్ రాయల్స్ యువ ఆటగాడు రియాన్ పరాగ్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఈసారి ప్రపంచకప్ చూడాలనే ఆసక్తి తనకు లేదని పరాగ్ తెలిపాడు. ఒకవేళ భారత జట్టులో ఉంటే.. టాప్-4 టీమ్‌లు గురించి ఆలోచించేవాడిని అని పేర్కొన్నాడు. ఐపీఎల్ 2024లో అత్యుత్తమ ప్రదర్శనతో ఆకట్టుకున్న రియాన్.. ప్రపంచకప్ కోసం తీసుకుంటారనే చర్చ వచ్చింది. కానీ బీసీసీఐ సెలక్టర్లు మాత్రం

అతడికి షాక్ ఇచ్చారు. టీ20 ప్రపంచకప్ 2024లో మ్యాచ్‌లు జరుగుతున్నాయి. భారత్ తన తొలి మ్యాచ్‌ను జూన్ 5న ఐర్లాండ్‌తో తలపడనుంది. ఇప్పటికే వార్మప్ మ్యాచ్‌లో బంగ్లాపై అద్భుత విజయం సాధించిన భారత్ జోష్ మీదుంది. ఈ మ్యాచ్ కోసం అందరూ ఎదురుచూస్తున్నారు. ఈ సమయంలో రియాన్ పరాగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'నేను వటీ20 ప్రపంచకప్ జట్టులో ఉండుంటే ఏమమవుతుందనే కంగారు ఉండేది. ఇప్పుడీ నేను టీమ్‌లో లేను. కాబట్టి నాకు పెద్దగా ఆసక్తి లేదు. టాప్-4లో ఎవరు ఉంటారనే దానిపై చర్చ నడుస్తోంది. ఇప్పుడే సమాధానం చెబితే కొన్ని జట్లపై పక్షపాతం చూపించినట్లవుతుంది' అని రియాన్ అన్నాడు.'నిజాయతీగా చెప్పాలంటే అసలు ఈసారి ప్రపంచకప్‌ను చూడాలని నాకు లేదు. మ్యాచ్ చివరికి ఎవరు గెలుస్తారనేది మాత్రమే చూస్తా. నేను ఒకవేళ జట్టులో ఉంటే అప్పుడేమైనా టాప్ -4 టీమ్‌లు గురించి ఆలోచించేవాడినేమో. ఇక మైదానంలో విరాట్ కోహ్లీ చూపించే జోష్‌ను ఎవరూ అందుకోలేరు. అతడు అత్యుత్తమ బ్యాటర్' అని రియాన్ పరాగ్ పేర్కొన్నాడు. గతేడాది ఐపీఎల్‌లో పెద్దగా రాణించని రియాన్.. తన ప్రవర్తనతో మాత్రం నిత్యం వార్తల్లో నిలిచాడు. ఈసారి మాత్రం అద్భుత ఆటతీరును ప్రదర్శించి అందరి ప్రశంసలు పొందాడు. ఐపీఎల్ 2024లో రాజస్థాన్ రాయల్స్ తరఫున 14 మ్యాచ్‌ల్లో 573 పరుగులు చేశాడు.

ఒమన్‌పై నమీబియా థ్రిల్లింగ్ విక్టరీ

టీ20 వరల్డ్ కప్‌లో పుష్కర కాలం తర్వాత సూపర్ ఓవర్ పోరు జరిగింది. బార్బడోస్ వేదికగా సూపర్ ఓవర్‌కు దారితీసిన మ్యాచ్‌లో ఒమన్‌పై నమీబియా థ్రిల్లింగ్ విక్టరీ సాధించింది. స్లో పిచ్‌పై సాగిన ఈ మ్యాచ్ ఆద్యంతం హోరాహోరీగా సాగింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఒమన్ 19.4 ఓవర్లలో 109 పరుగులకు ఆలౌటైంది. ఖలీద్ కైల్ (34 39 బంతుల్లో, 1 ఫోర్, 1 సిక్సర్) టాప్ స్కోరర్. ట్రంపెల్మన్ (4/21) నాలుగు వికెట్లు, డేవిడ్ వైసే (3/28) మూడు వికెట్లతో సత్తాచాటారు. ఛేదనలో నమీబియా 20 ఓవర్లకు ఆరు వికెట్లు కోల్పోయి 109 పరుగులే చేయడంతో మ్యాచ్ టైగా ముగిసింది. చివరి బంతికి రెండు పరుగులు చేయాల్సిన తరుణంలో నమీబియా ఒక్క పరుగే సాధించింది. జేన్ ఫ్రైలింక్ (45 48 బంతుల్లో, 6 ఫోర్లు) పోరాడాడు. ఒమన్ బౌలర్ మెహ్రాన్ ఖాన్ (3/7) మూడు వికెట్లతో మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. అనంతరం సూపర్ ఓవర్‌లో నమీబియా చెలరేగింది. 21 పరుగులు సాధించింది. డేవిడ్ వైసే తొలి నాలుగు బంతుల్లో 13 పరుగులు సాధించాడు. తొలి బంతిని సిక్సర్‌గా మలిచిన డేవిడ్ రెండో బంతిని బౌండరీకి తరలించాడు. చివరి రెండు బంతుల్ని ఎరాస్మస్ రెండు ఫోర్లు కొట్టాడు. అయితే సూపర్ ఓవర్ ఛేదనలో ఒమన్ వికెట్ కోల్పోయి 10 పరుగులే చేసింది. అయితే టీ20 వరల్డ్ కప్‌లో ఓ మ్యాచ్ టై అవ్వడం ఇది నాలుగో సారి. 2007లో జరిగిన తొలి టీ20 ప్రపంచకప్‌లో భారత్-పాకిస్థాన్ మధ్య జరిగిన మ్యాచ్ టైగా ముగిసింది. అయితే అప్పటికీ సూపర్ ఓవర్ అమల్లోకి రాలేదు. బౌల్ అవుట్‌తో విజేతను ప్రకటించారు. ఈ బౌల్ అవుట్‌లో పాక్‌పై భారత్ పైచేయి సాధించింది. 2012 వరల్డ్ కప్‌లో న్యూజిలాండ్-శ్రీలంక మ్యాచ్ టై అవ్వడంతో తొలిసారి సూపర్ ఓవర్ నిర్వహించారు. దీనిలో లంక గెలిచింది. 2012 టీ20 వరల్డ్ కప్‌లో వెస్టిండీస్-న్యూజిలాండ్ మ్యాచ్ కూడా టైగా ముగిసింది. ఈ సూపర్ ఓవర్‌లోనూ కివీస్ ఓటమిపాలైంది. పుష్కరకాలం తర్వాత ఇవాళ ఒమన్-నమీబియా మ్యాచ్ టై అయ్యింది. సూపర్ పోరులో నమీబియా విజయం సాధించింది. అయితే ఈ నేపథ్యంలో పాకిస్థాన్ అభిమానులు నెట్టింట్లో విపరీతంగా బాధపడుతున్నారు. తొలి ప్రపంచకప్ సమయంలోనూ సూపర్ ఓవర్ నిర్వహిస్తే తమ జట్టు గెలిచే అవకాశాలు ఉండేయని కామెంట్లు చేస్తున్నారు.

టీ20 వరల్డ్ కప్ ప్రైజ్ మనీ ప్రకటించిన ఐసీసీ

జూన్ రెండున టీ-20 ప్రపంచ కప్ 2024 ప్రారంభమైంది. ఈ సారి వెస్టిండీస్, అమెరికాలు వేదికకానున్నాయి. ఈ సారి టీంలపై డబ్బుల వర్షం కురవనుంది. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టీ20 వరల్డ్ కప్ ప్రైజ్ మనీ ప్రకటించింది. 2024 గెలిచిన జట్టు సుమారు రూ. 20.36 కోట్లు (వి2.45 మిలియన్లు) అందుకుంటుంది. టీ20 ప్రపంచకప్ చరిత్రలో తొలిసారి విజేత జట్టు ఇంత మొత్తం అందుకోవడం విశేషం. అయితే ఫైనల్‌లో ఓడిన జట్టు అంటే రన్నరప్‌గా నిలిచిన జట్టుకు దాదాపు రూ. 10.64 కోట్లు (వి1.28 మిలియన్లు) అందజేయనున్నారు. సెమీ-ఫైనల్‌కు చేరుకునే మిగిలిన రెండు జట్లకు సమాన మొత్తంలో రూ. 6.54 కోట్లు ($787,500) ఇస్తారు. ఈసారి టీ20 ప్రపంచకప్‌లో 20 జట్లు పాల్గొంటున్నాయి. ప్రతి జట్టుకు ఐసీసీ కొంత మొత్తాన్ని అందజేస్తుంది. సూపర్-8 (రెండో రౌండ్) దాటి ముందుకు సాగని ప్రతి జట్లకు $382,500 (సుమారు రూ. 3.17 కోట్లు) అందుతాయి. తొమ్మిదో స్థానం నుంచి 12వ స్థానాల్లో నిలిచిన జట్లకు ఒక్కొక్కరికి $247,500 (సుమారు రూ. 20.57 కోట్లు) అందుతాయి. 13 నుంచి 20వ ర్యాంక్‌లో ఉన్న జట్లకు ఒక్కొక్కరికి $225,000 (సుమారు రూ. 1.87 కోట్లు) ఇస్తారు. టీ20 ప్రపంచ కప్ కోసం మొత్తం $11.25 మిలియన్ (సుమారు రూ. 93.51 కోట్లు) ప్రైజ్ మనీ ఫిక్స్ చేశారు.

రిథమ్‌ను అందుకోవడంపై శ్రమించాలి

జూన్ 5న ఐర్లాండ్‌తో భారత్ తన తొలి మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్ న్యూయార్క్‌లోని నాసౌ కౌంటీ స్టేడియంలో జరగనుంది. జూన్ 9న పాకిస్తాన్, 12న అమెరికాతో మ్యాచ్‌లు కూడా ఇదే మైదానంలో ఆడాల్సి ఉంది. బంగ్లాదేశ్‌తో వార్మప్ మ్యాచ్ కూడా నాసౌ‌లోనే జరిగింది. అయితే ఈ మైదానంలో ఆడేటప్పుడు ఆట గాళ్లు చాలా జాగ్రత్తగా ఉండాలని టీమిండియా హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ హెచ్చరించాడు. భారత జట్టు ప్రస్తుతం నాసౌ‌లో ప్రాక్టీస్ చేస్తున్న విషయం తెలిసిందే.'నాసౌ కౌంటీ స్టేడియం చాలా సాఫ్ట్‌గా ఉంది. ఫీల్డింగ్ చేసేటప్పుడు ప్లేయర్స్ చాలా జాగ్రత్తగా ఉండాలి. ఇక్కడ కండరాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ అంశంపై ఆటగాళ్లు దృష్టి సారించాలి. మైదానం స్పాంజీలా అనిపించింది.

మైదానం కింద ఎక్కువగా ఇసుకతో నింపినట్లు ఉంది. రిథమ్‌ను అందుకోవడంపై శ్రమించాలి. వార్మప్ మ్యాచ్‌లో భారత ఆటగాళ్లు రాణించారు. బౌలింగ్‌లోనూ ఆధిపత్యం ప్రదర్శించారు. పిచ్ ఎలా ఉందనే దానిపై మాకు ఓ అవగాహన వచ్చింది. వార్మప్ మ్యాచ్‌ను చూసేందుకూ అభిమానులు రావడం సంతోషంగా అనిపించింది' అని రాహుల్ ద్రవిడ్ తెలిపాడు.

కర్నాటక నుంచి భారీగా మద్యం తరలింపు

మద్యంతో పాటు మారణాయుధాలు స్వాధీనం

చంద్రగిరి: కర్ణాటక రాష్ట్రం నుండి టెంపో ట్రావెలర్ వాహనంలో కర్ణాటక మద్యాన్ని తిరు పతికి తరలిస్తు ండగా పట్టుబడింది. సోమవారం చంద్రగిరి సీఐ ఎం రామయ్య ఆధ్వర్యంలో చంద్రగిరి జాతీయ రహదారి వద్ద చంద్రగిరి పోలీసులు వాహనాల తనిఖీల్లో భాగంగా తనిఖీలు చేస్తుండగా కర్ణాటక భారీ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ వాహనంలో మరణాయు ధాలు ఉన్నట్లు స్థానికులు అంటున్నారు. దీంతో మ ద్యం, మరణ ఆయుధాలు ఎవరు తీసుకురమ్మంటే తీసుకొచ్చారు..? ఎందుకోసం తీసుకొచ్చారు..? ఎక్కడికి తరలిస్తున్నారు..? అనే కోణంలో చంద్రగిరి పోలీసులు విచారణ చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ తిరుపతిలో మంగళవారం జరిగే ఓట్ల లెక్కింపు సందర్భంగా హింసాత్మక దాడులు చేపట్టేందుకు కుట్రలో భాగంగానే ఈ తరలింపులు జరుగుతున్నా యని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రెండు మూడు రోజులకు ముందుగానే భారీగా తిరుపతికి కర్ణాటక మద్యం, తరలించారేమోనని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై తిరుపతి జిల్లా పోలీసులు ఇంకా పటిష్ట భద్రత ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుకుంటున్నారు. తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఓట్లు లెక్కింపు కేంద్రం వద్ద, చంద్రగిరి నియోజకవర్గంలో హింసాత్మక ఘట నలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినప్ప టికీ.. ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం పోలీసులకు చాలెంజ్గా మారింది. పూర్తి వివరాలను చంద్రగిరి పోలీసులు మీడియా సమావేశం ద్వారా వెల్లడించనున్నట్లు సిఐ రామయ్య తెలిపారు.

మహారాష్ట్ర ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠ

తేలనున్న షిండే, అజిత్ పవార్‌ల ప్రభావం

ముంబై,జూన్ 03(జనం సాక్షి): మహారాష్ట్రలో శివసేనను చీల్చి ఏక్‌నాథ్ షిండేను సిఎంగా చేసినా ఎన్‌డిఎకు పెద్దగా లాభించలేదని ఎగ్జిట్ సర్వేలను బట్టి తెలుస్తోంది. షిండే, అజిత్ పవార్‌లో పెద్దగా ప్రభావం చూపలేకపోయారని విశ్లేషణలు వస్తున్నాయి. మంగళవారం పూర్తి ఫలితాలు వెలువడితే అసలు సమాధానం రాగలదు. ఎన్డీయే హయాంలో మహారాష్ట్రలోని 48 స్థానాల్లో బీజేపీ 28 స్థానాల్లో, ఏకనాథ్ షిండే నేతృత్వంలోని శివసేన 15 స్థానాల్లో, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ 4 స్థానాల్లో, రాష్ట్రీయ సమాజ్ పక్ష్ ఒక స్థానంలో పోటీ చేశాయి. ఎగ్జిట్ పోల్ ప్రకారం, బీజేపీ తన కోటాలోని 28 సీట్లలో 18 మాత్రమే గెలుచుకోనుంది. షిండే వర్గానికి చెందిన శివసేన తన కోటాలోని 15 సీట్లలో 4 గెలుచుకుంటుంది. అజిత్ పవార్ ఎన్సీపీ ఖాతా తెరుచుకునేలా కనిపించడం లేదు. 2019తో పోలిస్తే, బీజేపీ 5 సీట్లు కోల్పోతోంది. షిండే, అజిత్ పవార్ ఏ విధంగానూ బీజేపీకి ప్రయోజనం చేకూర్చలేకపోయారు. అదే సమయంలో విపక్ష ఇండి కూటమిలోని ఉద్ధవ్ ఠాక్రేకు చెందిన శివసేన 21 స్థానాల్లో పోటీ చేసి 14 సీట్లు గెలుచుకోనుందని సర్వేలు చెబుతున్నాయి. కాంగ్రెస్ తన కోటాలోని 17 సీట్లలో 5, శరద్ పవార్ పార్టీ 10 సీట్లకు 6 సీట్లు గెలుచుకుంటున్నాయి. ఉద్ధవ్ ఠాక్రేతో కలిసి కాంగ్రెస్, శరద్ పవార్ పార్టీలు రెండూ లాభాల్లో ఉన్నాయి. బీజేపీ 'అబ్ కీ బార్ 400 పార్' నినాదాన్ని ఇచ్చిన ప్పుడు, మహారాష్ట్రలో తమకు 45 కంటే ఎక్కువ సీట్లు వస్తాయని భావించింది. అయితే ఎగ్జిట్ పోల్ గణాంకాలు అంత ప్రోత్సాహకరంగా కనిపించడం లేదు. బీజేపీ ఏకనాథ్ షిండేకు ముఖ్యమంత్రి పదవిని అప్పగించి, అజిత్ పవార్‌ను డిప్యూటీ సీఎంను కూడా చేసింది, కానీ ఇద్దరు నాయకులు తమ చీలిక వర్గాలను బలోపేతం చేయలేకపోయారు. తమకు అంత పెద్ద పదువులు కట్టబెట్టిన బీజేపీకి ఏమాత్రం ఉపయోగపడలేకపోయారు. ఎగ్జిట్ పోల్ ఫలితాల మేరకు ఈ అంచనాలు ఎలా ఉన్నాయన్నది నేటి ఫలితాలతో తేలనుంది.

ఐర్లాండ్‌తో ఆడే భారత తుదిజట్టు ప్రకటన

భారత జట్టు మహా సమరానికి సిద్ధమైంది. వన్డే వరల్డ్ కప్‌ను తృటిలో చేజార్చుకున్న టీమిండియా టీ20 ప్రపంచకప్ లక్ష్యంగా వేట మొదలుపెట్టనుంది. గ్రూప్-ఏలో భాగంగా ఐర్లాండ్‌తో బుధవారం తొలి మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్‌లో రోహిత్ సేన హాట్ ఫేవరేట్. అయితే మ్యాచ్ కంటే తుదిజట్టులో ఏఏ ఆటగాళ్లకు స్థానం దక్కుతుందనే ఉత్కంఠ మొద లైంది. మునుపెన్నడూ లేని విధంగా పొట్టి కప్‌లో ఇరవై దేశాలు బరిలోకి దిగుతున్నాయి. నాలుగు గ్రూప్‌లుగా విడిపోయి సూపర్-8 బెర్త్ కోసం పోటీపడుతున్నాయి. తదుపరి దశకు భారత్ చేరుకోవడం సులువే. గ్రూప్-ఏలో టీమిండియాతో పాటు ఐర్లాండ్, పాకిస్థాన్, కెనడా, అమెరికా జట్లు ఉన్నాయి. పాకిస్థాన్ మినహా మిగిలిన జట్లన్నీ పసికూనలే. అయితే ప్రారంభ మ్యాచ్‌లో అమెరికా, కెనడా ఆడిన తీరుతో అన్ని జట్లూ అలెర్ట్ అయ్యాడు. పొట్టి ఫార్మాట్‌లో ఏ జట్టును తేలికగా తీసుకోవద్దనే అభిప్రాయానికి వచ్చాయి. టీ20 ఫార్మాట్‌లో ఐర్లాండ్‌తో భారత్ ఇప్పటివరకు ఏడు మ్యాచ్‌లు ఆడింది. అన్నింట్లోనూ టీమిండియా దే విజయం. అయితే బుధవారం మ్యాచ్‌కు ఆతిథ్యం ఇస్తున్న న్యూయార్క్ డ్రాప్ ఇన్ పిచ్‌కు తగ్గట్లుగా జట్టు కూర్పును సిద్ధం చేయాలని రోహిత్-ద్రవిడ్ ప్రణాళికలు రచిస్తున్నారు. ఐర్లాండ్‌ను తేలికగా తీసుకోకుండా పూర్తి సామర్థ్యంతో బరిలోకి దిగాలని భావిస్తున్నారు. యశస్వీ జైస్వాల్‌ను ఓపెనర్‌గా బరిలోకి దించాలని, కోహ్లినే వన్‌డౌన్‌లో కొనసాగించాలని ప్లాన్ చేస్తున్నారు

ఐపీఎల్-2024లో ఓపెనర్‌గా వచ్చిన కోహ్లి పరుగుల వరద పారించాడు. 15 మ్యాచ్‌ల్లో 741 పరుగులతో ఆరెంజ్ క్యాప్‌ను అందుకున్నాడు. ఈ నేపథ్యంలో కోహ్లినే ఓపెనర్‌గా దించాలని మాజీ క్రికెటర్లు సూచిస్తు న్నారు. కానీ జట్టు కూర్పు గత సంప్రదాయంగానే కొనసాగించాలని టీమిండియా మేనేజ్మెంట్ భావిస్తోంది. సూర్యకుమార్ యాదవ్, రిషభ్ పంత్ నాలుగు, అయిదు స్థానాల్లోబీ మ్యాచ్ పరిస్థితుల కు తగ్గట్లుగా శివమ్ దూబె, హార్దిక్ పాండ్య బ్యాటింగ్ ఆర్డర్‌ను మార్చుకునేలా ప్రణాళికలు రచిస్తోంది. సంజు శాంసన్‌ను బెంచ్‌కే పరిమితం చేయాలని భావిస్తోంది. ఇక బుమ్రాతో మరో ఫాస్ట్ బౌలర్‌గా సిరాజ్‌కు బదులుగా అర్షదీప్ సింగ్‌ను ఎంపిక చేయాలని ప్లాన్ చేస్తోంది. బంగ్లాదేశ్ వార్మప్ మ్యాచ్‌లో అర్షదీప్ సత్తాచాటా డు. అతని ప్రదర్శన పట్ల రోహిత్ సంతోషించాడు. కుల్‌దీప్ యాదవ్, రవీంద్ర జడేజాకు స్పిన్ బాధ్యతలు కట్టబెట్టనున్నారు.

భారత తుది జట్టు (అంచనా):

రోహిత్ శర్మ, యశస్వీ జైస్వాల్, విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్, రిషభ్ పంత్, శివమ్ దూబె, హార్దిక్ పాండ్య, రవీంద్ర జడేజా, కుల్‌దీప్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్

టీ20 వరల్డ్ కప్‌కు ఎంపిక చేసిన టీమిండియా:

రోహిత్ శర్మ (కెప్టెన్), హార్దిక్ పాండ్య (వైస్ కెప్టెన్), యశస్వీ జైస్వాల్, విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్, రిషభ్ పంత్ (వికెట్ కీపర్) సంజు శాంసన్ (వికెట్ కీపర్), శివమ్ దూబె, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్‌దీప్ యాదవ్, యుజువేంద్ర చాహల్, అర్షదీప్ సింగ్, జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్

రిజర్వ్ ప్లేయర్లు: శుబ్‌మన్ గిల్, రింకూ సింగ్, ఖలీల్ అహ్మద్, అవేష్ ఖాన్.

అదుపుతప్పి దూసుకెళ్లిన బస్సు

ఆదిలాబాద్: జిల్లాలో ఆర్టీసీ బస్సు అదుపు తప్పి రోడ్డు కిందకు దూసుకెళ్లింది. ఈ సంఘటన జిల్లాలోని భీంపూర్ మండలంని అర్లి-ఇందూర్‌పల్లి మార్గంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎదురుగా వస్తున్న వాహనానికి దారి ఇచ్చే క్రమంలో ప్రమాదం చోటు చేసుకుంది. ఆర్టీసీ బస్సు డ్రైవర్ అప్రమత్తతో ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు.

తొలిఫలితం నరసాపురం, కొవ్వూరు

13 రౌండ్ల కారణంగా త్వరగా ఫలితం



అమరావతి,జూన్ 03(జనం సాక్షి): ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికల ఓట్లతోపాటు.. అసెంబ్లీ ఎన్నికల ఓట్లను సైతం మంగళవారం లెక్కించనున్నారు. అందుకోసం ఎన్నికల సంఘం పటిష్టమైన చర్యలు చేపట్టింది. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని నరసాపురం, కోవ్వూరు అసెంబ్లీ స్థానాలు ప్రకటన వెలువడనుంది. ఉదయం 8.00 గంటలకు ఓట్ల లెక్కింపు పక్రియ ప్రారంభం కానుం ది. అందులోభాగంగా తొలుత పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించనున్నారు. అనంతరం 8.30 గంటల కు ఈవీఎంల కౌంటింగ్ ప్రారంభించనున్నారు. అయితే రాష్ట్రంలోని మొత్తం 175 అసెంబ్లీ స్థానాల నుంచి 2,387 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. అలాగే 25 లోక్‌సభ స్థానాల నుంచి 454 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. ఇక తిరుపతి అసెంబ్లీ స్థానం నుంచి అత్యధికంగా 46 మంది అభ్యర్థులు బరిలో నిలువగా.. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలోని చోడవరం అసెంబ్లీ స్థానం నుంచి కేవలం ఆరుగురు అభ్యర్థులు మాత్రమే పోటీ చేస్తున్నారు. విశాఖ లోక్‌సభ స్థానం నుంచి మొత్తం 33 మంది అభ్యర్థులు బరిలో దిగితే.. రాజమండ్రి లోక్‌సభ స్థానం నుంచి కనిష్టంగా 12 మంది అభ్యర్థులు పోటికి దిగారు. అయితే తొలి ఫలితాలుగా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని నరసాపురం, కోవ్వూరు అసెంబ్లీ స్థానాలు ప్రకటన వెలువడనుంది. ఈ రెండు అసెంబ్లీ స్థానాల్లో 13 రౌండ్ల కౌంటింగ్‌తో పలితం వెల్లడికానుంది. అలాగే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని రంప చోడవరం, ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని చంద్రగిరి నియోజకవర్గాల్లో తుది ఫలితంగా వెలువడనుంది. ఈ రెండు నియోజకవర్గాల్లో 29 రౌండ్ల కౌంటింగ్‌తో తుది ఫలితంగా వెలువడనుంది. ఇక భీమిలి, పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గాల్లో 26 రౌండ్ల కౌంటింగ్ జరగనుంది. దాంతో రాత్రి 9 గంటల లోపు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల తుది ఫలితాలు వెల్లడయ్యేలా చర్యలు చేపట్టినట్లు ఈసీ వెల్లడించింది.

యాచారంలో నల్లమట్టి తరలింపు మాఫియాపై చర్యలేవీ

- ఎనిమిది నేలలుగా నల్లమట్టి అక్రమ రవాణా
- ప్రభుత్వం నిభంధనలకు విరుద్ధంగా అక్రమంగా నల్లమట్టి తరలింపు
- పోలిస్... రెవెన్యూ అధికారుల కుమ్మక్కైనట్లు అరోపణలు
- ఇబ్రహింపట్నం నియోజకవర్గంలో అర్ధిఎ అధికారులు ఉన్నట్టా లేనట్టా

ఇబ్రహీంపట్నం, జూన్ 03(జనం సాక్షి): యాచారం మండలం మీదుగా రోజుకు వందలాదిగా నల్లమట్టి టిప్పర్లు వెల్తున్న మట్టి మాఫియాపై అధికారులు చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలం అయ్యారనే విమర్శలు విన వస్తున్నాయి. గత ఎనిమిది నెలలుగా మట్టి మాసియా మాకు అన్ని పర్మిషన్ లు ఉన్నాయంటు ఉదయం రాత్రి అనే తేడా లేకుండా యధేశ్చగా మట్టిని తరలిస్తున్నారు. ప్రభుత్వ నిభంధనలకు వ్యతిరేఖంగా మట్టిని తరలిస్తున్న అధికారులు పట్టి పట్టనట్లు గా వ్యహరించడంలో అతర్యమేమిటో ఎవ్వరికి అర్థం కావడం లేదు. పోలిస్, రెవెన్యూ అధికారుల కను సన్నల్లోనే మట్టి మాఫియా యధేశ్చగా మట్టిని తరలిస్తున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి. అందుకే అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు పెర్కొంటున్నారు. కింది స్థాయి అధికారుల నుండి పై స్థాయి అధికారుల వరకు భారీగా ముడుపులు అందుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. హైద్రాబాద్- నాగార్జున సాగర్ ప్రధాన రహదారిపైనున్న మాల్, యాచారం గ్రామాలకు చెందిన ప్రజలు మట్టి టిప్పర్లను చూసి భయపడుతున్నారు. ఒవర్ లోడ్ తో మట్టి టిప్పర్లు వరుసగా దాదాపు నుండి 10 టిప్పర్ల వరకు వెల్తున్న అధికారులకు కను విప్పు కలుగక పోవడం విశేషం. ప్రతి నిత్యం చింతపల్లి మండలం నుండి మాల్, యాచారం మీదుగా వందల టిప్పర్లు తిరుగుతున్నాయి. వాటిపై అజమాయిషి ఏమైందని పలువురు వశ్నిస్తున్నారు. ఓవర్ లోడ్ తో వెళ్తున్న వాహనాలను అదుపు చేయడంలో ఇబ్రహీచట్టం ఆర్టిఏ అధికారులు పూర్తిగా విఫలం చేందారనే విమర్శలు ఉన్నాయి. వారు ఎందుకు పట్టించుకోవడం లేదని పలువురు అగ

పెంచిన టోల్‌ట్యాక్స్ రేట్లు సామాన్యులకు భారం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

హైదరాబాద్, జూన్ 3 (జనంసాక్షి) : పెంచిన టోల్ ట్యాక్స్ రేట్లను తగ్గించాలని సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. నేటి నుండి దేశ వ్యాపితంగా జాతీయ రహదారుల టోల్ టాక్స్ రేట్లను సగటున 5శాతం పెంచుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పెంపుదలను వాయిదా వేసిన కేంద్రం, పోలింగ్ ముగియగానే పెంచడం ప్రయాణికులపై తీవ్ర భారాన్ని మోపడమేనని తెలిపారు. వివిధ రకాల వాహనాలను ఆరు కేటగిరీలుగా విభజించి హైదరాబాదు చుట్టూ ఉన్న ఔటర్ రింగ్‌రోడ్డులో టోల్ ఛార్జీలను 5శాతం పెంచుతున్నట్లు ఐఆర్‌బీ సంస్థ ప్రకటించిందని, ఈ పెంపుదల రు.5 నుండి రు.50ల వరకు పెరుగుతుంది. ఈ ఛార్జీలు ప్రజలకు భారం కానున్నాయని తెలిపారు. తక్షణమే పెంచిన ఛార్జీలను ఉపసంహరించుకోవాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ప్రతియేటా టోల్ రుసుం పెంచి వాహనదారులపై భారం మోపడం సరైందికాదని పేర్కొన్నారు. టోల్‌గేట్ల వద్ద మంచినీరు, వాష్‌రూమ్స్ తదితర కనీస సౌకర్యాలు కల్పించకపోవడంతో పాటు, గ్రామాలకు ఇరువైపుల సర్వీసు రోడ్లు కూడా వెయ్యలేదని, చాలా సందర్భాల్లో టోల్‌గేట్ల వద్ద ట్రాఫిక్ నియంత్రించడంలో విఫలమవుతున్నారని, కనీస సౌకర్యాలు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం శ్రద్ధ చూపడం లేదని, ఈ పెంపుదల సామాన్యుల నడ్డి విరిచి, టోల్‌గేట్ సంస్థల యజమానులకు దోచిపెట్టడమేని తెలిపారు.

అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

- తెలంగాణ ఉద్యమం లో అమరులైనకుటుంబాలకు అండగా ఉంటాం
- రాష్ట్ర రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క

హైదరాబాద్, జూన్ 3 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు ముగింపు వేడుకల సందర్భంగా ఎంఎల్ఏ నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యములో ఏర్పాటు చేసిన ఉత్సవాలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 4 కోట్ల ప్రజల చిరకాల స్వప్నం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు కృషి చేసిన సోనియా గాంధీకి ధన్యవాదాలు తెలియజేశారు. గడిచిన 10 యేండ్ల లో ఉద్యమకారులను, అమరుల కుటుంబాలను పట్టించుకోలేదు. ప్రజా ప్రభుత్వం లో ఉద్యమకారులను, అమరుల కుటుంబాలను గుర్తించి, సన్మానాలు చేసి, వారి త్యాగాలకు గుర్తింపుగా ఇంటి స్థలం ఇవ్వడానికి ముందుకొస్తుంటే అవాకులు చావాకులు పేలుతున్నారు. మా ప్రభుత్వం అమరులను ఉద్యమకారులను అన్ని విధాలుగా వారికి న్యాయం చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీ లు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దక్కుతుందని అన్నారు. భవిష్యత్తులో అనేక సంక్షేమ పథకాలు చేపట్టబోతునామని అన్నారు. ఈ ఏడాది కాకతీయ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. అనంతరం ప్రొఫెసర్ కోదండ రామ్ తో పాటు అమరుడైన శ్రీకాంతి చారి తల్లీ శంకరమ్మ ను మరియు తెలంగాణ ఉద్యమకారులను అమరుల కుటుంబ సభ్యులను ఘనగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు ఏం నరేందర్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఎంఎల్ఏ లు, కార్పొరేషన్ చైర్మన్ లు జేఏసీ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులతో తదితరులు పాల్గొన్నారు

కూరపాటి తేనీటి విందుకు రాష్ట్ర మంత్రులు

వరంగల్, జూన్ 3 (జనంసాక్షి) : ఆచార్య కూరపాటి వెంకట్ నారాయణ ఆహ్వానం మేరకు హనుమకొండ లోని ఆయన నివాసానికి రాష్ట్ర మంత్రులు దనసరి సీతక్క , పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ మధు యాష్కి, వర్ధన్నపేట శాసనసభ్యులు కే ఆర్ నాగరాజు, ఎర్రబెల్లి స్వర్ణ మాజీ మేయర్ విచ్చేసి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కల్వకుంట్ల కుటుంబ పాలనపై మొక్కవోని ధైర్యంతో ఉద్యమకారులను, ప్రజాస్వామ్యవాదులను ఒకే వేదిక మీదకి తీసుకొచ్చి , అనేక సభలు నిర్వహించి కల్వకుంట్ల ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు చేసిన పోరాటం అభినందనీయమని ప్రశంసించారు. వారి వెంట ఆచార్య వడ్డే రవీందర్, ఆచార్య గుగులోతు వీరన్న ,ఆచార్య రామ్ రెడ్డి, ఆచార్య కందకట్ల సుధాకర్ డాక్టర్ సంగని మల్లేశ్వర్ ,డాక్టర్ తిరుపతి ,డాక్టర్ ఎర్రబొజ్జు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్యాలయాల నిర్మాణం కోసం సహకరించండి

మంచిర్యాల (జనంసాక్షి) : కార్యాలయాల నిర్మాణం కోసం సహకరించాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి.శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి ఎ.లాల్‌కుమార్ కోరారు. మంచిర్యాల మార్క్స్ భవన్ లో పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడారు.సిపిఐ (ఎం-ఎల్)న్యూడెమోక్రసీ, మార్క్స్ భవన్, రాజీవ్ నగర్ తిలక్ నగర్ బస్తీలలో ఆఫీసుల నిర్మాణానికై ఆర్థికంగా వస్తు రూపంలో సహకరించాల్సిందిగా ప్రజలకు కార్మిక వర్గానికి వాణిజ్య వర్తక వ్యాపారస్తులకు, కాంట్రాక్టర్లకు, రియల్ టర్లకు, అధికారులకు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నాలుగు దశాబ్దాల కాలంలో, సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ పార్టీగా అఖిల భారత రైతు కూలీ సంఘంగా, కార్మిక వర్గ హక్కుల కోసం ఐఎఫ్‌టియుగా విద్యార్థి రంగ సమస్యల విషయంలో విద్యార్థి ఉద్యమాల్లో పిడిఎస్‌యుగా మహిళల హక్కుల కోసం ప్రగతిశీల మహిళ సంఘంగా, అనేక అసంఘటిత కార్మిక సంఘాలు నిర్మించి అనేక ఉద్యమాలు చేసిందని, ముఖ్యంగా తెలంగాణ ఉద్యమంలో అగ్రభాగాన నిలిచింది. మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఇళ్ల స్థలాల కోసం ఇండ్ల స్థలాల పోరాటాలు చేసి ఇళ్ల పట్టాలు ఇప్పించిందని తెలిపారు. మంచిర్యాల డివిజన్ వ్యాప్తంగా అనేక రైతు ఉద్యమాలు భూ పోరాటాలు పోడు భూములకు పట్టాలివ్వాలని అనేక ఆందోళన కార్యక్రమాలు చేపట్టింది. ఈ సందర్భంగా అనేక ఆటుపోట్లను నిర్బంధాలను ఎదుర్కొన్నది అక్రమ కేసులు కేసుల్లో జైలు శిక్షలు అనుభవించింది. అణిచివేతను ఎదుర్కొంటూనే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా అనేక పోరాటాలు, త్యాగాలతో కూడుకున్న ఒక విప్లవ పార్టీ నిర్మాణాన్ని చేపట్టింది, 20 సంవత్సరాల క్రితమే ఈ ఉద్యమాలకు కేంద్రంగా మంచిర్యాలలో ప్రజల సహకారంతో మార్క్స్ భవన్ నిర్మించింది. ఇప్పుడు శిథిలావస్థకు చేరుకున్న పరిస్థితులలో, మరియు రాజీవ్ నగర్, తిలక్ నగర్ ,బస్తీలలో ఉన్న పార్టీ స్థలాలలో ప్రజలకు కార్మికులకు విద్యార్థులకు మహిళలకు ఆ సంఘటన కార్మికులకు అవసరమైన అందరికీ అందుబాటులో ఉండే విధంగా కార్యాలయాలు నిర్మించడానికి పూనుకున్నది. ఈ ఆఫీసులో నిర్మాణానికి ఆర్థికంగా, వస్తు రూపేనా అవసరమైన సహాయ సహకారాలు అందించి ఆఫీసుల నిర్మాణానికి, పార్టీ నిర్మాణానికి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చాంద్ పాషా, డి బ్రహ్మానందం, తాళ్లపల్లి శ్రీనివాస్, వి మల్లన్న, ఎం జ్యోతి, జై శ్రీకాంత్, అరుణ డి అరుణ, ఎండి సాజిద్, సాంబన్న, సోమన్న, గణేష్, జగజెంపుల తిరుపతి పాల్గొన్నారు.

హమ్ దో హమారే బారా సినిమా విడుదలను ఆపాలి

- టీజర్‌లో పవిత్ర ఖుర్ఆన్ వాఖ్యాన్ని వక్రీకరించి దష్ప్రచారం చేస్తున్నారని మండిపాటు
- మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఎండీ యాకూబ్ పాషా

(జనం సాక్షి / హైదరాబాద్)

'హమ్ దో హమారే బారా' అనే హిందీ చిత్రాన్ని విడుదల కాకుండా ఆపాలని భద్రాద్రి కొత్తగూడెం మైనారిటీ జిల్లా అధ్యక్షుడు ఎండీ యాకూబ్ పాషా సోమవారం ఒక ప్రకటనలో సెన్సార్ బోర్డును డిమాండ్ చేశారు. ఈ నెల 7న విడుదలకు సిద్ధమవుతున్న ఈ సినిమా ముస్లిములను కించపరిచేలా ఉందని, టీజర్ లో పవిత్ర ఖుర్ఆన్ వాఖ్యానికి వక్రీకరించి జోడించి దష్ప్రచారం చేస్తున్నారని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ఈ సినిమా వల్ల భారతీయ ముస్లిం సమాజానికి అప్రతిష్ట వస్తుందని, సమాజంలో మతసామరస్యం దెబ్బతింటుందని అన్నారు. అంతేకాకుండా ఇస్లాం మతంపై విద్వేషం అన్య మతస్తులకు కలిగేలా ఈ సినిమా విడుదల చేస్తున్నారని ఆయన ఆందోళన చెందారు. ట్రైలర్ లో పవిత్ర దివ్య ఖుర్ఆన్ పట్ల అపోహలు, అపార్థాలకు గురిచేసే సన్నివేశాలున్నాయని చెప్పారు. ఇస్లాం ధర్మంలో మహిళలకు మహోన్నత స్థానాన్ని ప్రసాదించడంతో పాటు, మహిళలకు ఆస్తిహక్కు కల్పించి, సమాజంలో సతీసహగమనమును నిర్మూలించి పరమతస్తులకు ఆదర్శవంతమైన ధర్మం ఇస్లామని పేర్కొన్నారు. అలాగే ముస్లిం మహిళలు అధిక సంతానాన్ని కలిగి ఉంటారన్న దాంట్లో వాస్తవం లేదని ఆయన వివరించారు. ఇదే విషయాన్ని మైనారిటీ కమిషన్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు.

బెంగళూరు పోలీసుల అదుపులో నటి హేమ

- రేవ్ పార్టీ కేసులో అరెస్ట్ చేసినట్లు సమాచారం

హైదరాబాద్, జూన్3 (జనంసాక్షి) : బెంగళూరు రేవ్ పార్టీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో టాలీవుడ్ నటి హేమను బెంగళూరు పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. సోమవారం నాలుగు గంటల సమయంలో హైదరాబాద్‌కు వచ్చిన బెంగళూరు సీసీబీ పోలీసులు హేమను అదుపులోనికి తీసుకోవడం జరిగింది. అయితే హేమను అరెస్ట్ చేసే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. మరోవైపు.. మంగళవారం నాడు ఆమెను కోర్టులో హాజరుపరిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గత నెల 20న బెంగళూరులో జరిగిన రేవ్ పార్టీలో హేమ పాల్గొన్న సంగతి తెలిసిందే. అయితే.. అబ్బే తాను పాల్గొనలేదని, అదంతా ఫేక్ అని నానా రచ్చ చేసింది. ఆ తర్వాత ఫొటోలతో సహా పోలీసులు రిలీజ్ చేయడంతో కంగుతిన్న హేమ.. ఎట్టకేలకు ఒప్పేసుకుంది. ఈ క్రమంలోనే పార్టీకి హాజరైన అందరికీ డ్రగ్స్ టెస్ట్ చేయడం.. ఇందులో హేమతో పాటు మొత్తం 86 మందికి, అందులోనూ తెలుగు వారందరికీ పాజిటివ్ వచ్చింది. అప్పడిక రంగంలోకి దిగిన పోలీసులు పాజిటివ్ వచ్చిన వారందరికీ నోటీసులు ఇవ్వడం.. విచారణకు హాజరుకావాలని ఆదేశించారు. ఆ సమయంలో తనకు వైరల్ ఫీవర్ వచ్చిందని.. విచారణకు హాజరుకాలేనని కొద్దిరోజులు సయం కావాలని హేమ అడిగింది. సమయం ఇచ్చినప్పటికీ విచారణకు రాకపోవడంతో బెంగళూరు నుంచి వచ్చి అదుపులోనికి తీసుకున్నట్లు తెలుస్తోంది.

లోక్‌సభ ఫలితాలపై బిజెపిలో ఉత్కంఠ

- పది స్థానాలు గెలుస్తామన్న ధీమా

హైదరాబాద్, జూన్3 (జనంసాక్షి) : లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై తెలంగాణ బీజేపీ భారీ అంచనాలు పెట్టుకుంది. రేపే లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ నిర్వహించనున్నారు. కౌంటింగ్ ఏజెంట్లకు కమలం పార్టీ శిక్షణను ఇచ్చింది. కౌంటింగ్ సమయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచనలు చేస్తున్నారు. డబుల్ డిజిట్ స్థానాలను దక్కించుకుంటామని బీజేపీ ధీమాలో ఉంది. తెలంగాణ బీజేపీలో ఎగ్జిట్ పోల్స్ ఉత్సాహం నింపింది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో 20 శాతం ఓట్లతో బీజేపీ 4 స్థానాలు గెలిచింది. సిట్టింగ్ స్థానాలతో పాటు.. మరో అరడజను సీట్లను గెలుచుకుంటామని బీజేపీ తెలిపింది. సిట్టింగ్ స్థానాలతో పాటు.. అదనంగా ఒక్క స్థానం గెలిచినా తమకు బోనసేనని బీజేపీ చెబుతోంది. మంగళవారం ఎన్నికల కౌంటింగ్ కావడంతో పార్టీల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. కాంగ్రెస్ కంటే ముందు ఉంటామా.. లేదా? అన్న టెన్షన్‌లో బీజేపీ.. ఎక్కడ బీజేపీ ముందుకెళుతుందోనన్న టెన్షన్‌లో కాంగ్రెస్ పార్టీలున్నాయి. సర్వేలు కూడా కాస్త బీజేపీకే అనుకూలంగా ఉండటంతో కాంగ్రెస్ పార్టీలో టెన్షన్ ప్రారంభమైంది. అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అగ్రస్థానంలో ఉంటుందని సర్వేలు చెప్పడం ఆ పార్టీకి ఇబ్బందికర పరిణామం. పైగా ప్రభుత్వంపై ప్లలెల్లో వ్యతిరేకత ప్రారంభమైందన్న వార్తలు సైతం ఆ పార్టీని గందరగోళంలోకి నెట్టేస్తున్నాయి.

అమూల్ పాలధరలు పెంపు

- లీటర్‌కు 2లు పెంచుతూ ఉత్తర్వులు

అహ్మదాబాద్, జూన్3 (జనంసాక్షి) : గుజరాత్‌కు చెందిన పాల కంపెనీ అమూల్ మరోసారి ధరలు పెంచింది. అన్ని రకాల ఉత్పత్తులపై రూ.2 మేర ధరలు పెంచినట్లు 'అమూల్' బ్రాండ్‌తో డెయిరీ ఉత్పత్తులను విక్రయిస్తున్న గుజరాత్ కో-ఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ ప్రకటించింది. పెరిగిన ధరలు దేశవ్యాప్తంగా సోమవారం ఉదయం నుంచే అమల్లోకి వచ్చాయని తెలిపింది. దేశంలో మరోసారి బీజేపీ అధికారంలోకి వస్తుందన్న వార్తల నేపథ్యంలో అమూల్ ధరలు పెరగడం గమనార్హం. చివరిసారి అమూల్ 2023 ఫిబ్రవరిలో ధరలను సవరించింది. అప్పుడు కూడా గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో డిసెంబర్ 2022లో కమలం పార్టీ విజయం సాధించిన తర్వాత ధరలను పెంచింది. పాల ఉత్పత్తి, నిర్వహణ వ్యయాలు పెరిగిన కారణంగానే ధరల్ని సవరించాల్సి వస్తోందని జీసీఎంఎంఎఫ్ తెలిపింది. తమ అనుబంధ పాల సంఘాలు రైతులకిచ్చే పరిహారాన్ని గత ఏడాది వ్యవధిలో 6-8 శాతం పెంచినట్లు పేర్కొంది. తాజా పెంపు వల్ల వారికి మరింత మెరుగైన ధర కట్టిచ్చేందుకు అవకాశం లభిస్తుందని వివరించింది. తద్వారా అధిక పాల ఉత్పత్తిని ప్రోత్సహించినట్లవుతుందని అభిప్రాయపడింది. తాజా పెంపుతో అమూల్ బర్రె పాల ధర లీటరుకు రూ.73కి చేరుకుంది. అర్ధ లీటర్ రూ.27గా అయింది. రూ.66గా ఉన్న అమూల్ గోల్డ్ ధర రూ.68కి, అమూల్ శక్తి రూ.60కి చేరాయి. అమూల్ తాజా పాల ధర లీటర్ రూ.56కు పెరగగా, అర్ధ లీటర్ రూ.28కి చేరింది. ఇక అమూల్ గోల్డ్ అర్ధ లీటర్ రూ.34, అమూల్ శక్తి అర్ధ లీటర్ రూ.30గా అయ్యాయి. గతంలో అమూల్ పాల ధరలు పెరగడంతో ఇతర కంపెనీలు కూడా పెంచాయి. ఇప్పుడు కూడా ఇతర కంపెనీలు ఈ గుజరాతీ కంపెనీని ఫాలో అయితే వినియోగదారులపై మరింత భారం పడనుంది.

ఓట్ల లెక్కింపు సమయంలో అప్రమత్తం

- పార్టీ కేడర్‌కు సిఎం రేవంత్ సూచన

హైదరాబాద్, జూన్3 (జనంసాక్షి) : లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు సమయంలో కాంగ్రెస్ అభ్యర్థులు పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని టీపీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. లోక్‌సభ అభ్యర్థులు, ఇన్‌ఛార్జ్ మంత్రులు, ఏఐసీసీ సెక్రటరీలతో ఆయన జూమ్ సమావేశం నిర్వహించారు. కౌంటింగ్ సమయంలో అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలి. పోటాపోటీ ఉన్న నియోజకవర్గాల్లో నిర్లక్ష్యం వద్దు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు పూర్తయ్యాకే ఈవీఎంల కౌంటింగ్ జరుగుతుంది. ఈ విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలి. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి చిత్తశుద్ధి, నిబద్ధత ఉన్నవారిని మాత్రమే ఏజెంట్‌గా పంపాలి. సీనియర్ నాయకులను కూడా కౌంటింగ్ సెంటర్లకు తీసుకెళ్లేలా చూడాలి. ప్రతి రౌండ్ కౌంటింగ్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ప్రతి ఒక్కరి దగ్గరా 17సీ లిస్ట్ ఉండేలా చూసుకోవాలి. ఈవీఎం ఓట్లకు, 17సీ లిస్ట్ ఓట్లకు తేడా వస్తే అక్కడే ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయాలి. అభ్యర్థులందరూ వీటిపై అవగాహనతో ఉండాలని రేవంత్ సూచించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర అధికారంలో యూపీదే కీలక భూమిక

- 80 సీట్లున్న రాష్ట్రంలో బిజెపి క్లీన్ స్వీప్ చేస్తుందా
- రామాలయం, యోగి ప్రభావం ఎంత ?

లక్నో, జూన్ 3 (జనంసాక్షి) : కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో 80 పార్లమెంట్ స్థానాలున్న ఉత్తర్ ప్రదేశ్ కీలక పాత్ర పోషిస్తుంది. ఇక్కడ యోగి ఆదిత్యనాథ్ సిఎం అయ్యాక బిజెపి బలోపేతం అయ్యింది. రామాలయ నిర్మాణం సాకారం కావడం కూడా బలమైన ప్రభావం చూపుతోంది. రామాలయంపై మోడీ పదేపదే ప్రచారం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తూ కూల్చేస్తారని విపరీత వ్యాఖ్యలు కూడా చేశారు. ఈ క్రమంలో ఓటర్లు ఎలా స్పందించారన్నది తేలనుంది. అలాగే ఇవన్నీ ఏ మేరకు ప్రతిఫలించాయన్నది నేడు ఫలితాల ప్రకటనతో తేలనుంది. ఇకపోతే ఇవన్నీ ఉన్నా అతిపెద్ద రాష్ట్రంతో పాటు, 80 స్థానాలు ఉన్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో బీజేపీ తన ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు ఈసారి తన పొత్తుల పరిధిని పెంచుకుంది. ఎన్డీయేలోకి పశ్చిమ యూపీలో జాట్ సామాజికవర్గంలో గట్టి పట్టున్న జయంత్ చౌదరి నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్‌దళ్ పూర్వాంచల్‌లో ఓం ప్రకాష్ రాజ్‌భర్ పార్టీలతో పొత్తు పెట్టుకుంది. అప్నాదళ్, నిషాద్ పార్టీలతో బీజేపీకి ముందు నుంచి పొత్తు కొనసాగుతోంది. ఎగ్జిట్ పోల్ ప్రకారం యూపీలో ఎన్డీయేకు 66 సీట్లు రాగా, భారత కూటమికి 14 సీట్లు రావచ్చని తేలింది. 2019తో పోల్చితే ఎన్డీయేకు రెండు స్థానాలు పెరుగుతున్నాయి. అప్నాదళ్ కూడా తన రెండు స్థానాల్లో విజయం సాధిస్తుంది. బీజేపీ మిత్రపక్షం ఓం ప్రకాష్ రాజ్‌భర్ పార్టీ యూపీలో ఒక స్థానంలో పోటీ చేస్తుంది. ఘోసీ నియోజకవర్గం నుంచి ఆయన తన కుమారుడు అరవింద్ రాజ్‌భర్‌ను పోటీకి దింపారు. ఎగ్జిట్ పోల్స్ ప్రకారం, రాజ్‌భర్ తన కొడుకును గెలిపించేలా కనిపించడం లేదు. యూపీలో బీజేపీ క్లీన్‌స్వీప్ లక్ష్యంగా పెట్టుకుంది. అయితే ఎగ్జిట్ పోల్స్ ప్రకారం అది నెరవేరేలా కనిపించడం లేదు. ఇది మాత్రమే కాదు, ఓం ప్రకాష్ రాజ్‌భర్ తన ప్రధాన ఓటు బ్యాంకైన రాజ్‌భర్ సామాజికవర్గంపై కూడా బలమైన పట్టును కొనసాగించలేకపోయారని అర్థమవుతోంది.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370